ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 231 పేజీలు: 8+16 వెల: 6.50

సిబిఐ నిద్రపోవడం లేదు..
కొంతటైం ఇద్దాం: సుప్రీం
మయన్మార్‌లో తుఫాన్:
226 మంది మృతి 5

## ఒడిశా మహిళల కోసం 'సుభద్ర యోజన'

పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ


మంగళవారం భువనేశ్వర్‌లో మహిళలనుంచి జ్ఞాపికను అందుకుంటున్న ప్రధాని మోడీ

**భువనేశ్వర్, సెప్టెంబరు 17:** ప్రధానిమోడీ పుట్టినరోజునాడు ఒడిశాలో పలు అభివృద్ధికార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. భువనేశ్వర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేటాయించిన ఇళ్లను ఆయన స్వయంగా సందర్శించారు. అక్కడి మహిళలతో మాట్లాడారు. ప్రధానిని ఒడిశాప్రజలు సాంప్రదాయ రీతిలో ఘనస్వాగతం పలికారు. వారి ఇంట్లోప్రధానమంత్రి పూజచేసారు. వారందించినజగన్నాథుడి చిత్రపటాన్ని పాయసాన్ని స్వీకరించారు. ప్రధానివెంట ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝీ కూడా ఉన్నారు. మోడీ తన జన్మదినం రోజుననే ఒడిశా మహిళలకోసం అక్కడి సర్కారు ప్రారంభించిన సుభద్ర యోజన పథకం ప్రారంభించారు. ఈ పథకం కింద ఎంపికయిన లబ్ధిదారులకు ఏటా రెండు వాయిదాల్లోఐదువేల చొప్పున మొత్తం పదివేల రూపాయలు చెల్లిస్తారు. ప్రతి ఏటా రాఖీ పండగ రోజు ఒకసారి, అంతర్జాతీయ మహిళా దినోత్సవంరోజున మరోసారి ఈచెల్లింపులు జరుగుతాయి. 21 యేళ్లనుంచి 60 ఏళ్లలోపు మహిళలు ఈ పథకంకింద అర్హులు. ఈ పథకం కింద ఇప్పటికే 50 లక్షలమంది మహిళలు తమ పేర్లు నమోదుచేసుకున్నారు. అత్యధిక డిజిటల్ లవాదేవీలు నిర్వహించే వందమంది లబ్ధిదారులకు అదనపుప్రోత్సాహకంగా ఐదువందలు చొప్పున చెల్లిస్తారు. తన పర్యటనలో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన లబ్దిదారులతో ప్రత్యేకించి ముచ్చటించారు.

# 'హైడ్రా'లో రాజకీయం లేదు..

## నా స్వార్థం అసలే లేదు..
## అదొక పవిత్ర యజ్ఞం


మంగళవారం హైదరాబాద్‌లో ప్రజాపాలన దినోత్సవంలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

## ప్రకృతిని కాపాడడమే హైడ్రా లక్ష్యం
### ఫాంహౌస్ సిఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని
### మనవాటా సాధన కోసం ఎన్నిమార్లయినా ఢిల్లీ వెళ్తా..
### ప్రజాపాలన దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్17:** 'హైడ్రా వెనుక రాజకీయ కోణం లేదు, నా స్వార్థం లేదు. అదొక పవిత్ర కార్యం. ప్రకృతిని కాపాడుకునే యజ్ఞం, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొందరు భూ మాఫియాగాళ్లు పేదలను ముందు పెట్టి హైడ్రా లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నంలో ఉన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా హైడ్రా ఆగదు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారంటీ ఇస్తుంది. ఇది నా భరోసా, ప్రజలు సహకరించాల్సిందిగా కోరుతున్నా' అని ప్రకటించారు. సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పబ్లిక్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. తర్వాత ఆయన ప్రసంగిస్తూ ఒకప్పుడు లేక్ సిటీగాపేరు పొందిన హైదరాబాద్ ఈ రోజు ఫ్లడ్స్ సిటీగా దిగజారిపోవడానికి కారణం గత పదేళ్ల పాలకుల పాపమే,వాటి >>2

# గంగమ్మ ఒడికి గణేశుడు


మంగళవారం హైదరాబాద్ 'సాగర్' జలాల్లో శయనించిన ఖైరతాబాద్ మహాగణపతి

## మధ్యాహ్నానికే పూర్తయిన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం
### 'వినాయక్ సాగర్' అంతా జనసాగరమే!
### వైభవంగా సాగిన గణనాథుల శోభాయాత్ర
### వేడుకలో పాల్గొన్న సిఎం రేవంత్

**హైదరాబాద్ (పంజాగుట్ట),సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** వెళ్ళిరావయ్య గణపయ్య, మళ్ళీ రావయ్యా లంబోదరా అంటూ ఖైరతాబాద్ సప్తముఖ మహాగణపతిని భక్తులు గంగమ్మ ఒడికి సాగనంపారు. అశేషభక్తుల పూజలందుకున్న బడా గణేషుడి నిమజ్జనం దిగ్విజయంగా పూర్తి చేశారు. శోభాయాత్ర అద్యంతం కనులవిందుగా సాగింది. మహాగణపతికి అడుగడునా భక్తులకునీరాజనం పలికారు. భారీ విఘ్నానాధితిని >>2

# బుల్డోజర్లు ఆపండి

## అక్టోబరు 1 దాకా కూల్చివేతలు వద్దు
### ప్రభుత్వ, రైల్వే ఆస్తులు, ఫుట్‌పాత్‌లు, జలవనరుల ఆక్రమణలను తొలగించవచ్చు
### -సుప్రీం కోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 17:** అప్పటికప్పుడు బుల్డోజర్ న్యాయంచేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇటీవలికాలంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విచారణలో ఉన్న నేరగాళ్ల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను నడిపించే విషయంలో బాధితులకు ఉపశమనం ఇవ్వడం దేశస్థాయిలో మార్గదర్శకాల తయారీపై నేడు న్యాయస్థానం విచారణచేపట్టింది. జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ వాదనలను >>2

సుప్రీం ఆదేశాలు హైడ్రాకు వర్తించవు -కమిషనర్ రంగనాథ్ 2

# 'విమోచన' మహోన్నతం


మంగళవారం పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన విమోచన ఉత్సవాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## నిజాంకు వ్యతిరేకంగా సాగిన పోరాటం చరిత్రలో అపురూప ఘట్టం
### భవిష్యత్తులోనూ అధికారికంగా వేడుకలు జరుగుతాయి
### పెరేడ్ గ్రౌండ్స్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన పోరాటం ప్రపంప పోరాటాల్లోనే మహోన్నతం, నిజాంకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం దేశ చరిత్రలోనే కాదు, ప్రపంచ చరిత్రంలోనే అపురూప ఘట్టం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్‌లో వార్ మెమోరియల్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య వచ్చిన 13 నెలల తరువాత 1948 సెప్టెంబరు 17న ఈ ప్రాంతానికి స్వాతంత్ర్యం వచ్చిందనే విషయం ఈ తరంలో చాలా మందికి తెలియదన్నారు. ఇది వారి తప్పు కాదు, కుట్రపూరితంగా, దురుద్దేశ్యపూరితంగా ఇక్కడి చరిత్రను తొక్కిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. ఇంతటి మహత్తరమైన పోరాటం, వాస్తవ చరిత్ర చేసిన త్యాగాలు, బలిదానాలు, సాధించిన స్వాతంత్ర్యం గురించి దాచిపెట్టడం, మరుగున వేయడం ఇంతకంటే దుర్మార్గం మరొకటి ఉండదన్నారు. ఇంతటి మహత్తమైన పోరాటం, వాస్తవ చరిత్రను చేసిన త్యాగాలు, బలిదానాలు సాధించిన స్వాతంత్ర్యం గురించి దాచిపెట్టడం, మరుగున వేయడం ఇంతకంటే దుర్మార్గం ఇంకోకటి ఉండదన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాలను ప్రభుత్వం నిర్వహించకున్నా కేంద్ర ప్రభుత్వమే అధికారిక వేడులకు నిర్వహించాలని భావించిందన్నారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసిందన్నారు. 2022 నుంచి అధికారిక వేడుకలు మొదలయ్యాయన్నారు. భవిష్యత్తులోనూ అధికారిక వేడుకలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయ్యాయన్నారు. 2047 వికసిత్ భారత్ సంకల్ప్ లక్ష్యాలతో ముందకెళ్తున్న మోడి ప్రభుత్వం వంద రోజుల కోసం నిర్దేశించుకున్న టార్గెట్‌ను విజయవంతంగా పూర్తిచేసుకుందన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఐదు సంవత్సరాలు పనిచేస్తామన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రంలో సాధించలేని విజయాలను ప్రధానమంత్రి చొరవతో ఈ పదేళ్లలో సాధించామన్నారు. రానున్న రోజుల్లో ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశాన్ని నిలిపేందుకు మోడి నాయకత్వంలో మరింత ఉత్సాహంగా ముందుకెళ్తామన్నారు. మోడి 3.ఓ మొదటి వంద రోజుల్లో వ్యవసాయం, మౌలికవసతులు సహా వివిధ కీలక రంగాల్లో రూ.15లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టామన్నారు. పేదలు, మద్యతరగతి, వెనుకబడిన వర్గాల జీవితాలను మరింత సరళంగా మార్చేందుకు పలు కీలక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు. సాంకేతికతకు ప్రాధాన్యతనిస్తూ వ్యాపారానుకూల వాతావరణం కల్పించడంపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. వ్యవసాయ రంగంలో పిఎం కిసాన్ నిధి 17వ వాయిదా కింద 9.3కోట్ల మంది >>2

# కేజ్రీవాల్ రాజీనామా



## ఢిల్లీ కొత్త సిఎంగా మంత్రి అతిశి
### గవర్నర్ సక్సేనాకు రాజీనామా లేఖ అందించిన కేజ్రీవాల్
### ఎన్నికలవరకే సిఎంగా ఉంటా: అతిశి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ముఖ్యమంత్రిపదవికి రాజీనామాచేస్తున్నట్లు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ప్రకటించినప్పటినుంచి ఢిల్లీ ఆప్ రాజకీయాలు గంటగంటకూ మారుతున్నాయి.మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు అపాయింట్‌మెంట్ తీసుకున్న కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను కలిసి తన రాజీనామా లేఖను అందచేసారు. కొత్తప్రభుత్వం ఏర్పడేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని లెఫ్టినెంట్ గవర్నర్ కోరడంతో కేజ్రీవాల్ కొత్త ముఖ్యమంత్రి ప్రభుత్వం వచ్చేంత వరకూ ఆపద్ధరమ్మ సీఎంగానే కొనసాగుతారు. ఢిల్లీప్రజాకోర్టులో ప్రజల ఆశీర్వాదంతోనే తాను మళ్లీ సీఎం సీట్లో కూర్చుంటానని ప్రతిజ్ఞచేసిన సంగతి తెలిసిందే. తదనంతరం ముఖ్యమంత్రి పదవిలో ఎవరుంటారన్న అంశానికి తెరదించుతూ సుదీర్ఘ తర్జనబర్జనల అనంతరం కేజ్రీవాల్ వారసురాలిగా ఢిల్లీ మంత్రి అతిశి మర్లేనాను సీఎం పదవికి ఎంపికచేసారు. శాసనసభా పక్షనేతగా అతిశిపేరును ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ముందురోజునుంచి ఎడతెరిపిలేకుండాజరిపిన చర్చల అనంతరం కేజ్రీవాల్, సిసోడియాలకు అత్యంత విధేయురాలిగా కొనసాగిన ఢిల్లీ మంత్రి అతిశి ని ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తున్నట్లు కేజ్రీవాల్‌ప్రకటించారు. ఆమ్ ఆద్మీపార్టీ శాసనసభా పక్షం సమావేశంలో పార్టీ నాయకుడు దిలీప్ పాండే ఒక ప్రతిపాదన తెస్తూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ రాజీనామా తర్వాత ముఖ్యమంత్రి ఎవరన్నది ఆయనే ఎంపికచేస్తారన్న ప్రతిపాదనను తెచ్చారు. ఈమేరకు కేజ్రీవాల్ అతిశిపేరును ప్రతిపాదించడంతో ఆప్ ఎమ్మెల్యేలందరూ లేచి నిలుచుని అతిశిని ముఖ్యమంత్రిగా ఎంపికచేసేందుకు ఆమోదం తెలిపారు. దీనితో ఢిల్లీమంత్రి అతిశి మోరెనా ఢిల్లీ సిఎంగా >>2

# ఎన్నికల కమిషనర్‌గా రాణి కుముదిని



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్17:** రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి రాణి కుముదిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్(ఎస్ఈసీ)గా నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు పార్థసారధి ఆ పదవిలో కొనసాగారు. ఆయన >>2

కేంద్రం నుంచి తగిన సహాయ సహకారాలు అందాలి
'సమ్మక్క-సారలమ్మ' పూర్తికి ఛత్తీస్‌గఢ్ మంత్రితో చర్చలు
గత ప్రభుత్వ అప్పుల వడ్డీలైనా కేంద్రం తగ్గించాలి
ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ప్రతినిధులతో భేటీ
ఢిల్లీలో 8వ అంతర్జాతీయ జల వారోత్సవ సదస్సులో మంత్రి ఉత్తమ్

# యేటా 6 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టిస్తాం




ఢిల్లీలో మంగళశరం 8వ అంతార్జతీయ జల వారోత్సవ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉత్తమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్17:** రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల కోసం గత ప్రభుత్వం చేసిన అప్పులు ఇప్పుడు ప్రభుత్వానికి ఆర్థికంగా భారంగా మారాయని, వాటిపై విధించిన వడ్డీని పూర్తిగా మాఫీ చేసేలా లేదా పాక్షికంగా తగ్గించేలా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ఒప్పించేందుకు చొరవ తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. వీలైతే మొత్తంగా వడ్డీని క్లియర్ చేయాలని,లేదా పాక్షికంగానైనా మాఫీ చేయాలని కోరినట్లు తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో మంగళవారం నుంచి జరుగుతున్న 8వ ఇంటర్నేషనల్ వాటర్ వీక్ సదస్సుకు హాజరైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రారంభమైన ఈ సదస్సుకు మంత్రితో పాటు నీటిపారుదల శాఖ అధికారులు కూడా హాజరయ్యారు. నాలుగు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగనున్నది. ఈ సదస్సులో మంత్రి ప్రసంగిస్తూ నీటిపారుదల >>7

# కాశ్మీర్‌లో నేడే తొలిదశ పోలింగ్

## 24 సీట్లలో 219 మంది అభ్యర్థులు పోటీ

**శ్రీనగర్, సెప్టెంబరు 17:** రాజ్యాంగంలోని 370వ అధికరణం రద్దుచేసిన తర్వాత జమ్ముకాశ్మీర్‌లో జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికలకు యంత్రాంగం సర్వం సిద్ధంచేసింది. బుధవారం తొలివిడత ఏడు జిల్లాల్లోని 24 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. 23.27 లక్షలమంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మొదటిదశలో ఉన్న 24 సీట్లలో 8 సీట్లు జమ్ము డివిజన్‌లోను, 16 సీట్లు కాశ్మీర్ లోయలోను ఉన్నాయి. గరిష్టంగా ఏడు సీట్లు అనంతనాగ్‌జిల్లాలో, పుల్వామాలో నాలుగు, కుల్గామ్‌లో మూడు, కిష్త్ వార్, దోడా, షోపియాన్, రాంబన్‌జిల్లాల్లో రెండేసి నియోజకవర్గాల్లో పోలింగ్‌కు ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లుపూర్తిచేసారు. దోడా, రాంబన్, కిష్త్‌వార్ జిల్లాలు జమ్ము డివిజన్‌లో ఉంటే అనంతనాగ్, పుల్వామా, కుల్గాం,షోపసియాన్; కాశ్మీర్ డివిజన్‌లో ఉన్నాయి. తొలిదశ ఎన్నికల్లో 2019 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో తొమ్మిది మంది మహిళలు, 92 మంది స్వతంత్ర అభ్యర్థులున్నారు. పుల్వామాలోని పాంపోర్ సీటులో అత్యధికంగా 14 మంది అభ్యర్థులు నిలిచారు. అదే >>2



మంగళవారం హైదరాబాద్ సెక్రెటేరియట్ వద్ద భక్తజన సందోహం మధ్య ఖైరతాబాద్ మహాగణపతి శోభాయాత్ర

# గంగమ్మ ఒడికి గణేశుడు

>> హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయడంతో మహాఘట్టం సంపూర్ణమైంది. గత పదకొండు రోజుల నుండి లక్షలాదిగా భక్తులు కొలిచిన ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన కార్యక్రమం అట్టహాసంగా, ప్రశాంతంగా ముగిసింది. పోలీసులు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఒక ప్రణాళిక ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో అనుకున్న సమయానికే నిమజ్జనం గావించారు. వేలాది మంది భక్తులు జయజయధ్వానాలు చేస్తుండగా ఎన్టీఆర్ మార్గ్‌లోని 4వ నంబర్ క్రేన్‌వద్ద బడా గణేశుడి నిమజ్జనం చేశారు. అంతకు ముందు ఉత్సవ కమిటీ సభ్యులు ఉదయం ఆరు గంటలకే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆతర్వాత ప్రారంభమైన మహా గణపతి శోభాయాత్ర అత్యంత వైభవంగా సాగింది. మార్గమధ్యంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చేయడంలో అధికారులు సఫలీకృతమవడంతో మధ్యాహ్నానికే హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకుంది. శోభాయాత్ర మార్గమధ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హుస్సేన్‌సాగర్‌లో నీరు ఎక్కువగా ఉండటంతో తొలిసారి ఖైరతాబాద్ మహా గణపతి పూర్తిగా నిమజ్జనం కావడాన్ని భక్తులు కళ్లారా తిలకించారు. శోభాయాత్ర మొత్తం 7 గంటల 40 నిమిషాల్లో పూర్తయింది.

ఈ ఏడాది ఖైరతాబాద్ గణపతి ఏర్పాటు దగ్గర నుంచి నిమజ్జనోత్సవం వరకు ఎన్నో రికార్డులు సృష్టించిందని చెప్పవచ్చు. మొట్ట మొదటిసారిగా 70 వసంతాలు పూర్తి చేసుకోవడం, ప్రపంచవ్యాప్తంగా మరెక్కడా చేయనివిధంగా 70 అడుగుల మట్టి వినాయకుడిని నిమజ్జనం చేయడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఈసారి సంపూర్ణంగా నిమజ్జనం కావడం మరో విశేషమైత 1982లో నిమజ్జనంలో అప్పటి సిఎం టంగుటూరి అంజయ్య హెలికాప్టర్‌లో పూలవర్షం కురిపించగా ఇన్ని ఏళ్ళ తర్వాత 2024లో సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పాల్గొనడం మరో విశేషంగా భక్తులు గుర్తు చేసుకున్నారు.

**ముగిసిన బాలాపూర్ గణేషుడి నిమజ్జనం..**

హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా సాగింది. 11రోజుల పాటు పూజలందుకున్న బాలాపూర్ గణేషుడు మంగళవారం సాయంత్రం 4.30 గంటలకుగంగమ్మఒడికి చేరారు. ట్యాంక్‌బండ్‌లోని 12వ నెంబర్ క్రేన్‌పై ద్వారా నిమజ్జనం చేశారు.

**ప్రశాంతంగా గణేశ నిమజ్జనం.. డిజిపి జితేందర్ వెల్లడి**

జంట నగరాలు శివార్లలో మంగళవారం నాడు జరిగిన సామూహిక గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా సాగుతోందని డిజిపి జితేందర్ తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేస్తుండడం వల్ల ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన వెల్లడించారు. డిజిపి కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిజిపి కంట్రోల్ రూంలో సిసి కెమెరాల ద్వారా గణేష్ నిమజ్జనానికి సంబంధించిన దృశ్యాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జనానికి ముందు ట్రై కమిషనరేట్ల పరిధుల్లో పలుసార్లు సమన్వయ సమావేశాలు నిర్వహించామని, దీనివల్ల మెరుగైన ఫలితాలు వచ్చాయని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సైతం గణేష్ నిమజ్జనంపై పలుసార్లు సమీక్షలు నిర్వహించి సూచనలు చేశారని డిజిపి తెలిపారు. ఈ సమావేశాల్లో పోలీసులతో పాటు ప లు సర్కారీ విభాగాల అధికారులు, మత పెద్దలు కూడా పాల్గొన్నారని, వీరంతా నిమజ్జనం రోజున సమన్వయంగా పనిచేయడంవల్ల ఎక్కడా ఎలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని డిజిపి తెలిపారు. బుధవారం ఉదయం వరకు నిమజ్జనం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. బుధవారం నాడు వర్కింగ్ డే అయినందువల్ల మజ్జనం వీలైనంతత్వరగా పూర్తయ్యేలా చూస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని భైంసా సహా కొన్ని ప్రాంతాలలో గణేష్ నిమజ్జనం ప్రశాంత ఆగా పూర్తయ్యిందని, మరికొన్నిచోట్ల సాఫీగా సాగుతోందని, ఎక్కడా ఎలాంటి అపశృతులు లేవని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు డిజిపి జితేందర్ డిజిపి కం ట్రోల్ రూంలో సిసి కెమెరాల ద్వారా గణేష్ నిమజ్జనోత్సవాలను పరిశీలించారు. ఈ సమావేశంలో చిత్రంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్‌తో పాటు మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 'విమోచన' మహోన్నతం

>> రైతులకు రూ.20వేల కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. మౌలిక రంగంలో ప్రపంచ తయారీ కేంద్రంగా రూపుదిద్దేందుకు రూ.28,600కోట్లతో దేశ వ్యాప్తంగా 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జహీరాబాద్ ఇండస్ట్రియల్ జోన్‌లో రాబోతుందన్నారు. దీని కోసం రూ.2,361కోట్ల కేటాయించిందని, రూ.10వేల కోట్ల రూపాయల పెట్టుబడులు, 1.74లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. ముద్ర రుణాల పరిమితిని రెట్టింపు చేశామన్నారు. రూ.10లక్షల నుంచి రూ.20లక్షల వరకు రుణపరిమితి పెంచామన్నారు. మత్తుపదార్థాల వినియోగం నుంచి బయటపడేందుకు మానస్ హెల్ప్‌లైన్ ఏర్పాటు, దీని ద్వారా బాధితులు మత్తు పదార్థాల ప్రభావం నుంచి బయటపడేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. దివ్యాంగులకు 2.9లక్షల ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇచ్చామన్నారు. యునిఫైడ్ పెన్షన్ పథకం కింద 23లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తప్పనిసరిగా 50శాతం పెన్షన్ లభించేలా భరోసా కల్పించామన్నారు. పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన ద్వారా 3.5లక్షల సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా మధ్యతరగతి మరింత పొదుపు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. వంద రోజుల్లో నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తిచేసామని, భవిష్యత్తులో మరింత వేగవంతంగా పనిచేస్తామన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 875796
2nd Prize Rs.7000/- 55592
3rd Prize Rs.3500/-
13585 22526 22986 27122 43880
53731 66497 73234 85123 88025
4th Prize Rs.200/-
1115 1261 1946 3486 4551
7206 7705 7770 9490 9675
5th Prize Rs.100/-
0301 0460 1211 2876 5917
6046 7528 7952 8194 9238
6th Prize Rs.50/-
0016 1045 2151 3928 5576 7509
0096 1068 2478 3949 5643 7754
0130 1216 2534 4011 5831 7811
0143 1317 2669 4215 5882 8751
0177 1338 2772 4297 5952 8865
0208 1400 2788 4321 5992 9067
0278 1446 2836 4428 6313 9106
0284 1457 2862 4457 6360 9119
0305 1465 2904 4584 6538 9130
0428 1570 3092 4707 6674 9180
0494 1595 3117 4791 6681 9425
0806 1647 3187 4849 6976 9486
0808 1776 3236 5055 7011 9566
0821 1867 3462 5143 7259 9608
0867 2064 3588 5230 7271 9774
0909 2118 3609 5256 7411
0958 2136 3713 5413 7426

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 030874
2nd Prize Rs.7000/- 93161
3rd Prize Rs.3500/-
05788 10644 14324 30181 55076
59356 61998 67036 78807 80901
4th Prize Rs.200/-
0542 2437 4567 4669 5503
5714 6313 7491 8114 9812
5th Prize Rs.100/-
1116 1185 1760 3056 3976
6035 7477 8735 9505 9917
6th Prize Rs.50/-
0002 2019 3828 5401 6932 8651
0060 2093 3847 5959 7227 8685
0268 2141 3865 5990 7304 8692
0335 2289 3870 6116 7320 8701
0400 2432 3898 6117 7593 8848
0625 2440 3955 6131 7611 9178
0767 2629 3990 6133 7679 9230
0807 2659 4052 6143 7700 9253
0844 2678 4114 6159 7811 9444
1192 2937 4177 6223 7826 9666
1206 2972 4204 6228 7917 9695
1486 3058 4721 6479 8230 9743
1518 3409 4765 6526 8277 9762
1743 3654 4766 6534 8301 9980
1805 3690 5072 6828 8324 9990
1824 3733 5095 6884 8384
1985 3790 5157 6905 8602

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 058649
2nd Prize Rs.7000/- 01950
3rd Prize Rs.3500/-
04109 06728 13062 14418 21796
22668 34075 34991 37277 94265
4th Prize Rs.200/-
2041 3285 3445 3964 6987
7394 7945 8145 9104 9470
5th Prize Rs.100/-
0056 0934 1299 4376 4479
5252 5714 7347 8029 8230
6th Prize Rs.50/-
0017 2000 3446 5277 6547 8108
0042 2078 3657 5284 6582 8125
0111 2111 3790 5362 6809 8147
0122 2125 3794 5469 6863 8158
0175 2139 3833 5492 7028 8300
0376 2168 4114 5551 7058 8926
0465 2178 4509 5842 7268 9478
0541 2268 4640 5941 7408 9526
0780 2286 4713 6231 7453 9611
0984 2484 4838 6282 7485 9644
1072 2540 4895 6296 7525 9747
1089 2705 4980 6303 7619 9837
1522 2834 5085 6318 7622 9937
1600 2851 5102 6355 7642 9941
1617 3178 5138 6378 7850 9956
1762 3268 5201 6386 7851
1764 3298 5241 6405 8009

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 446851
2nd Prize Rs.7000/- 60240
3rd Prize Rs.3500/-
00875 30919 31519 32111 38925
41423 45484 67140 79782 86678
4th Prize Rs.200/-
1464 1837 2443 3844 3891
4653 7514 7663 8530 8940
5th Prize Rs.100/-
1634 1747 2803 4725 4808
5054 9208 9378 9537 9587
6th Prize Rs.50/-
0017 1891 3213 4204 6230 8663
0064 1904 3457 4240 6308 8665
0229 2008 3466 4312 6309 8765
0594 2218 3564 4409 6574 8832
0749 2397 3577 4535 6585 8871
0914 2400 3581 4609 6870 9097
0974 2429 3619 4610 7059 9117
0985 2710 3644 4866 7159 9354
1138 2746 3774 5188 7303 9523
1227 2859 3834 5237 7324 9569
1311 2878 3904 5281 7376 9689
1404 2945 4063 5385 7483 9753
1760 2965 4086 5391 7645 9845
1860 3016 4128 5659 7763 9910
1868 3049 4149 5871 7992 9958
1871 3121 4181 5882 8265
1887 3135 4188 6039 8301

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 829768
2nd Prize Rs.7000/- 90530
3rd Prize Rs.3500/-
01778 08154 13118 16244 53272
65081 65749 67980 79510 91546
4th Prize Rs.200/-
0018 0634 0948 0994 1615
2083 2307 4027 4620 6283
5th Prize Rs.100/-
1419 5398 5553 5715 7090
7182 9033 9435 9751 9756
6th Prize Rs.50/-
0031 1995 4043 5254 6493 8369
0169 2146 4099 5372 6495 8628
0182 2259 4135 5530 6608 8779
0313 2271 4242 5602 7098 8784
0317 2305 4257 5606 7139 8948
0366 2426 4268 5659 7203 9004
0383 2682 4317 5673 7211 9021
0395 2697 4326 5674 7232 9094
0506 2768 4439 5689 7296 9096
0537 2918 4487 5751 7513 9135
0733 2999 4505 5757 7550 9523
0829 3113 4581 5799 7721 9612
0848 3464 4593 5958 7760 9675
1269 3605 4816 6239 7819 9676
1509 3865 4933 6329 7856 9745
1600 3991 5047 6363 8042
1732 4014 5244 6483 8263

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 566113
2nd Prize Rs.7000/- 02966
3rd Prize Rs.3500/-
00568 11493 15448 15882 16315
37254 71907 79992 85224 85607
4th Prize Rs.200/-
0071 0874 1623 3046 3949
5427 6277 7575 7785 9674
5th Prize Rs.100/-
1873 1999 2476 2829 3068
3363 6318 6778 8649 8872
6th Prize Rs.50/-
0041 1996 3744 5298 7155 8615
0131 2319 3798 5403 7242 8643
0132 2490 4065 5435 7272 8645
0162 2569 4146 5505 7293 8703
0223 2744 4243 5519 7297 8796
0424 2794 4286 5662 7463 8848
0450 2826 4336 5789 7578 9242
0739 2944 4362 6030 7625 9307
0886 2963 4405 6213 7745 9322
1149 3023 4508 6242 7783 9384
1210 3042 4553 6299 7828 9550
1234 3096 4726 6311 7908 9620
1354 3266 4784 6699 7934 9709
1393 3434 4840 6969 7969 9713
1673 3435 4941 6979 7974 9921
1683 3703 5113 7005 8163
1701 3718 5258 7104 8495

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 772616
2nd Prize Rs.7000/- 98751
3rd Prize Rs.3500/-
07869 16058 20829 21120 60085
62452 62456 75238 81552 90159
4th Prize Rs.200/-
0013 2565 3966 4009 4600
4625 6427 6632 7759 8573
5th Prize Rs.100/-
0594 2751 4929 5825 6191
7037 7467 7751 9439 9884
6th Prize Rs.50/-
0180 2140 3212 4700 5844 8034
0199 2145 3219 4775 5915 8117
0222 2308 3224 4820 6009 8254
0382 2448 3290 4832 6121 8302
0384 2536 3338 4853 6139 8392
0411 2697 3382 4911 6213 8630
0452 2702 3409 4991 6318 8836
0484 2821 3464 5059 6438 8884
0536 2829 3706 5263 6475 9046
0823 2874 3820 5365 6936 9129
0981 2895 3827 5429 7024 9370
1228 2941 4135 5522 7274 9404
1366 2970 4232 5568 7394 9493
1576 2978 4398 5582 7456 9746
1667 2999 4499 5643 7530 9910
1691 3025 4585 5730 7665
1917 3114 4609 5792 7679

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 175198
2nd Prize Rs.7000/- 65932
3rd Prize Rs.3500/-
02366 07892 08890 11255 26533
56812 59926 71203 77404 96921
4th Prize Rs.200/-
0294 0614 1391 5604 5795
6249 7287 7383 8543 8825
5th Prize Rs.100/-
0019 1429 2075 5570 6377
7562 7744 8016 8467 9362
6th Prize Rs.50/-
0022 1961 3606 5024 6164 7885
0051 2102 3614 5044 6577 8098
0404 2135 3661 5068 6639 8127
0486 2153 3852 5201 6658 8310
0682 2158 4015 5239 6966 8575
0828 2213 4030 5256 7005 9168
0888 2246 4136 5316 7099 9312
0960 2543 4445 5436 7124 9328
1134 2550 4450 5441 7329 9372
1337 2589 4562 5539 7346 9380
1424 2871 4574 5576 7408 9511
1457 3039 4651 5664 7460 9605
1553 3110 4730 5687 7483 9811
1652 3247 4755 5740 7571 9941
1762 3334 4806 5799 7574 9977
1801 3345 4989 5832 7708
1892 3586 5017 5886 7758

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 957239
2nd Prize Rs.7000/- 67863
3rd Prize Rs.3500/-
09594 09783 18842 31389 32171
49675 52890 53432 94504 97838
4th Prize Rs.200/-
3285 4826 4960 5386 5509
5744 7295 8298 9541 9554
5th Prize Rs.100/-
0590 1963 3260 3900 4574
5448 5865 6144 7678 9139
6th Prize Rs.50/-
0015 1832 3305 4685 5964 7336
0221 1869 3333 4743 6040 7378
0380 2003 3360 4881 6047 7448
0837 2020 3395 4911 6088 7841
0891 2099 3556 5148 6107 8146
1057 2102 3751 5280 6168 8188
1114 2130 3823 5327 6342 8633
1144 2145 3837 5343 6563 8760
1250 2223 3844 5373 6630 8784
1292 2251 3860 5374 6678 9057
1615 2306 3888 5502 6795 9119
1665 2438 4165 5646 7002 9553
1691 2446 4181 5676 7049 9641
1698 2563 4342 5686 7144 9914
1704 2850 4356 5710 7217 9942
1767 3183 4462 5898 7264
1822 3294 4616 5939 7285

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 657246
2nd Prize Rs.7000/- 81245
3rd Prize Rs.3500/-
13940 24383 24691 35554 46862
57675 68432 79154 81620 92355
4th Prize Rs.200/-
1031 1825 2029 2976 3145
4275 5016 8194 8743 9909
5th Prize Rs.100/-
0448 3192 3542 5137 5446
5682 6353 7923 9077 9558
6th Prize Rs.50/-
0018 1884 3923 5635 7689 8789
0199 2026 4283 5639 7713 9055
0229 2386 4348 5867 7807 9089
0273 2434 4502 5873 7808 9284
0549 2448 4613 6162 7810 9357
0703 2555 4618 6199 7868 9436
0803 2664 4672 6525 7931 9439
0999 3075 4746 6576 8007 9450
1033 3172 4813 6658 8067 9607
1208 3233 4844 6944 8172 9749
1236 3379 5038 7000 8324 9912
1284 3496 5056 7006 8397 9940
1448 3571 5113 7241 8427 9947
1532 3610 5204 7259 8538 9987
1681 3675 5430 7269 8704 9995
1830 3825 5525 7461 8752
1866 3921 5571 7536 8766

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 745797
2nd Prize Rs.7000/- 56932
3rd Prize Rs.3500/-
12407 23204 23729 34276 45219
56504 67291 78407 89263 91251
4th Prize Rs.200/-
1587 1931 6533 6569 7701
7788 8646 9376 9478 9605
5th Prize Rs.100/-
1076 1359 2041 2199 2937
4189 4341 5232 6875 8021
6th Prize Rs.50/-
0168 1833 3148 4845 6205 8152
0285 1989 3185 5210 6592 8165
0375 2113 3284 5284 6692 8192
0417 2272 3302 5295 6832 8261
0475 2305 3703 5405 6857 8298
0527 2350 3796 5411 6968 8420
0550 2351 3840 5504 7049 8628
0656 2370 3843 5641 7167 8641
0792 2686 3850 5705 7244 9001
0903 2825 3888 5803 7354 9019
1103 2946 4006 5804 7378 9258
1172 2953 4008 5857 7385 9267
1194 3051 4215 5921 7591 9309
1478 3058 4290 5943 7691 9645
1622 3061 4345 5966 7971 9834
1652 3095 4715 6009 8027
1687 3116 4742 6034 8072

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 127608
2nd Prize Rs.7000/- 71579
3rd Prize Rs.3500/-
00804 10465 11579 12214 19719
37391 54780 84475 92613 98628
4th Prize Rs.200/-
0595 1131 3831 4968 6764
7503 7796 9088 9943 9962
5th Prize Rs.100/-
1779 2188 2765 2973 4121
6010 7071 8114 8381 8696
6th Prize Rs.50/-
0059 1629 3044 4974 7004 8786
0143 1702 3148 5263 7077 8823
0256 1756 3594 5617 7103 8854
0319 1801 3655 5716 7499 9094
0380 1908 3941 5749 7507 9123
0437 1983 4035 5913 7615 9184
0500 2205 4062 5968 7749 9305
0618 2240 4143 6144 7777 9311
0666 2385 4227 6173 7811 9352
0763 2531 4336 6196 7852 9382
1149 2545 4402 6217 7885 9425
1271 2636 4634 6445 8108 9495
1301 2643 4744 6585 8159 9510
1375 2782 4833 6623 8311 9741
1395 2946 4855 6901 8456 9846
1431 2949 4913 6922 8522
1587 3036 4957 6966 8669

# బుల్డోజర్లు ఆపండి

>> విన్నతర్వాత అనధికారికంగా జరిపే ఇటువంటి బుల్డోజర్ చర్యలు అక్టోబరు ఒకటవ తేదీవరకూ నిలిపివేయాలని వెల్లడించింది. మరోవైపు వీటిని ఆపితే ఆక్రమణల తొలగింపు ఆలస్యమవుతుందన్న ప్రభుత్వ భయాలను కొట్టిపారేసింది. వచ్చే విచారణతేదీవరకూ మీ చర్యలను ఆపమని మేం కోరినంతమాత్రాన కొంపలేమీ మునిగిపోవు అని జస్టిస్ బిఆర్‌గవాయి, కెవివిశ్వనాథన్ వ్యాఖ్యానించారు. ఈనెలలో ఇప్పటికే రెండుసార్లు వివిధ రాష్ట్రాలుచేపట్టిన బుల్డోజర్ చర్యలపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ ప్రాక్టీసును హీరోయిజంగాచూపే ప్రయత్నంచేయవద్దని హెచ్చరించింది. తమ అనుమతులు లేకుండా ఎటువంటి కూల్చివేతలు చేపట్టవద్దని తేల్చిచెప్పింది. దీనిపై ఎన్నికల కమిషన్‌కు కూడా నోటీసులు జారీచేస్తామని తెలిపింది. మహారాష్ట్ర, జార్ఖండ్, జమ్ముకశ్మీర్, హరియాణాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో ఈసీకి నోటీసులు ఇస్తామని చెప్పడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ రాష్ట్రాల్లో చాలాచోట్ల బిజెపి అధికారంలో ఉంది. అదే సమయంలో బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు నీటివనరుల ఆక్రమణల తొలగింపు విషయంలోమాత్రం తమ ఆదేశాలు వర్తించవని తెలిపింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే పియుసింగ్‌లు వాదనలు వినిపించారు. ఇప్పటికే ఈనెల 2వ తేదీ జరిగిన వాదనల్లో దేశంలో ఎక్కడా ఈతరహా చర్యల్లో మార్గదర్శకాలను పాటించడంలేదని పేర్కొన్నారు. ఈకేసులో ప్రధాన పిటిషనరైనా జమాత్ ఉలేమా హింద్ వ్యవహరిస్తోంది. కూల్చివేతలకు ముందు కనీసం 40 నుంచి 60 రోజులుముందుగానోటీసులుజారీ చేయాలని చట్టపరమైనతేరకే కూల్చివేతలను సదరు అధికారులను బాధ్యులను చేయాలని ఆ సంస్థ సుప్రీంకు నివేదించింది. యుపి ప్రభుత్వం తరపునసొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

# 'హైడ్రా'లో రాజకీయం లేదు..

>> ప్రక్షాళన కోసమే హైడ్రా ఏర్పాటు చేశామన్నారు. చెరువులు,నాలాలు కాపాడుకోకపోతే భవిష్యత్ తరాలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని, జీవనది కేరళలో ప్రకృతి విలయ తాండవం మనం చూశామని, వేలాది ప్రాణాలు ప్రకృతి ప్రకోపానికి బలయ్యాయని, ఈ పరిస్థితి హైదరాబాదుకు రాకూడదన్నారు. తెలంగాణ సంస్కృతి అంటే మా ఇంటి సంస్కృతి,తెలంగాణ అస్తిత్వం అంటే మా కుటుంబ అస్తిత్వం అని గత పాలకులు భావించారని, తెలంగాణ గుండె చప్పుడు తెలిసిన వాడిగా అధికారంలోకి రాగానే సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికానన్నారు. మా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గల్ఫ్ కార్మికులు ఎవరైనా విదేశాల్లో మరణిస్తే వారి కుటుంబానికి రూ.5లక్షల ఇవ్వడానికి నిర్ణయించామన్నారు. వచ్చే ఏడేళ్లలో 63లక్షల మంది ఆడబిడ్డలకు రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని సంకల్పించామన్నారు. గత పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారని,7 లక్షల కోట్ల అప్పు... ప్రతి నెలా రూ.6వేల 500 కోట్లు మేర అసలు,వడ్డీ కలిపి బకాయిలు చెల్లించాల్సిన పరిస్థితుల్లో మేం బాధ్యతలు స్వీకరించామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయడం, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం ఒక సవాల్‌గా స్వీకరించామన్నారు. అప్పుల పునర్వ్యవస్థీకరణ ద్వారా పరిస్థితిని చక్కదిద్దేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నామని, ఆదాయ లీకేజీలను అరికట్టామని, కేంద్రం నుంచి హక్కుగా రావాల్సిన ప్రతిపైసా తెచ్చుకోవడానికి గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో భేషజాలకు పోకుండా నేనే స్వయంగా పలుసార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రితో సహా కేంద్ర మంత్రులందరినీ కలిసి, వినతి పత్రాలు ఇస్తున్నానన్నారు. నా ఢిల్లీ పర్యటనల మీద విమర్శలు చేస్తున్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేద తీరడానికి నేనేం ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాదు, పని చేసే ముఖ్యమంత్రిని నా స్వార్థం కోసమో,వ్యక్తిగత పనుల కోసమో నేను ఢిల్లీకి వెళ్లడం లేదన్నారు. ఢిల్లీ ఏ పాకిస్తాన్ లోనో,బంగ్లాదేశ్‌లోనో లేదన్నారు. అది మన దేశ రాజధాని, ఇది ఫెడరల్ వ్యవస్థ,రాష్ట్రాలకు,కేంద్రానికి మధ్య అనేక అంశాలు ఉంటాయని చెప్పారు. పన్నుల రూపంలో కొన్ని వేల కోట్లు కడుతున్నామని, అందులో మన వాటా తిరిగి తెచ్చుకోవడం మన హక్కు. ఆ హక్కుల సాధన కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీకి వెళతా అని చెప్పారు. మన రాష్ట్రానికి ప్రపంచ వేదికపై 'ఫ్యూచర్ స్టేట్'గా బ్రాండ్ చేస్తున్నాం. పెట్టుబడుల ఆకర్షణలో ఇదొక వ్యూహాత్మక ప్రయత్నమని, ఇటీవల బేగరికంచె వద్ద ఫోర్త్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నామన్నారు. అక్షర యోధులు ఒకవైపు సాయుధ వీరులు మరోవైపు నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టికరిపించి,తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైందని గుర్తు చేశారు. ఒక ప్రాంతానికో,కులానికో,మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదని ఒక జాతి తన స్వేచ్ఛ,ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటుగా రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. ఆనాటి సాయుధ పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 17ను కొందరు విలీన దినోత్సవమని,కొందరు విమోచన దినోత్సవమని సంబోధిస్తున్నారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి, లోతైన ఆలోచన తర్వాత ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవడం సముచితంగా ఉంటుందని భావించామన్నారు. ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ,పరిపాలనల్లో ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయన్నారు. సెప్టెంబర్ 17 ఇకపై ప్రజా పాలన దినోత్సవం, తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు, వారి ఆలోచనలే మా ఆచరణ, వారి ఆకాంక్షలే... మా కార్యాచరణ అని ప్రకటించారు.

# కేజ్రీవాల్ రాజీనామా

>> ఎంపియినట్లు అధికారికంగాప్రకటించారు. ప్రస్తుతం అతిశి ఢిల్లీప్రభుత్వంలో విద్యాశాఖ, ప్రజాపనుల విభాగం ఇతర 14శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థిని, రోడ్స్ స్కాలర్ అయిన అతిశి ఆప్ ఢిల్లీలో విద్యావ్యవస్థను ప్రక్షాళనచేయడంలో కీలకపాత్రపోషించారు. 43 ఏళ్ల అతిశి కల్కాజీ నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. సిసోడియాను అవినీతి ఆరోపణల కేసులో అరెస్టుచేసిన తర్వాత అతిశి పార్టీని, ప్రభుత్వాన్ని ముందుకు నడిపించారు. కాగా ముఖ్యమంత్రిగా ఆమె ఈనెల 26,27 తేదీల్లో అసెంబ్లీప్రత్యేక సమావేశాల్లోనే ప్రమాణంచేస్తారని చెపుతున్నారు. వాస్తవానికి రాజ్‌భవన్‌లో గవర్నర్ సక్సేనా ఆమెచేత ప్రమాణం చేయించాల్సి ఉంటుంది. కాగా ముఖ్యమంత్రి పదవికిరాజీనామాచేస్తున్నానని, ప్రజలతీర్పుతోనే మళ్లీ సీఎంగా వస్తానని కేజ్రీవాల్ వెల్లడించిన షాకింగ్‌నిర్ణయం తర్వా తజరిగిన పరిణామాల్లో అతిశీనే సీఎం పీఠం వరించింది. ప్రజామోదం తర్వాతనే తాను సీఎం కుర్చీలో ఉంటానని కేజ్రీవాల్‌ప్రతిజ్ఞచేసిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ముందస్తు వ్యూహంతోనే కేజ్రీవాల్ వ్యవహరించారన్న వార్తలు వెలువడ్డాయి. ఆప్ నాయకుడితోపాటు ఆయన మాజీ డిప్యూటి సిఎం మనిశ్ సిసోడియా కూడా ఇదే తరహాలో తన నిర్ణయం ప్రకటించారు. అరవింద్ కేజ్రీవాల్ తనపై ఎంతో నమ్మకం ఉంచడంతోపాటు తన బాధ్యతలను కూడా పెంచారని, ఆయన నమ్మకాన్ని వమ్ముచేయబోనని ఆమె వెల్లడించారు. ఈసందర్భంగా మీ బిడ్డను మళ్లీ ముఖ్యమంత్రిని చేయండి అంటూ ఢిల్లీ ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ఎంతోనిజాయితీపరుడైన కేజ్రీవాల్ వంటి నాయకుడు ఢిల్లీకి అవసరమని ఆమె ఈసందర్భంగా ప్రజలకు విజ్ఞప్తిచేసారు. రాబోయే ఎన్నికలవరకే తాను ముఖ్యమంత్రిగా ఉంటానని, తదనంతరం మళ్లీ ఢిల్లీప్రజలు కేజ్రీవాల్‌కే పట్టం కడతారన్న నమ్మకాన్ని ఆమె వ్యక్తంచేసారు.



న్యూఢిల్లీలో మంగళవారం లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాతో సిఎం కేజ్రీవాల్, మంత్రి అతిశి

# ఎన్నికల కమిషనర్‌గా రాణి కుముదిని

>> పదవీకాలం ఇటీవలే ముగియడంతో ప్రభుత్వం రాణి కుముదిని నియమించింది. 1988 బ్యాచ్‌కు చెందిన కుముదిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. కేంద్ర సర్వీసుల అనంతరం తెలంగాణ రాష్ట్రకార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. 2023 ఎన్నికలకు ముందు ఆమె పదవీ విరమణ చేశారు. ఎస్ఈసీగా పార్థసారథి పదవీకాలం ఈనెమ 8వ తేదీతో ముగిసింది. ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాణి కుముదిని ఎస్ఈసీగా నియమించింది. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె మూడేళ్ల పాటు ఎస్ఈసీగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొత్త ఎన్ఈసీ నియామకానికి ప్రాధాన్యం ఏర్పడింది. కాగా రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ ఎంజీ గోపాల్‌ను ప్రభుత్వం నియమించింది. 1983 బ్యాచ్‌కు చెందిన గోపాల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణ రాష్ట్రంలో వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం ఆయన్ను రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన పదవీకాలం మూడేళ్ల పాటు ఉండనుంది.

## వారం - వర్జ్యం

తేది : 18-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, భాద్రపదమాసం, దక్షిణాయనం, వర్షఋతువు, కృష్ణపక్షం,
పౌర్ణమి ఉ.8.04, పాడ్యమి తె.4.19
పూర్వాభాద్ర ఉ.11.00
వర్జ్యం : సా.7.25-8.49
దు.ఉ.11.46-12.35
శుభసమయం : మహాలయ పక్షాలు ప్రారంభం
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

మేషం : అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వాహన సౌఖ్యం.

వృషభం : దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. వాహనాల విషయంలో మెలకువ అవసరం.

మిథునం: ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

కర్కాటకం : స్థిరాస్తి వివాదాలు, సోదరుల సాయంతో పరిష్కరించు కొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

సింహం: వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. కోపతాపాలకు దూరంగావుండండి.

కన్య : భూముల క్రయవిక్రయాలలో లాభాలుపొందుతారు. ప్రముఖులతో పరిచయాలు.

తుల : దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. వస్తు, వస్త్రాల కొనుగోలు.

వృశ్చికం: సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. వాహనాలు కొనుగోలు.

ధనుస్సు: పెట్టుబడులకు తగిన సమయం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

మకరం: నూతన వస్తు, వస్త్రాలు, విలువైన ఆభరణాలు కొనుగోలుచేస్తారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

కుంభం: జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. శుభవార్తలు వింటారు.

మీనం : ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహ కరంగా ఉంటుంది. పనులలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సుప్రీం ఆదేశాలు హైడ్రాకు వర్తించవు

## -కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:** బుల్డోజర్ న్యాయాన్ని అపాలంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఆఆదేశాలు హైడ్రాకు వర్తించవని తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని నేరస్తులు, నిందితుల ఆస్తుల కూల్చివేతలకు మాత్రమే సుప్రీం ఆదేశాలు వర్తిస్తాయన్నారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి నిర్మించిన వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేస్తుందని స్పష్టం చేశారు. నేరస్తులు, నిందితులకు సంబంధించిన ఎలాంటి ఆస్తుల జోలికి తాము వెళ్లడం లేదని పేర్కొన్నారు. బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపులో తమ ఆదేశాలు వర్తించవన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రంగనాథ్ ఈసందర్భంగా గుర్తుచేశారు. కాగా హైడ్రా కూల్చివేతలపై ఇటీవల పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేస్తుందని,న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు చర్చనీయంశంగా మారింది. ఈక్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాలు రావడంతో రంగనాథ్ స్పందించి ఆదేశాలు హైడ్రాకు వర్తించవని స్పష్టం చేశారు.

# తొలిదశ పోలింగ్

>> సమయంలో అనంత్‌నాగ్‌జిల్లాలోని బిజ్‌బెహారా స్థానంలో కేవలం ముగ్గురు అభ్యర్థుల మధ్యనే ఎన్నిక జరుగుతోంది. మొత్తం 110 మంది అభ్యర్థులు లక్షాధికారులు కాగా 36 మందిపై క్రిమినల్‌కేసులున్నాయి. మెహబూబా ముఫ్తీ ఆధ్వర్యంలోని పీపుల్స్ డెమొక్రటిక్‌పార్టీ 21 మంది అభ్యర్థుల్లో 18 మంది కోటీశ్వరులున్నారు. ముఫ్తీనత కుటుంబానికి కంచుకోటగా ఉన్న బిజ్‌బెహారా స్థానం కూడా ఈదశలోనే పోలింగ్‌కు వచ్చింది. ఇక్కడ పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీకుమార్తె ఇల్తిజా ముఫ్తీ తొలిసారి ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. మెహబూబా ఆమె తండ్రిముఫ్తీమహ్మద్ సయీద్ సీఎంలుగా బాధ్యతలునిర్వర్తించినవారే. జమ్ముకాశ్మీర్‌లోమొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగాను మూడుదశల్లో పోలింగ్ జరుగుతుంది. బుధవారంతోపాటు ఈనెల 25, అక్టోబరు ఒకటి తేదీల్లో పోలింగ్‌నిర్వహించి అక్టోబరు 8న ఫలితాలు వెల్లడిస్తారు. నిజానికి పదేళ్ల తర్వాత జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి.

## గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 17:** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ముఖ్య మంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అమర వీరులను స్మరిస్తూ గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. తర్వాత పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవి ష్కరించారు.

## గణేశుని లడ్డూ రూ. 1.87 కోట్లు!

### వేలం పాటలో కొత్త రికార్డు

### బండ్లగూడలో భారీగా ధర పలికిన లడ్డూ

### బాలాపూర్ వేలంలో రూ. 30.1 లక్షలకు దక్కించుకున్న కొలను శంకర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** గణేశ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదిరోజులపాటు పూజలందుకున్న లంబోదరుడు మంగళవారం నిమజ్జనానికి బయలుదేరాడు. ఈనేపథ్యంలో పలు గణేష్ మండపాల్లో నిర్వహించిన లడ్డూ వేలంపాట అ"ధర"హో అనిపించింది. హైదరాబాద్ బండ్లగూడ జాగీర్‌లో గణేష్ లడ్డూ రికార్డు స్థాయిలో పలికింది. కీర్తిరిచ్‌మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంపాటలో రూ.1.87 కోట్లకు దక్కించుకున్నారు. విల్లాలోని కమ్యూనిటీ మొత్తం కలిపి దీన్ని కైవసం చేసుకున్నారు. గతంలోనూ ఇక్కడి లడ్డూ భారీ ధర పలికింది. విల్లాలోని కమ్యూనిటీ మొత్తం కలిసి రూ.1.26 కోట్లకు సొంతం చేసుకుంది. అలాగే బాలపూర్ గణేష్ లడ్డూ సైతం ఈఆసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. ఈసందర్భంగా లడ్డూను దక్కించుకున్న కొలను శంకర్‌రెడ్డి మాట్లాడుతూ "బాలపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదోసారి. ఈలడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నా "అని పేర్కొన్నారు.

అలాగే అత్తాపూర్‌లోని పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన 'న్యూ స్టార్స్ భక్త సమాజ్ " గణేష్ లడ్డూ ఏనుగులు సుభాష్‌రెడ్డి అనే వ్యక్తి 11లక్షల 16000వేల రూపాయలు వేలంలోపాడి లడ్డూను దక్కించుకున్నాడు. అలాగే రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి వీరాంజనేయభక్త సమాజ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి లడ్డూను రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లికి చెందిన పోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ,పోరెడ్డి శ్రీపాల్‌రెడ్డిలు 10లక్షల రూపాయలకు కైవసం చేసుకున్నారు. అలాగే అంబర్‌పేట్ పటేల్‌నగర్ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద బాగ్‌అంబర్‌పేట్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుపాటి శ్రీనివాస్‌రెడ్డి 3.63లక్షలకు వేలంపాటలో దక్కిచ్చుకున్నాడు. అలాగే కొంపల్లిలో మున్సిపాలిటి పరిధిలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద జరిగిన లడ్డూ వేలంపాటలో గూడూరు వెంట్రామిరెడ్డి అనే వ్యక్తి 29.10లక్షలకు లడ్డూను దక్కించుకున్నాడు.

## జానీని డాన్స్ అసోసియేషన్ నుంచి తొలగిస్తూ ఫిలించాంబర్ నిర్ణయం

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** జానీమాస్టర్‌ను డాన్స్ అసోసియేషన్ నుంచి తొలగిస్తూ ఫిలిం చాంబర్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఛాంబర్ కార్యదర్శి దమోదర్‌ప్రసాద్ ప్రకటన విడుదల చేశారు. ఓ డాన్స్ ఫిమేల్ కొరియోగ్రాఫర్ తనను శారీరకంగా వేధిస్తున్నారే అత్యాచార ఆరోపణల నేపథ్యంలో కమిటీ సభ్యులు మంగళవారం నిర్ణయం తీసుకున్నారు. ఆరోపణలపై కమిటీ సభ్యులు సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే జానీమాస్టర్‌ను జనసేన పార్టీ అధినాయకత్వం సస్పెన్షన్‌లో పెట్టిన విషయం విదతమే.

## తెలంగాణ సహాయ నిధి కోసం ఎపి గ్రామీణ వికాస్ బ్యాంక్ రూ.65 లక్షల విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 17:** వరద బాధితుల సహాయం కోసం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.65లక్షలు విరాళంగా అందించారు. బ్యాంకు చైర్మన్ కె.ప్రతాపరెడ్డి, బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మక్కడ్ చైర్మన్ సెక్రటరీ ఆర్.యశ్వంత్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి ఆ మేరకు చెక్కును అందజేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో స్పందించి ప్రభుత్వానికి అండగా తమ వంతు చేయూతను అందించిన ఏపీజీవీబి కార్యవర్గానికి సిబ్బందికి ఈ సందర్భంగా సిఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు.

## గణేశ నిమజ్జనం.. ఏరియల్ సర్వేలో మంత్రి పొన్నం, డిజిపి జితేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 17: ప్రభాతవార్త:** నగరంలో మంగళవారం జరిగిన సామూహిక గణేశ నిమజ్జనంపై పోలీసు శాఖ ఏరియల్ నిర్వహిం చింది. మామూ లుగా ఏరియల్ సర్వేకు హోంమంత్రి నాయకత్వం వహించడం ఆనవా యితీ. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో హోం మంత్రి లేనందున హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్ర భాకర్ గౌడ్ ఈసారి ఏరియల్ సర్వేలో కీలకంగా వ్యవహరించారు. ఆయనతో పాటు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిజిపి జితేందర్, సిటీ కొత్వాల్ ఆనంద్, బల్దియా కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కూడా పాల్గొన్నారు. ఏరియల్ సర్వే కోసం బేగంపేట్ విమానాశ్రయం నుంచి వీరంతా హెలికాప్టర్‌లో బయలుదేరి గంట తరువాత తిరిగి వచ్చారు. ఏరియల్ సర్వే సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పోలీసులకు కీలక సూచనలు చేశారు. ట్యాంక్‌బండ్ పరిసరాలలో గణేశ విగ్రహాలు ఎక్కువగా క్యూ లైన్‌లో వున్నందున వేగంగా నిమజ్జనం అయ్యేలా చూడాలని పోలీసు అధికారులను కోరారు.

# ప్రశాంతంగా నిమజ్జన వేడుక

## అన్నీ అనుకున్నట్లే పూర్తి చేశాం: సిపి సివి ఆనంద్



**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ఖైరతాబాద్ వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందని, వివిధ శాఖల అధికారులు తమ సిబ్బంది, గణేశ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సమన్వయంతో పని చేయడంతో అనుకున్న సమయానికి నిమజ్జనం పూర్తి చేయగలిగామని నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్ తెలిపారు. గణేశ నిమజ్జనం అనుకున్న సమయానికి పూర్తి చేసిన అనంతరం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో మీడియాతో మాట్లాడారు. గత యేడాదితో పోలిస్తే ఈ యేడాది సౌత్, ఈస్ట్, వెస్ట్‌లో ఉన్న విగ్రహాలను త్వరితగతిన నిమజ్జనం అయ్యేలా చూస్తున్నామన్నారు. గత యేడా దిలా ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండప నిర్వాహకులతో ముందుగానే చర్చలు జరపడంతో అందుకు అనుగుణంగా వారు కూడా నిమజ్జనానికి సహకరించారని వివరించారు. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా బడా గణేశులు నిమజ్జనం కావడం సంతోషమన్నారు. నిమజ్జనంలో అలసిపోకుండా పోలీసులకు షిఫ్ట్‌లలో డ్యూటీలు వేశామన్నారు. మొత్తం నగరవ్యాప్తంగా లక్ష విగ్రహాలు ఉన్నాయని, బుధవారం ఉదయం 7 గంటలకల్లా మొత్తం నిమజ్జన ప్రక్రియ పూర్తి చేస్తామని వివరించారు.

**నాయకత్వ పటిమచూపిన సిటీ పోలీస్‌బాస్..**

వినాయకచవితినాడు రెండోసారి నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న సిపి సివి ఆనంద్ ప్రభుత్వం పెద్దలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానీయకుండా నగరంలో వినాయక నిమజ్జన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.

విధుల్లో చేరినప్పటి నుంచి తన సిబ్బందిని అన్ని వైపులా మోహరింప చేయడం, మండపాల వద్ద ఎలాంటి అల్లర్లు, అసౌకర్యం లేకుండా చేయడంలో సఫలీకృతులయ్యారు. నగరం పట్ల పూర్తి స్థాయిలో అవగాహన ఉండడం, గతంలో డిసిపిగా, నగర పోలీసు కమిషనర్‌గా పనిచేసిన అనుభవంతో పాటు మెన్‌తో మంచి సంబంధాలు ఉండడంతో హోంగార్డు నుండి కమిషనర్ వరకు నిద్రాహారాలు మాని గణేశ వేడుకలను సంపూర్ణస్థాయిలో సంతృప్తికరంగా ముగించారని చెప్పడం లో ఎలాంటి అతిశయోక్తి లేదు. పెరిగిన టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియో గించుకుని నగరవ్యాప్తంగా గల్లీగల్లీలో విడియో, సిసికెమెరాలు ఏర్పాటు చేయ డంతో పాటు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను తరచుగా సందర్శించి వారికి అవస రమైన ఆదేశాలు జారీచేస్తూ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ విగ్రహాల నిమజ్జనం సమయంలో సిపి చేపట్టిన వ్యూహరచన సీనియర్ పోలీసు అధికారులను సైతం ఆశ్చర్యచకితులను చేసింది. స్వయంగా తాను నగరవ్యాప్తంగా పర్యటిస్తూ ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరించుంటూ ముందుకుపోవడంతో మిగతా సిబ్బంది మొత్తం పూర్తిస్థాయిలో అప్రమత్తమయ్యారు.

## మున్నేరు వరద బాధితులను పూర్తిగా ఆదుకుంటాం

### జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ

### అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ

### సన్నవడ్లకి రూ.500 బోనస్, పంటల బీమా పథకం వంటి రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు

### ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** విద్యా, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, సాగునీటి రంగం, పారిశ్రామిక అభివృద్ధి, అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగం వంటి ప్రాధాన్యత రంగాలలో ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ప్రజా



పాలన దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ సాహిత్య ఉద్యమంలో, తెలంగాణ ప్రాంతం రాజులపాలన నుంచి విముక్తికి చేసిన ఉద్యమంలో ఖమ్మం జిల్లా కీలక పాత్ర పోషించిందని అన్నారు. సాహిత్యం, సాంస్కృతిక ఉద్యమానికి బీజాలు వేసిన ఆది శ్రీకృష్ణదేవరాయ స్ఫూర్తితో వచ్చిన గ్రంధాలయ ఉద్యమం, మూడవ ఆంధ్ర మహాసభలు ఖమ్మం, మధిర ప్రాంతాలలో జరిగాయని, అల్లీనగర్ ప్రాంతానికి చెందిన మహనీయుడు ఒట్టికొండ రామ కోటయ్య బాల్యం నుంచి నాటి జాతీయ ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. . తెలంగాణ ఏర్పాటు చారిత్రక అనివార్యంగా మేధావులు భావించారని, తెలంగాణ సాహిత్య ఉద్యమానికి డాక్టర్ సి.నారాయణరెడ్డి, దాశరధి కృష్ణమాచారి వంటి ఎందరో రచయితలు తెలంగాణ రచయితల సంఘం ఏర్పాటు చేసి పట్టణాలు, గ్రామాలలో పర్యటించిన నాలుగు సంవత్సరాల పాటు ఉద్యమస్ఫూర్తి రగిలించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జరి గిన వీరోచిత పోరాటాల ఫలితంగా మన ప్రాంతం రాజుల పాలన నుండి ప్రజాస్వామ్య భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17న విలీనం కావడం జరిగిందని, దీనిని ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సిఎం తెలిపారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజాప్రభుత్వం ఏర్పడిన 48గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందని అన్నారు.రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేశామని, జిల్లాలోని 1,15,180 మంది రైతుల రుణ ఖాతాలకు సంబంధించి 766కోట్ల 66లక్షల పైగా రుణమాఫీ చేయడం జరిగిందని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసా పథకాన్ని అర్హులైన రైతులకు వర్తింపజేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భూమిలేని రైతు కూలీల కుటుంబాలకు సంవత్సరానికి 12వేల రూపాయలు ఆర్థిక సహాయం ఈ సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు.సన్నవడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించిందని, పంటల బీమా పథకాన్ని ఈ సంవత్సరం నుంచి వర్తింపజేసే దిశగా, రైతు చెల్లించాల్సిన ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద జిల్లాలో ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ చేస్తున్నామని, ప్రైవేటులో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు వారి నైపుణ్యాలు పెంపొందించే దిశగా స్కిల్ యూనివర్శిటీతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 63 ఐటిఐ కేంద్రాలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందజేసేందుకు నైపుణ్య కేంద్రాలలో పారిశ్రామిక వేత్తలను భాగస్వామ్యం చేశామని, క్యాంపస్ దశలోనే విద్యార్థులకు ఉద్యోగం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యావ్యవస్థను ప్రోత్సహించే దిశగా విద్యా కమీషన్‌ను ప్రభుత్వం నియమించిందని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, అంగన్‌వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్లో మార్చుతున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 25ఎకరాల స్థలంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ, జనరల్ విద్యార్థుల కోసం సమీకృత మోడల్ స్కూల్స్ నిర్మించబోతున్నామని అన్నారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన కుండపోత వర్షాల కారణంగా ఖమ్మంలో మున్నేరు నది 40అడుగులకు పైగా ఉధృతంగా ప్రవహించి వరదలతో ముంచెత్తిందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలు కాపాడుతూ సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేయడంలో జిల్లా యంత్రాంగం, అన్నిశాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు.



## ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరం

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి 74వ జన్మదినం సందర్భంగా బిజెపివైఎం ఆధ్వర్యంలో సేవా మహాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రక్తదాని శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎంపి డా.లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న బిజెపి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

## డిసెంబర్ 1న సిటెట్-2024

### అక్టోబరు 16 వరకు దరఖాస్తుల స్వీకరణ

### హైదరాబాద్, వరంగల్‌లో పరీక్షా కేంద్రాలు

### ఎపిలో నాలుగుచోట్ల సెంటర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీ-టెట్)కి సంబంధించిన డిసెంబర్ సెషన్ తేదిలను సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) ప్రకటించింది. డిసెంబర్ 1న సీటెట్-డిసెంబర్-2024ను నిర్వహించనున్నట్లు సీబీఎస్ఈ ప్రకటించింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 17 నుంచే స్వీకరిస్తున్నట్లు తెలిపింది. అక్టోబర్ 16 వరకు దరఖాస్తులను స్వీకరించినున్నట్లు బోర్డు ప్రకటించింది. పరీక్షలను డిసెంబర్ 1న ఉదయం, మధ్యాహ్నం సెషన్‌లలో నిర్వహించనున్నారు. పేపర్-2 పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. పేపర్-1 పరీక్షను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా పరీక్షను 236 నగరాల్లో నిర్వహించనున్నారు. తెలంగాణలో హైదరాబాద్‌తో పాటు వరంగల్‌లోనూ సీ-టెట్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కర్నూల్ నగరాల్లో పరీక్షను నిర్వహించనున్నట్లు సీబీఎస్ఈ ప్రకటించింది. దరఖాస్తులను నిన్నటి (సెప్టెంబర్ 17) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. ఫీజును చెల్లించి ఆన్‌లైన్‌లో అక్టోబర్ 16అర్ధరాత్రివరకు సమర్పించడానికి అవకాశం కల్పించారు.

## భక్తుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత

### హోటళ్ల యజమానులతో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆహారభద్రత చట్టాలను, ప్రమాణాలను పాటిస్తూ తిరుమలలోని హోటళ్ళు,ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో భక్తుల ఆరోగ్యంకోసం పరిశుభ్రతను పాటించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు హోటళ్ళ యాజమాన్యంకు ఆదేశించారు. అన్ని తిను బండారాల దుకాణాలు,



ముఖ్యంగా ఫాస్ట్‌పుడ్ సెంటర్లు ఆహారభద్రతా చట్టాలను పాటించాలన్నారు. లేకుంటే ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. తిరుమలలోని హోటళ్ళ యజమానులకు పుడ్‌సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం తిరుమలలోని ఆస్థానమండపంలో హోటళ్ళు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాల యజమానులు, సిబ్బందికి ఆహార భద్రత, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్య పద్ధతులు, చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు ఆశాజ్యోతి, వెంకటేశ్వర్లు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదనప్రసాద్, విఎస్ఓ అల్లం సురేంద్ర, ఫోస్టాక్ ట్రైనర్ ఆంజనేయులు, తిరుమల ఆహారభద్రత విభాగం అధికారి జగదీష్, హోటళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి

### చరిత్రను ధైర్యంగా రాయాలి

### విలీన దినోత్సవంలో కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగానలో కమ్యూనిస్టుల సారధ్యంలో సామాన్య ప్రజలు బందుకులు పట్టి సాగించిన సమర భేరి తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటమని.. ఈ మహత్తర పోరాట చరిత్రను ఎవరో వక్రీకరించి



నంత మాత్రాన సమసి పోయేది కాదని సీపీఐ నాయకులన్నారు. ఆ పోరాట స్ఫూర్తి ఎప్పుడు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో తిరుగుబాటు చైతన్యాన్ని రగిలిస్తూనే ఉంటుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 76వ వార్షికోత్సవం, తెలంగాణ విలీన దినోత్సవం వేడుకలను హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూం భవన్‌లో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జాతీయ జెండాలను, సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష అరుణ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, అంజయ్య నాయక్, కాంతయ్య, అనిల్ కుమార్, చంద్రమౌళి, ప్రజాపక్షం ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బొమ్మగాని కిరణ్ తదితరులు పాల్గొన్నారు. కమ్యూనిస్టు చరిత్రను.. చరిత్రగా చెప్పడానికి అందరికీ భయమని.. అందులోభాగంగానే ఒకరేమో విమోచన దినమని, గత ముఖ్యమంత్రి కేసీఆర్ సమైక్యత దినమని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిన ప్రజా పాలన దినోత్సవం అంటున్నారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రజా పాలన దినోత్సవం అనే పేరు దేనికి సంకేతమని.. పోరాటానికి సంకేతమా? లేకపోతే విలీనానికి సంకేతమా? అని కూనంనేని ప్రశ్నించారు. ప్రజా పాలన పేరుతో ఆనాటి పోరాటం పేరే ఉనికిలో లేకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ధైర్యంగా చరిత్రను.. చరిత్రగా రాయాలని .. అందులోనూ కమ్యూనిస్టుల త్యాగాలను, పోరాటాలను పేర్కొనాలని.. ఇతరుల త్యాగాలను కూడా గుర్తించాలన్నారు. తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో విలీనమనే పదం ఆనాడే రాశారని.. రాజ్యాంగంలో పేర్కొన్న పదాన్ని ఉచ్చరించడానికి భయం ఎందుకని కూనంనేని ప్రశ్నించారు. విమోచనాలు, విద్వేషాలు చెడుకు సంకేతాలని. రాజ్యాంగంలో పేర్కొన్న విలీన దినాన్ని ఉచ్చరించడం వల్ల అందరూ ఇష్టపడతారని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల్ల పేరు రావడం ఇష్టం లేకనే.. ప్రజా పాలన దినోత్సవం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం.. విమోచన దినోత్సవం పేరుతో కేంద్ర ప్రభుత్వం ఉత్సవాలు నిర్వహిస్తూ.. ఆనాటి తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట మహత్తర చరిత్రను భావి తరాలకు తెలియకుండా చేస్తున్నాయని కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు.

## యువ శక్తితోనే సింగరేణి ఉజ్వల భవిష్యత్

### ఐదేళ్లలో రూ.60 వేల కోట్ల టర్నోవర్ లక్ష్యం

### ప్రజాపాలన దినోత్సవంలో సిఎండి బలరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** యువ కార్మికులు సంఘటితంగా తమ శ్రమ శక్తిని వినియోగిస్తేనే సింగరేణికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం అన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మంగళవారం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తదుపరి మాట్లాడుతూ అందరూ సమిష్టిగా కృషి చేస్తే దేశంలోనే సింగరేణిని అగ్రగామి సంస్థగా ఉన్నత స్థాయిలో నిలపవచ్చన్నారు. సంస్థలో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించడంతో పాటు, ఇదే సమయంలో ఉత్పాదకతను పెంచే లక్ష్యంగా ఉద్యోగులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. పోటీ మార్కెట్‌ను తట్టుకునేందుకు నాణ్యత, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో 60 వేల కోట్ల రూపాయల మేర టర్నోవర్‌ను సాధించే లక్ష్యంతో ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో రాజ స్థాన్‌లో సోలార్ పవర్ ప్లాంట్, సింగరేనిలో మూసివేసిన ఉపరితల గనుల్లో పంప్ట్ స్టోరేజ్ ప్లాంట్లు, ఎన్టీపీసీలో మరో 800 మెగావాట్ల థర్మల్, ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్ సమీపంలో 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్, రాష్ట్రంలో 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌తో పాటు, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ వంటి పలు వినూత్న ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నామని వివరించారు.

## ఎఐ ద్వారా ట్యాంక్‌బండ్ సందర్శకుల నియంత్రణ

### క్రౌడ్ కంట్రోల్ మేనేజ్‌మెంట్‌లో టి.పోలీస్ మరోవిజయం

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** టెక్నాలజీ అమలులో దేశంలో అగ్రభాగాన ఉన్న తెలంగాణ పోలీసు విభాగం మంగళవారం నగరంలో జరిగిన గణేశ నిమజ్జనంలో కృత్రిమ మేధస్సు(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అమలుద్వారా భారీగా తరలివచ్చిన ప్రజలను నియంత్రించడంలో సఫలమయ్యారు. క్రౌడ్ కంట్రోల్ మేనేజ్‌మెంట్‌గా పిలిచే దీనిని టి.పోలీసు విభాగం మరోసారి పక్కాగా అమలు చేసింది. ఈ యేడాది ఇప్పటికే బోనాల వేడుకలు, గత యేడాది జరిగిన మేడారం జాతరల సందర్భంగా క్రౌడ్‌కంట్రోల్‌ను పగడ్బందీగా అమలుచేసిన పోలీసు విభాగం తాజాగా గణేశ నిమజ్జనంలోనూ అమలుచేసింది.

ఉత్తరాది రాష్ట్రాల్లో జనం రద్దీ ఎక్కువగా ఉండే రెండు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భారీగా తరలివచ్చిన ప్రజలను నియంత్రించడంలో అక్కడి సర్కారీ విభాగాలు నియంత్రించలేకపోవడంతో వందల సంఖ్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. అంతటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొన్ని తెలంగాణలోనూ జరుగుతుండడం గమనార్హం. రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతర. దీనిని తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల నుంచి లక్షలాది మంది తరలివస్తుంటారు. గత యేడాది జరిగిన మేడారం జాతరకు సు మారు కోటిన్నర మంది భక్తులు వచ్చినట్లు అంచనా. దాన్ని పోలీసు శాఖ ముందే అంచనా వేసి అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసింది. జాతరలో గద్దెల మీద కొలువుతీరే సమ్మక్క, సారాలమ్మ, పగిడిద్దరాజుల వద్దకు జనం ఎక్కువగా వచ్చే ప్రాంతాలను ముందుగానే గుర్తించిన పోలీసులు అక్కడ అధునాతన కెమె రాలను అమర్చారు. దీంతో మేడారం జాతరలో ఎక్కడా ఎలాంటి ఘటనలు జరగలేదు. ఈ తరహాలో కాకున్నా నగరంలో ప్రతీయేటా జరిగే బోనాల జాతర, గణేశ వేడుకల్లో ప్రజలు లక్షల సంఖ్యలో పాల్గొంటుండడం తెలిసిందే. గణేశ నిమజ్జన ముగింపు వేడుకలు పరిమిత ప్రాంతంలో జరుగుతుండడం పోలీసులకు ప్రతీసారి సవాల్‌గా ఉంటోంది. ఈ వేడుకలను తిలకించేందుకు దేశ విదేశాల నుంచి ప్రజలు వస్తుండడం మరో విశేషం. ఈ క్రమంలో కృత్రిమ మేధస్సు ద్వారా క్రౌడ్ కంట్రోల్ మేనేజ్‌మెంట్‌ను పోలీసు శాఖ విజయవంతంగా అమలు చేయడంలో సఫలమయ్యింది.

**దేశవ్యాప్తంగా విస్తరించిన క్రౌడ్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ అమలు**

ఇదిలా ఉండగా కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ద్వారా క్రౌడ్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ అమలు ప్రపంచవ్యాప్తంగా పేరెన్నిక గల అతికొద్ది ఉత్సవాలలో ఒకటైన ప్రయోగరాజ్ కుంభమేళాలో కొంతకాలంగా అమలవుతోంది. ఉత్తరప్రదేశ్ సహా పలుచోట్ల జరిగే ఈ భారీ ఉత్సవాలకు కోట్లాది మంది వస్తుం టారు. ఏ కుంభమేళా జరిగినా కోట్లాదిమంది భక్తులు గంగానదిలో స్నానం ఆచరించి పూజలు చేయడం ఆనవాయితీ. అయితే కోట్లాది మంది భక్తులను అదుపు చేయడం పోలీసులకు శక్తికిమించిన పనిగా చెప్పాలి. నదిలో స్నానమాచరించే సమయంలో తొక్కిసలాటకు వీలుండడంతో అక్కడ భ ద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడం కూడా ఇబ్బందికరమే. అయితే కృత్రిమ మేధ ద్వారా క్రౌడ్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ అమలుతో ఇక్కడ తొక్కిసలాటకు చెక్‌పడింది. దీనిని తెలంగాణలోనూ అమలు చేస్తుండడం విశేషం.

### సవరణ

మంగళవారం (17 సెప్టెంబరు) సంచికలో కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌పై ప్రచురించిన వార్తలో సాంకేతిక వైఫల్యం కారణంగా బాధితురాలి ఫొటో పొరపాటున ప్రచురితమైనందుకు చింతిస్తున్నాం. - ఎడిటర్

వార్త


మనం ఇతరుల కోసం ఏం చేస్తామో, అది మన శక్తికి నిదర్శనం. మనం ఇతరుల కోసం ఏ బాధల్ని అనుభవిస్తున్నామో అది మన ప్రేమకు నిదర్శనం.

-బిబిఎస్, డబ్ల్యు కాట్

# తుపాకుల మోత నడుమ ఎన్నికలు!

నిత్యం పోలీసుల గస్తీ, గాలింపు బృందాలు, చొరబాట్లు, ఉగ్రదాడులతో అతలాకుతలం అవుతున్న జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. 370వ అధికరణం రద్దుచేసి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత అనేక మంది వేర్పాటు వాదుల అరెస్టులు ఆపై ఉగ్రవాదుల ఏరివేతతో నిత్యం వార్తల్లో నిలుస్తున్న జమ్ముకాశ్మీర్‌లో ఎట్టకేలకు మూడు విడతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. జమ్ము ప్రాంతంలో పట్టుకోసం ప్రయత్నిస్తున్న ఎన్డీయేలోని కీలక పార్టీ బిజెపి ఈసారి సైతం మొత్తం అన్ని సీట్లకు పోటీచేస్తోంది. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేస్తామని, జనజీవన స్రవంతిలోకి జమ్ముకాశ్మీర్ ప్రజలు రావాలని, అభివృద్ధిలో సుందర నగరంగా కాశ్మీర్‌ను తీర్చిదిద్దుతామని చెపుతున్న బిజెపి అన్ని స్థానాలకు తన అభ్యర్థులను నిలబెట్టింది. అయితే అటు ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మరోపక్క కాల్పులమోత కూడా అదేస్థాయిలో ఉంది. దశాబ్దాల తరబడి జమ్ముకాశ్మీర్‌ను పాలించిన ఫరూక్ అబ్దుల్లా కుటుంబం ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీతో పొత్తుపెట్టుకుని పోటీ చేస్తోంది. అబ్దుల్లా కుటుంబం పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ పార్టీతో పొత్తులతో రంగంలోకి దిగుతోంది. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి పిడిపి అధినేత్రి మహబూబా ముఫ్తీ మాత్రం ఒంటరిగానే పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కోణాల నుంచి చూస్తే రాజకీయంగా సంచలనాలు కూడా నమోదవుతున్నాయి. సుదీర్ఘకాలం తర్వాత ఇప్పుడు జమ్ముకాశ్మీర్‌లో జరిగే ఎన్నికలపై పొరుగు దేశాల ఆసక్తి కూడా పెరిగింది. ఆక్రమిత కాశ్మీర్ భూభాగం నుంచి నిత్యం చొరబాట్లు కూడా పెరిగాయి. వాస్తవాధీన రేఖ వెంబడి రాజజౌరి, పూంఛ్, అనంత్‌నాగ్ వంటి ప్రాంతాల్లో ఇప్పటికీ ఉగ్రమూకలు మాటువేసి కాల్పులు జరుపుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఈ అరాచకం మరింత పెరిగింది. ఈ ఎన్నికలు ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వానికి ఒక విధంగా సవాల్ అనే చెప్పాలి. మొదటి విడత ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉగ్రవాదుల అరాచకాలను కట్టడిచేయడమే ఇప్పుడు అక్కడ మోహరించిన భద్రతా దళాలకు పెద్ద సమస్య. అనునిత్యం ఎక్కడో ఒకచోట తుపాకుల మోత మోగుతోంది. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగిం చుకునేందుకు పెద్ద సంఖ్యలోనే ఓటర్లు తరలిరావడంతో ఎన్నికలు నిర్వహించవచ్చని కేంద్రం దృఢ నిర్ణయానికి వచ్చింది. దీనికితోడు సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా ఉండటంతో ఇప్పుడు శివారు రాష్ట్రంలో ఎన్నికలు అని వార్యం అయ్యాయి. ప్రధానిమోడీ అయితే తొలివిడత నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఆప్రాంతానికి వెళ్లారు. ఎక్కడైతే ఉగ్రవాదుల ప్రభావం ఎక్కువ ఉందని భావిస్తు న్నారో ఆప్రాంతంలోనే మోడీ ఎన్నికల ర్యాలీలు నిర్వ హించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా జమ్ము కాశ్మీర్‌పైనే ఎక్కువ దృష్టిపెట్టారు. కాశ్మీరీ పండిట్ ఓటు బ్యాంకుపై ఎక్కువ ఫోకస్ పెంచడంతో పాటు ముస్లిం మైనార్టీ వర్గాల ఓట్లను కూడా కొల్లగొట్టాలని అందుకు అనుగుణంగానే సంక్షేమ హామీలు కుమ్మరించింది. అటు కాంగ్రెస్ పార్టీ కూడా ఇందుకు తక్కువేమీ తినలేదు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇస్తామని, 370 అధికరణం రద్దును తొలగించి అధికరణం ప్రత్యేక హక్కులు పున రుద్ధరిస్తామని హామీలిచ్చింది. ఆచరణకు అసాధ్యం అయి నా సుసాధ్యం చేసేస్తామంటూ ఈ రాజకీయ పార్టీలు హామీలు మాత్రం కుమ్మరిస్తున్నాయి. అసలు ఎన్నికలే వద్దని బాయ్‌కాట్ చేయాలని మరోపక్క ఉగ్రవాద గ్రూపులు స్థానికులనే మిలిటెంట్లుగా మార్చి అరాచకం సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అక్కడ జరుగుతున్న ఎన్నికలపైనే అందరి దృష్టిపడింది. ప్రపంచ దేశాలుసైతం జమ్ముకాశ్మీర్ ఎన్నికలపై ఎక్కువ ఫోకస్ పెంచాయంటే అక్కడ జనజీవనం సజావుగా లేదన్నది నిర్వివాదాంశం. భారతీయ జనతాపార్టీ మాత్రం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు స్వేచ్ఛాజీవన వాతావరణం కల్పిస్తా మని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన పెంచుతామని, ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేస్తామని ఓటుబ్యాంకును తనవైపునకు మార్చుకునే ఎత్తుగడలు భారీగానే వేస్తోంది. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఏర్పాటుకావడం ద్వారా ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించినట్ల వుతుందని, జమ్ముకాశ్మీర్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని ఓటర్లకు గాలం వేస్తోంది. జమ్ముప్రాంతం ఎలా ఉన్నా బాంబులు, కాల్పులమోతతో దద్దరిల్లుతున్న కాశ్మీర్‌లోని 47 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం అంటే కత్తిమీద సాములాంటిదే. వేర్పాటువాదం వేళ్లూనుకున్న ప్రాంతంలో సమైక్య వాదం తో ముందుకు వెళుతున్న ఎన్డీయేకు ఈ ప్రాంత ప్రజలు పట్టం కడతారా లేదా అన్న సందేహాలను పక్కనపెడితే యువత ఇప్పుడు ఉద్యోగాల కోసం అర్రులు చాచి ఉన్నారు. వారిని ఉగ్రవాదం వైపు మళ్లకుండా చూసుకుంటే ఎన్డీయేకు అదే పెద్దఓటు బ్యాంకు అవుతుంది. 370వ అధికరణం రద్దు తర్వాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికలు కావడంతో ఇప్పుడు నిష్పాక్షికంగా, సజావుగా శాంతియుత వాతావరణంలో పూర్తయితే ఇకపై శివారు రాష్ట్రంలో దేశంలో ఉన్న అన్ని చట్టాలను అమలుచేసే రాష్ట్రంగా మారుతుంది. అయితే ఎంతవరకూ పాలకులు సఫలీకృతులవుతారన్నది ఎన్నికలనంతరం వచ్చే సీట్ల సంఖ్యాబలం మాత్రమే రుజువు చేస్తుందని నిర్ద్వందంగా చెప్పగలం.

మాటలతో కూడిన హృదయం లేని ప్రార్థన కంటే, మాటలు లేకుండా హృదయంతో చేసే ప్రార్థన గొప్పది.



మహాత్మాగాంధీ

నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికి, ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం.



ఎమర్సన్

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

**ప్రపంచంలో కోట్లాదిమంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారని (కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారని, దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టూ కాపలా కాసే పరిస్థితి ఉంటుందని, తలంటుకోవడానికి నీరుసరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తలషేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగావాడ టం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి.**



రామ కిష్టయ్య సంగన భట్ల

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారం. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమోనీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు, ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమి మీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసుకోవడానికి, దానిని వృధా చేయకుండా అవగాహన కల్పించడానికి ఉద్దేశించి ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం. ప్రతి సంవత్సరం సెప్టెంబరు 18న నిర్వహించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నీటి వనరులను పరిరక్షించడంలో ప్రజలకు అవగాహన పెంపొందించడం ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం జరుపబడుతుంది. 2003లో అమెరికా క్లీన్ వాటర్ ఫౌండేషన్ (ఎసిడబ్ల్యుఎఫ్) ప్రపంచ విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. దేశాలలోని నీటి వనరులను పునరుద్ధరించడానికి, రక్షించడానికి 1972, అక్టోబరు 18న యునైటెడ్ స్టేట్స్ దేశంలో ప్రవేశపెట్టిన పరిశుభ్ర నీటిచట్టం వార్షికోత్సవానికి గుర్తుగా ఒక నెలరోజుల ముందుగా సెప్టెంబరు 18న దినోత్సవం జరపాలని నిర్ణయించారు. భారత్‌లోసింధు నాగరికత, ఈజిప్టులో నైలునది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించుకోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారుతలిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృధా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో ఉంటుంది. ఘన రూపం అంటే మంచుగడ్డల రూపంలోనూ, ద్రవ రూపం సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి. వాయు రూపంలో భూమండలంపై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. కొత్త కొత్త సమ్మేళన పదార్థాములతోను, విషపూరిత రసాయన పదార్థాలతోను నీరు కలుషి




తమౌతున్నది. అలా కలుషితమైన జలం, జలచక్రం ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థాలను, అనగా రసాయన పదార్థాలను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించగానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినప్పుడు రంగులలో వర్షం కురవడం, ఆమ్ల వర్షాలు కురవడం సర్వ సాధారణం. దాంతో ప్రకృతికి అపార నష్టం జరుగుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి. ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త ద్రావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటి కోసం మైళ్లకు మైళ్ల నడిచిపోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీళ్ల దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతోమంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహుదూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి తాగునీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనేఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99 శాతం ఉన్నది ఉప్పునీరే. ఇది 97 శాతం సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి పనికొచ్చేనీరు ఒకశాతం మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86 శాతం, నదుల్లో 0.02 శాతంఉండగా, మిగిలినవి భూగర్భజలాలు. ప్రపంచవ్యాప్తంగా తాగడానికి ఉపయోగపడే నీరు 0.3 శాతం మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ, జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా, నీటిని వృధా చేస్తున్నాం. నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాదిమంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారని (కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారని, దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టూ కాపలా కాసే పరిస్థితి ఉంటుందని, తలంటు కోవడానికి నీరుసరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తలషేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలాఉంటుందో అంచనా వేయవచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగావాడ టం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి. ●

# ఆర్థిక పతనావస్థలో పాలస్తీనా?

డి.జె. మోహనరావు

ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో జరిగిన తీవ్ర ఆర్థిక విధ్వంసాన్ని ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి నివేదిక వివరించింది. ఆర్థిక పతనం, పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక ఒత్తిడి అంతర్జాతీయ జోక్యాల గురించి తెలిపింది. 7 అక్టోబరు 2023 హమాస్ దాడుల అనంతరం గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్య చేపట్టింది. గతంలో జరిగిన అన్ని సైనిక ఘర్షణల ప్రభావాల కంటే ఈ ఆర్థిక విధ్వంసం అధిగమించింది. గాజా ఆర్థిక కార్యకలాపాలలో గణనీయమైన క్షీణతను చవిచూస్తోంది. 2024 ప్రారంభంలో గాజా వ్యవసాయ రంగం 80శాతం నఉండి 96 శాతం వరకు క్షీణించింది. నీటిపారుదల వ్యవస్థలు, పశుసంపద, పంట పొలాలు, తోటలు, వ్యవసాయ యంత్రాలు, ఆహార నిల్వ సౌకర్యాలతోసహా ఈ ప్రాంత ఆహారఉత్పత్తి సామర్థ్యాన్ని కుంగదీసింది. ఇప్పటికే ఉన్న అధిక స్థాయి ఆహార అభద్రతను ఇది మరింత దిగజార్చింది. ఈవిధ్వంసం ప్రైవేట్ రంగాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీసింది. గాజా ఆర్థిక వ్యవస్థకు కీలకమైన 82 శాతం వ్యాపారాలు దెబ్బతిన్నాయి. 2023 త్రైమాసికంలో 695.9గా ఉన్న జిడిపి 2024 వచ్చేసరికి 92.2కి పడిపోయింది. చివరి త్రైమాసికంలో జిడిపి 81శాతం క్షీణించింది. సంవత్సరం మొత్తానికి 22 శాతం జిడిపి తగ్గింది. 2024 మధ్య నాటికి గాజా ఆర్థికవ్యవస్థ 2022 స్థాయిలో ఆరవ వంతు కంటే తక్కువకు తగ్గిపోయింది. విధ్వంసం వెస్ట్‌బ్యాంక్, తూర్పు జెరూసెలం వరకు విస్తరించింది. వెస్ట్ బ్యాంక్ భయంకరమైన ఆర్థిక క్షీణతను ఎదుర్కొంటోంది. ఇజ్రాయెల్ తన ఆక్రమిత ప్రాంతాలను విస్తరించింది. భూకబ్జాలు, పాలస్తీనా నిర్మాణాల కూల్చివేత, స్థిరనివాసులపై హింస పెరగడం వంటి అంశాలను ఈ నివేదిక నొక్కిచెప్పింది. తూర్పు జెరూసలేం పాత నగరంలో దాదాపు 80 శాతం వ్యాపారాలు పాక్షికంగా లేదా పూర్తిగా కార్యకలాపాలు నిలిపివేశాయి. 2023 మొదటి మూడు త్రైమాసికాలలో వెస్ట్‌బ్యాంక్ జిడిపిలో నాలుగుశాతం వృద్ధి నమోదు చేయగా, నాల్గవ త్రైమాసికం వచ్చేసరికి 19శాతం తగ్గి మొత్తం వార్షిక జిడిపి 1.9శాతం క్షీణించింది. పేదరికం, నిరుద్యోగం గాజా-వెస్ట్ బ్యాంక్‌ను తాకింది. ఈసంఘర్షణ గణనీయమైన ఉద్యోగ నష్టాలకు దారితీసింది. పాలస్తీనా కుటుంబాల ఆర్థిక స్థితి తీవ్రంగా దెబ్బతీసింది. సామాజిక కష్టాలను మరింత తీవ్రతరం చేసింది. జనవరి 2024 నాటికి గాజాలో సుమారు 2,01,000 ఉద్యోగాలు పోయాయి. నిరుద్యోగిత రేటు 12.9శాతం నుండి 32 శాతానికి పెరిగింది. ఈ ఉద్యోగ నష్టాల ఫలితంగా రోజువారి కార్మిక ఆదాయ నష్టం 25.5 మిలియన్ల అమెరికన్ డాలర్లుగా ఉంది. 2022 నాటికి పాలస్తీనియన్ జనాభాలో 1.84మిలియన్ల మంది ఆహార అభద్రతలో ఉన్నారు. అక్టోబర్ 2023కి ముందు గాజా జనాభాలో 80శాతం మంది అంతర్జాతీయ సహాయంపై ఆధారపడి ఉన్నారు. ప్రస్తుతం పేదరికం గాజామొత్తం జనాభాను ప్రభావితంచేస్తుంది. పేదరికం వెస్ట్ బ్యాంక్‌లో వేగంగా పెరుగుతోంది. వెస్ట్‌బ్యాంక్‌లో 3,06,000 ఉద్యోగాలు కోల్పోయాయి. వెస్ట్ బ్యాంక్‌లో 2023లో 14శాతంగా ఉన్న నిరుద్యోగం 2024నాటికి 35.1 శాతానికి పెరిగింది. పాలస్తీనా ప్రభుత్వ ఆర్థిక సామర్థ్యం నెమ్మదించిన జిడిపి కారణంగా క్షీణించింది. 2023లో అంతర్జాతీయ దాతలమద్దతు జిడిపిలో కేవలం రెండు శాతానికి సమానమైన 358 మిలియన్ల డాలర్ల కనిష్టస్థాయికి పడిపోయింది. ఈ మొత్తం 2023లో పాలస్తీనా జిడిపిలో 8.1 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది గణనీయమైన బడ్జెట్ లోటుకు దారితీసింది. ఈ ఆర్థిక సవాళ్లు ఉద్యోగుల జీతాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి కీలకమైన ప్రజాసేవలను నిర్వహించడానికి ఆటంకం కలిగించాయి. ఈపరిస్థితి అప్పుల పెరుగుదలకు కారణమైంది. పేదలకు సామాజిక ఆర్థిక బదలీలు తగ్గాయి. నవంబర్ 2021 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు పాక్షికజీతాలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఆర్థికపతనాన్ని ఆపడానికి, మానవతా సంక్షోభాన్ని పరిష్కరించడానికి శాశ్వత శాంతిఅభివృద్ధికి పునాది వేయడానికి అంతర్జాతీయ సమాజ జోక్యంఅవసరం. ఆక్రమిత పాలస్తీనా భూభాగంకోసం సమగ్ర పునరుద్ధరణ ప్రణాళికను పరిగణనలోకి తీసుకోవాలి. అంతర్జాతీయ సహాయం మద్దతును పెంచడం, నిలిపివేసిన ఆదాయాల విడుదల, గాజాపై దిగ్బంధనాన్ని ఎత్తివేయడం వంటి తక్షణచర్యలు అవసరం. ●

# ప్రజావాక్కు



## నదుల అనుసంధానమే మేలు

**వానాకాలంలో** నదులలో నీటి ప్రవాహం ఎక్కువైతే వాటిని సముద్రంలోకి వదిలి వేయడం, వేసవికాలంలో నీటి కరవు ప్రతీ సంవత్సరంలో అందరికీ అనుభవమే. దేశంలోని నదులన్నీ అనుసంధానం చేస్తే వేసవిలో నీటి ఎద్దడిని లేకుండా చేయవచ్చని, పొలాలకు నీటిని అన్ని కాలాలకు సరఫరా చేయవచ్చని ఆనాటి కేంద్రమంత్రి ప్రముఖ సివిల్ ఇంజినీర్ కె.ఎల్ రావు ఒక ప్లాన్ తయారు చేసి అప్పటి ప్రధానికి నివేదించారు. దీని మొత్తం ఖర్చు కేవలం కొన్ని వేల కోట్ల రూపాయలు మాత్రమే. ఏ కారణం చేతనో ఈ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు దీనికయ్యే ఖర్చు కోట్లరూపాయలలో ఉంటుంది. ఇప్పుడయినా నదులమీద ఎత్తయిన ఆనకట్టలు కట్టి చుట్టుపక్కల గ్రామాలకు ముంపు లేకుండా చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గతంలో గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేశారు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## భృతికన్నా ఉపాధి మిన్న

**ఉపాధి** అవకాశాలను మెరుగుపరచడం ద్వారా నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలి. ఐ.టి రంగాన్ని అభివృద్ధి చేయడంతోపాటు, వివిధ రకాలైన కొత్త పరిశ్రమలను నెలకొల్పటం ద్వారాయువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లవుతుంది. మనదేశంలో నేడు లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉపాధి లేక అవస్థలు పడుతున్నారు. వీరికి నెలవారీ నిరుద్యోగ భృతి ఇవ్వచూపుతున్నారు. భృతి కన్నా వీరి జీవన స్థితిగతులు మారాలంటే ఉపాధి అవకాశాల కల్పనే శరణ్యం. ఈసత్యాన్ని మనపాలకులు గ్రహిస్తే యువత బతుకులు మారతాయనడంలో సందేహం లేదు.

-టి. తులసీమోహన్, గుంటూరుజిల్లా

## రాష్ట్ర అభివృద్ధి చేపట్టాలి

**ఆంధ్రప్రదేశ్** నూతన ప్రభుత్వ హయాంలో ఎక్కువ అభివృద్ధి సాధించాలి. ఆంధ్రప్రదేశ్‌లో పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలకు పరిష్కారంలభించాలి. యువతకు మెండుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. బాగా ధ్వంసమైన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావారణాన్ని నెలకొల్పవలసిన అవసరం ఉంది. అభివృద్ధి మరింత ఎక్కువ జరగాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## నిబంధనలకు దూరంగా సెల్లార్లు

**నగరాలు,** పట్టణాలలోని వాణిజ్య సముదాయాలు, కార్పొరేట్ వైద్యశాలలు, బహుళ అంతస్తుల భవనాల్లో నిర్మిస్తున్న సెల్లార్లు నిబంధనలకు దూరంగా ఉంటున్నాయి. కేవలం పార్కింగ్ కోసం మాత్రమే వీటిని ఉపయోగించుకోవాల్సి ఉండగా సెల్లార్లలో నిర్మాణాలు చేపట్టి ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు. కొన్ని సెల్లార్లలోదుకాణాలు, స్టోర్‌రూములు, మెడికల్ ల్యాబ్‌లు, క్యాంటీన్లు నిర్వహిస్తున్నారు. సెంట్రల్ ఢిల్లీలోని ఓ సెల్లార్‌లో నిర్వహిస్తున్న సివిల్‌సర్వీస్ కోచింగ్ సెంటర్ గ్రంథాలయంలోకి వర్షపు నీరు చేరి ముగ్గురు విద్యార్థులు దుర్మరణం పాలవడం కలకలం రేపుతోంది. కార్పొరేట్ అధికారులు ఢిల్లీ ఘటనతోనైనా కళ్లు తెరిచి యజమానులు సెల్లార్ నిబంధనలను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

ఏకధాటిగా పడిన వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు వంకలు డ్యామ్‌లు నిండి అలుగులు పారుతున్నాయి. మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. దీంతో సంబంధిత అధికారులు అప్రమత్తతో ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి. మారుమూల ప్రాంతాలలో వాగుల ఉధృత ప్రవహాన్ని గమనిస్తూ వచ్చిపోయే వారు జాగ్రత్తగా ఉండాలి. వారికి ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించేవిధంగా చూడాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈవర్షాలకుప్రమాదాలు జరగకుండాతగుజాగ్రత్తలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

## రోడ్లపై గుంతలను పూడ్చాలి

**గ్రామాల్లో,** పట్టణాల్లో ఎక్కడ చూసినా రహదారులు గుంతల మయంగా ఉంటున్నాయి. గుంతలను పూడ్చేందుకు చాలా గ్రామాల్లో, పట్టణాల్లో తగిన చర్యలు తీసుకోవడం లేదు. గుంతల మయమైన రోడ్లపై వాహనాలను డ్రైవింగ్ చేయడం అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. వాహనాల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. రాత్రిపూట వాహనాలను నడిపించడంతో గుంతలు కన్పించక యాక్సిడెంట్లు జరిగిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా రహదారులపై గుంతలను పూడ్చేలా చర్యలు తీసుకోవాలి. ఎటువంటి చర్యలు తీసుకున్నా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేవిధంగా ఉండాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

# యువతకు జీవనైపుణ్యాల జాడ ఎక్కడ?

మల్లాడి శ్రీనగేష్

జీవన నైపుణ్యాలు అందరి జీవితాలలో ఒక మార్పును తిరుగులేని స్థిరత్వాన్ని సమకూర్చి ఓ అంతర్గత తత్వానికి జవసత్వాలనందించే ఓ ప్రక్రియ అని చెప్పక తప్పదు. యువతలో ప్రత్యేకించి కౌమార దశలో ఉన్న వారికి జీవిత సత్యాలను బేరీజువేసుకునే మెలకువలను నిగూఢమైన నైపుణ్యాలను జీవన నైపుణ్యాల అభ్యసన అందిస్తుంది. ఈనైపుణ్యాలను అలవరచుకొని ప్రయాణంసాగిస్తే సులభంగా చిక్కుల్లేని మొక్కవోని దీక్షతో వారిభవిష్యత్తును నిర్మించుకోవడంలో సఫలీకృతమవుతారనేది సత్యం. జీవన నైపుణ్యాలు రోజూ అభ్యసించే పాఠ్యాంశాలలో పొందుపరచకపోయినా జీవన గమనంలో యువతకు తమ జీవితాలను మలచుకొనేలా తల్లిదండ్రులు, పెద్దలు, ఉపాధ్యాయులు, సమాజం ఓ కీలకమైన పాత్రను పోషించాలి. మారుతున్న కాలంలో విలువలు, వికాసం కనుమరుగైపోతున్న ఈ తరుణంలో విభిన్న పోకడలతో యువత ఏది ఆచరణయోగ్యం, ఏది అయోగ్యం అనే మీమాంసలో ఉన్నారు. చదువే పరమావధి, కొలువే మా అవధియనే ఆతృతలో యువత కొట్టుమిట్టాడుతున్నారు. ఈ దశకు చేరుకొనే నాటికి అనగా కనీసం ఏడవ తరగతి వయసు, కనీసం 12వ యేటా నుండి పిల్లలకు జీవన నైపుణ్యాలను అలవరచుకొనేలా తల్లిదండ్రులు, పాఠశాలలు తమవంతు కృషి సాగించాలి. ఎందుకనగా మానసిక స్థైర్యాన్ని అందించి ఒక స్థిరమైన విలువలతో కూడిన జీవితాన్ని, పిల్లలు సాధించాల్సిన, చేరాల్సిన గమ్యాన్ని ఎన్ని అవరోధాలున్నా, అవగాహన లేకున్నా తాను తలచిన జీవన ఫలాలు అందించేలా అక్కున చేర్చుకునే ఒక నిజమైన నేస్తం జీవన నైపుణ్య శిక్షణ. ఈ జీవన నైపుణ్యాలను సహజమైన రీతిలో కుటుంబం, సమాజం తమ పిల్లలకు ముఖ్యంగా యువతకు అందించాల్సిన అవవ్యకత చాలా కనపడుతోంది. పిల్లలను ప్రేమతో పెంచడం వారికి కావలసిన అన్ని వసతులు, అవకాశాలు అందుబాటులో ఉంచడం తప్పనిసరైతే వారికి కావలసిన, సమాజంలో అనుకోని పరిస్థితుల్లో ఎదురయ్యే సమస్యలను దృఢంగాఎదుర్కొనే నైపుణ్యాలను, నేర్పరితనాన్ని అందించడం అవశ్యమని తల్లిదండ్రులు గుర్తించాలి. పిల్లలు ముఖ్యంగా కౌమార దశకు చేరుకున్న వారికి వయసు బట్టి తరగతి వారీస్థాయి కరికులం ఉన్నట్లు వయసువారీ జీవన నైపుణ్యాలను పిల్లల జీవన శైలిలో చొప్పించడం తప్పనిసరి. చదువుతో బాటు కౌమార లేదా యువ దశలో ప్రవేశించిన పిల్లలు సహజంగా కుటుంబం, సమాజం నుండి అలవరచుకోవలసిన విషయాలు అనేకం. దీనికి యువత కుటుంబ సభ్యులతో ఎక్కువ గడపడం, కుటుంబ కార్యకలాపాలలో భాగస్వామ్యం కావడం, ఉమ్మడి కుటుంబాల నేపథ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించడం, సామాజిక కార్యక్రమాలకు హాజరుకావడం కూడా ఓ బడిలా భావించబడాలి. అందుకు కుటుంబీకులు తగిన వెసులుబాటు పిల్లలకు కల్పించాలి. ఎదుగుతున్న పిల్లలకు ముఖ్యంగా కౌమార దశలో ఉన్నపిల్లలకు సంభవించే శారీరక మానసిక, సామాజిక మార్పులు దృష్ట్యా పిల్లలకు ఆ మార్పులపట్ల, తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలి. ఆడ, మగ, అనే వ్యత్యాసాలు, బిడియాలను పక్కనపెట్టి ప్రతి విషయాన్ని తమ పిల్లలతో స్నేహంతో చర్చించాలి. అనుమానాలను నివృత్తి చేయాలి. దానికి తోడు వారిలో కనబడుతున్న భయాన్ని, భరాన్ని తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా పారద్రోలాలి. తమ పిల్లలు తమకు తాము వారి సామర్థ్యాలను తామే తెలుసుకునేలా చేయడం, సమస్యలు ఎదురైతే సుల



భంగా ఎలా పరిష్కరించుకోవాలి, తమ ఆలోచనలను అభిప్రాయాలను సంకోచించకుండా వ్యక్తీకరించేలా ప్రోత్సహించడం అటువంటి అవకాశాన్ని కల్పించడం, విమర్శనాత్మక విశ్లేషణ, అవగాహన, సృజనాత్మకత వైపు యోచించడం, పరస్పర వ్యక్తిగత సంబంధాలు ఏర్పరుచుకొనేలా ప్రోత్సహించాలి. సంస్కారం, జీవన నైపుణ్యాలు నేర్పని చదువు నిరర్థకమే కదా!మరో కోణంలో ప్రస్తుత పరిస్థితిలో మొబైల్, ఇంటర్నెట్, ఫేస్‌బుక్, ఇనిస్టాగ్రామ్, లింక్డిన్ ఇలా వివిధ మాధ్య మాలు పిల్లల్లో ప్రత్యక్షంగా, మిత్రులతో లేదా బంధువులతో, మరే ఇతరులతో సంభాసించే అవకాశమే కొరవడింది. మార్కుల సాధనా ఒత్తిడిలో, తల్లిదండ్రులు తమ పిల్లలపై తెలి యకుండా పిల్లల కష్టనష్టాలను బేరీజు వేయకుండా నిర్ధా రించే బరువైన భవిష్యత్ ప్రణాళికలు, తమ పిల్లలను ఇతర పిల్లలతో పోల్చడం, తమ పిల్లలకు ఒక రంగంలో ఇష్టం, పరిజ్ఞానం ఉన్నా పోటీప్రపంచానికి అలవికాని దారిలో తమ పిల్లలను ప్రయాణింప చేయడం తద్వారా తల్లిదండ్రులపైనే కాదు, మొత్తం తన జీవితం పైనే విరక్తి కలిగే అనేక విషయాలు, విషాదాలు అనేకం. ఖరీదైన మొబైల్, లాప్‌టాప్, ఇల్లంతా ఇంటర్నెట్, చదువుకోవడానికి కుటుంబ సభ్యులతో సంబంధం లేకుండా ఒక ప్రత్యేకగది, మాట్లాడితే సమ యం పోతుందేమో ఒక్క మార్కు తగ్గిపోతుందేమో అనే ఓ పిచ్చి ఆలోచన ఇవన్నీ ఎన్నో బాల్యాలను కౌమార దశలో ఉన్న ప్రతి వారికి ప్రశ్నార్థకమే. ప్రత్యక్షంగా కన్నా అంతర్జాలం ద్వారా మనం కలిసే, మాట్లాడే శాతమే ఎక్కువని చెప్పకతప్పదు. ఇక ఆరోగ్యం మానసిక పరిస్థితులు ఇవన్నీ మనకు ఒత్తిడిలు, సామాజిక సమస్యలు, తప్పుదారి పట్టించే పరిణామాలు ఇలా ఎన్నెన్నో. యుక్త వయసు మొదలు కొని పైన ఉదహరించిన నైపుణ్యాలతోపాటు ఆడపిల్లలు ప్రత్యేకించి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు అనగా వ్యక్తిగత రక్షణ, ఆరోగ్య పరిరక్షణ, తోటి మగపిల్లలతో మెలుగునప్పుడు అనుసరించాల్సిన వ్యక్తిగత భద్రత, కౌమార దశలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా తీసుకోవలసిన భద్రతాంశాలు, ఆకర్షణలకు లోనుకాకుండా సాధించాల్సిన గమ్యం వైపునడిచేలా వ్యూహాన్ని రచించుకొని తద్వారా తన నైపుణ్యాలను పెంచుకోవడం పెద్దలు చెప్పే జాగ్రత్తలను పెడచెవిన పెట్టకుండా విశ్లేషించి ఆచరించేలా ప్రోత్సహించడం తప్పనిసరి. అంతర్జాలం లేదా సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ భద్రత వైపు పరిజ్ఞా నాన్ని అందించాలి. ఇక నిత్య జీవితంలో సమయపాలన, ఆర్థికసంబంధ విషయాలపై అనగా ఆదాయం, ఖర్చు పూర్తి అవగాహన, ఆడపిల్లల పట్ల గౌరవ భావం, మంచిసంభాషణ, వివేచనతో యోచించడం, ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడకుండా తమకు తాము నిర్ణయాన్ని తీసుకునేలా ప్రయత్నించడంలో తల్లిదండ్రులతో ఇంటి వ్యవ హారాల్లో పాలుపంచుకోవడం, తల్లిదండ్రులు కుటుంబంలో ఇటు పనిభారం, కుటుంబ బాధ్యత, ఆర్థికపరమైన సమన్వయం ఎలా చేస్తున్నారనే సూక్ష్మ విషయాలపై అవగాహన కల్పించడం తప్పనిసరి. ఇలా ఎన్నో విషయాలు ఏవిశ్వవిద్యాలయాలలో లేదా పాఠశాలల్లో కూడా బోధించలేరు. బోధించినా అవగతం చేసుకోవడం చాలా కష్టతరం. అందుకే అన్నారుపెద్దలు కుటుంబమే ఓ కళాశాల, సవాలక్ష సమస్య లకు పరీక్ష ఫలితాల వేదిక మన కుటుంబం అని. అందుకే జీవన నైపుణ్య శిక్షణలో కుటుంబం, సమాజం, ఓ ప్రత్యేక క్షేత్రస్థాయి అనుభవం. ఇవన్నీ ప్రస్తుత కాలంలో చదువుల కోసం ప్రతి నిమిషాన్ని లెక్కించే తరుణంలో కష్టంఅని భావించవచ్చు. కానీ ఇది ప్రతి తల్లిదండ్రులకు, పాఠశాలలో ఉపాధ్యాయులకు, పెద్దలకు సుసాధ్యమే. ఎలా ఈ విషయాలలో కొంత సమయాన్ని తప్పక కేటాయించాలి. ఆ కొద్దిసమయమే పిల్లల భవిష్యత్తును బంగారుమయం చేస్తుంది. ఒత్తిడి లేని విలువల జీవన నైపుణ్యాలనద్దినజీవితాలకు సుస్థిర పునాదిఅవుతుంది. అందుకు తమ గృహంలో ఒక గంట టెలివిజన్ లేదా మొబైల్ పక్కనపెట్టి పిల్లలతో గడపడం, సంభాషించడం, చర్చించడం, బంధువులతో కలిసేలా చేయడం, చదువంటే పుస్తకాలే కాదు కుటుంబం సమాజం ఓశిక్షణాలయమని రుజువుచేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వైద్యుల డిమాండ్లలో 99% ఆమోదం

## ● కోల్‌కతా కమిషనర్ బదలీ ● నగర ఉత్తర డిసిపి, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల బదలీ ● ఆందోళన విరమించనున్న కోల్‌కత్తా ఆర్జీకర్ వైద్యులు



**కోల్‌కత్తా, సెప్టెంబరు 17:** ట్రైనీడాక్టర్ హత్యాచారం కేసులో న్యాయంచేయాలని కోరుతూ నిరవధిక దీక్ష చేస్తున్న వైద్యులతో జరిపిన చర్చల్లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధిక శాతం వారి డిమాండ్లకు ఆమోదం తెలిపారు. వాటిలోభాగంగానే కోల్‌కత్తా కమిషనర్ వినీత్ గోయల్‌ను బదలీచేసారు. ఆయన స్థానంలో మనోజ్‌కుమార్ వర్మను నియమించారు. 1998 బ్యాచ్ అధికారి అయిన వర్మ ఇప్పటివరకూ శాంతిభద్రతల విభాగం అదనపు డైరెక్టర్ జనరల్‌గా పనిచేసారు. అప్పటివరకూ ఆస్థానంలో జావేద్ షమీమ్ ఫనిచేసారు. వాస్తవానికి షమీమ్ కోల్‌కత్తా కమిషనర్ అని భావించారు. కానీ అందుకువిరుద్ధంగా వర్మ నియమితులయ్యారు. వినీత్ గోయల్ 1994 బ్యాచ్ అధికారి 2021 డిసెంబరు నుంచి ఆయన కోల్‌కత్తా పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఆయన బదలీకాగా ప్రస్తుతం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ అదనపు డిజిపిగా నియమితులయ్యారు. కమిషనర్‌తోపాటే మరో నలుగురు పోలీస్ అధికారులను కూడా బదలీలు చేయాలని వైద్యులు డిమాండ్‌చేసారు. ఆర్జీకర్ ఆసుపత్రి కళాశాల పరిధిలోని ఉత్తర డివిజన్ డిసిపి, అభిషేక్ గుప్తాను బదలీచేసి ఆయన స్థానంలో దీపక్ సర్కార్‌ను నియమించారు. ట్రైనీ డాక్టర్ తల్లితండ్రులకు గుప్తా సొమ్ములు ఆఫర్ చేసారన్న ఆరోపణలు చేయడంతో ఆయనపై బదలీ వేటుపడింది. చర్చలకుముందే కమిషనర్ గోయల్ అనేకసార్లు రాజీనామాచేస్తానని చెప్పారని, నిరసనతెలిపే వైద్యులు దుర్గాపూజ ఉన్నందున వేచిఉండాలనికూడా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

కానీ వైద్యులు పట్టుబట్టడంతో ఆమె సోమవారం కోల్‌కత్తా కమిషనర్‌ను బదలీచేస్తామని ప్రకటించారు. డిప్యూటికమిషనర్ నార్త్ డివిజన్, మరో ఇద్దరు ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను కూడా బదలీచేస్తామని వెల్లడించారు. చర్చల అనంతరం ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ 99శాతం వైద్యుల డిమాండ్లు పరిష్కరించామని వారంతా తమ యువసోదరులే నని ఆమె ప్రకటించారు. సిబిఐ కళాశాలప్రిన్సిపల్ సందీప్‌ఘోష్, ఆసుపత్రి పరిధిలోకి వచ్చే తాలా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ అభిజిత్‌మోండల్‌లను అరెస్టుచేసిన తర్వాత వైద్యులు తమ నిరసనను మరింత పెంచారు. వారివల్లనే సాక్ష్యాలు మొత్తం తారుమారు అయ్యాయని వారు ఆరోపించారు. ఈకేసును సవ్యదిశలో దర్యాప్తుచేయలేదని, కోల్‌కత్తాపోలీసులు తమ తప్పులను కవర్‌చేసుకోడానికే ప్రయత్నించారని చెప్పారు. దీనికితోడు సిబిఐకూడా వారినే తప్పుపట్టింది. దీనితో వైద్యులు తమ నిరసనను మరింత ఉధృతం చేసారు. అయితే 39రోజులుగా నిరసనలు చేస్తున్న వైద్యులు చర్చల అనంతరం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించిందని, అయితే ప్రభుత్వం వారిచ్చిన హామీలు అమల యిన తర్వాతనే తమ ఆందోళన ఉపసంహరించుకుంటామనిస్పష్టంచేసారు.



## సిబిఐ నిద్ర పోవడం లేదు కొంత టైం ఇద్దాం..

### వైద్యురాలి హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు వ్యాఖ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా హత్యాచారఘటనపై సుప్రీంకోర్టు మరోసారి విచారణ జరిపింది. కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ నిద్రపోవడంలేదని, నిజాన్ని వెలికితీసేందుకు వారికి కొంత సమయం ఇవ్వాలని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అలాగే బాధితురాలి ఫొటో, పేరును వికిపీడియా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతాను ఆదేశించింది. సుప్రీంకోర్టు గత ఆదేశాల మేరకు ఈ కేసును సంబంధించి స్టేటస్ రిపోర్ట్‌ను సిబిఐ తాజాగా సమర్పించింది. దానిలో పేర్కొన్న విషయాలు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించాయని న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటివరకు గుర్తించిన వివరాలను బయటపెట్టడం వల్ల దర్యాప్తుపై ప్రభావం పడొచ్చని పేర్కొంది. వాస్తవాలను వెలికితీయడం దర్యాప్తు లక్ష్యమని వెల్లడించింది. ప్రిన్సిపల్, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను అరెస్టు చేశారని, దర్యాప్తు పూర్తయ్యే వరకు వేచి చూద్దామని తెలిపింది. ఘటన జరిగిన అయిదు రోజుల తర్వాత సిబిఐకి కేసు అప్పగించడం వల్ల పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, కేసులో పురోగతి పరిమితంగా ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. హత్యాచార ఘటన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళా వైద్యులకు నైట్ షిఫ్ట్ లేకుండా చూసుకోవాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ నోటిఫికేషన్‌ను వెంటనే సవరించుకోవాలని ఆదేశించింది. మహిళలు రాత్రిపూట పనిచేయకూడదని మీరు ఎలా చెప్తారు? వారికి ఈపరిమితులు ఎందుకు? వారు మినహాయింపులు ఏమీ అడగలేదు. ఆ షిఫ్టుల్లో పనిచేయడానికి వారు సిద్ధంగానే ఉన్నారు. వారికి భద్రత కల్పించడమే దీనికి పరిష్కారం. అదే మీ విధి. పలు విభాగాల్లో మహిళలు రాత్రివేళ విధులు నిర్వరిస్తున్నారు అని బెంగాల్ ప్రభుత్వం చర్యను న్యాయస్థానం విమర్శించింది. ఏ రూపంలో కూడా బాధితురాలి వివరాలు బయటకు వెల్లడించకూడదు. ఈ ఘటనలో ఆమెకు సంబంధించిన ఫొటో, ఆమె గుర్తింపు వెల్లడిచేసే ఏ వివరాలనైనా సరే వికిపీడియా వెంటనే తొలగించాలి అని కోర్టు ఆదేశించింది. కొన్ని మీడియా సంస్థలు బాధితురాలి ఫొటో, పేరును ప్రచురించడంపై గత విచారణలోనూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అలాగే ఆర్జీకర్‌లో ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ వచ్చిన ఆరోపణలపై మరో స్టేటస్ రిపోర్టు సమర్పించాలని ప్రస్తుత విచారణ సందర్భంగా సిబిఐని ఆదేశించింది. నిరసన తెలుపుతున్న వైద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని బెంగాల్ ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది.



## మయన్మార్‌లో తుఫాను బీభత్సానికి 226 మంది మృతి!

### మరో 77 మంది గల్లంతు

**నేపిడావ్, సెప్టెంబరు 17:** మయన్మార్ భారీ వర్షాలకు కకావికలమైంది. ఈ క్రమంలోనే యాగీ తుపాను విరుచుకుపడటంతో వరదలు పోటెత్తాయి. పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో దాదాపు 226 మంది మృతి చెందారు. మరో 77 మంది గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడించింది. లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. దాదాపు 6.30 లక్షల మంది ప్రకృతి విపత్తుతో ప్రభావితమయ్యారని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు ఇవేనని పేర్కొంది. ఇప్పటికే అంతర్యుద్ధంతో సతమతవుతున్న మయన్మార్‌లో వరదల ధాటికి.. వేల ఎకరాల్లో పంట నాశనమైంది. రాజధాని నేపిడావ్ ప్రాంతం తీవ్రంగా ప్రభావితమైంది. దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు ఆహారం, తాగునీరు, సరైన ఆశ్రయం లేక అల్లాడుతున్నట్లు ఐక్యరాజ్య సమితి తెలిపింది. రహదారుల వంటి మౌలిక సౌకర్యాలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని పేర్కొంది. ఈ క్రమంలోనే తమ దేశాన్ని ఆదుకోవాలని అక్కడి సైనిక పాలక వర్గం జుంటా విదేశీ సాయాన్ని అభ్యర్థించినట్లు తెలుస్తోంది. వియత్నాం, థాయ్‌లాండ్, లావోస్‌లలోనూ యాగీ తుపాను విధ్వంసం సృష్టించింది. ఒక్క వియత్నాంలోనే 300 మందిని బలి తీసుకుంది.

## ప్రధానికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



మంగళవారం భువనేశ్వర్‌లో పిఎం ఆవాస్ యోజన లబ్ధిదారులు ప్రధాని మోడీకి అభివాదం చేస్తున్న దృశ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రధాని నరేంద్రమోడీ తన 74వ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు, సన్నిహితులు అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపారు. మీ వ్యక్తిత్వం పని బలంతో అసాధారణ నాయకత్వంతో దేశశ్రేయస్సు, ప్రతిష్టను పెంచారని, వినూత్న ప్రయత్నాలతో భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చే మీ కలలు సాకారం కావాలని కోరుకుంటున్నామన్నారు. ఎల్లప్పుడూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మోడీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలని తెలిపారు. అవిశ్రాంతమైన కృషి పట్టుదల దూరదృష్టితో దేశప్రజల జీవితాల్లో పలు మార్పులను తీసుకొచ్చారని, ప్రజాసంక్షేమంపై ధృఢ సంకల్పంతో అసాధ్యమైన ఎన్నింటినో సుసాధ్యంచేసి పేదల సంక్షేమంలో సరికొత్త రికార్డులు సృష్టించారన్నారు. భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చాలనే సంకల్పంలో దేశప్రజలను భాగస్వాములను చేసారని, మీ నాయకత్వంలో దేశప్రతిష్టను అంతరిక్షంవరకూ పెంచి ప్రపంచ వ్యాప్తంగా శాంతి,కరుణ, సానుభూతికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. మీ మార్గదర్శకంలో దేశానికి సేవ చేయడం నా అదృష్టం అని కేంద్ర మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తన శుభాకాంక్ష సందేశాలు చెపుతూ దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అంత్యోదయ అనే మంత్రంతో ప్రతిక్షణాన్ని దేశానికి దేశ ప్రజలకు అంకితంచేసి విజయవంతమైన ప్రధానిగా నిలిచారని అభినందించారు. సేవ, సుపరిపాలన అభివృద్ధితో భారత్‌ను అభివృద్ధి చెందినదేశంగా మార్చాలనే మీలక్ష్యం అసామాన్యమని కొనియాడారు. యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానికి శుభాకాంక్షలు తెలుపుతు ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన రాజకీయ నాయకుడని వన్ ఇండియా బెస్ట్ ఇండియా దర్శనికుడయిన ప్రధానిమోడీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలన్నారు. మీనాయకత్వంలో ప్రజాస్వామ్యం రోజురోజుకూ బలపడుతున్నదని, మీరు ఆరోగ్యంగా దీర్ఘాయుష్షతో ఉండాలని శ్రీరాముడిని ప్రార్థిస్తున్నట్లు ఆదిత్యనాథ్ చెప్పారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధాని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు చెపుతూ మీ బలమైన నాయకత్వం దేశంతో పాటు ప్రపంచం మొత్తంచూసిందని, పేదల సంక్షేమంతోపాటు సమాజంలోని ప్రతివ్యక్తి సంక్షేమంపై శ్రద్ధవహించారని అందుకు మీరు ఎంతో అంకితభావంతో పనిచేసారన్నారు. మీ ధైర్యం, విశ్వాసం అలుపెరుగని మీ కృషి ప్రయత్నాల ఫలితంగా నేడు దేశం కొత్తశిఖరాలను తాకేందుకు వెళుతోందని, మీరు ఆరోగ్యంగా దీర్ఘాయుష్షతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు రాజ్‌నాథ్ అన్నారు. ప్రపంచంలోని ప్రధాన ఆర్థికవ్యవస్థలు క్షీణిస్తున్న సమయంలో దేశానికి ప్రధానిగా పటిష్టమైన నాయకత్వం వహిస్తున్నారని, ధృఢమైన స్థూల ఆర్థిక మూలాధారాలతో భారత్‌ప్రపంచంలోనే అతివేగంగా అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోందని అన్నారు. మీరు ఆయురారోగ్యాలతో దేశాన్ని ఇలాగే ముందుకు నడిపించాలని కోరుకుంటున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వికసిత్‌భారత్‌వైపు దేశాన్ని తీసుకెళ్లడంలో మీనాయకత్వం అందరికీ స్ఫూర్తిదాయకమని మా విదేశాంగవిధానం మీ దార్శనికతను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని విదేశాంగమంత్రి జైశంకర్ అన్నారు. కేంద్ర మంత్రి పియూష్‌గోయాల్; నితిన్‌గడ్కరీ,కింజరాపు రామ్మోహన్‌నాయుడు, సినీనటుడు మాజీ కేంద్ర మంత్రి కొణిదెల చిరంజీవి తదితరులు ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## అతిశి డమ్మీ సిఎం.. ఢిల్లీని దేవుడే కాపాడాలి

### విమర్శలు గుప్పించిన ఆప్ ఎంపి స్వాతిమలివాల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు17:** దేశ రాజధాని ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీపార్టీ నాయకురాలు, మంత్రి ఆతిశి ఎంపికయ్యారు. ఈ మేరకు జరిగిన ఆప్ శాసనసభాపక్ష నేతల సమావేశంలో ఆమె పేరును ఏకగ్రీవంగా ఆమోదించారు. అయితే ఈ నిర్ణయంపై పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అతిశి డమ్మీ సిఎం అంటూ మండిపడ్డారు. ఢిల్లీకి ఇది విచారకరమైన రోజు. ఉగ్రవాది అఫ్జల్ గురును కాపాడేందుకు యత్నించిన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తికి ముఖ్యమంత్రి పగ్గాలు అప్పగించారు. అఫ్జల్ గురుకు ఉరిశిక్ష పడినప్పుడు, అతడిని రక్షించేందుకు అతిశి కుటుంబం సుదీర్ఘకాలం పోరాడింది. అతడు అమాయకుడని, రాజకీయ కుట్రకు బలయ్యాడని చెబుతూ క్షమాభిక్ష ప్రసాదించాలని అప్పటి రాష్ట్రపతికి విజప్తి కూడా చేసింది. ఇప్పుడు అతిశి డమ్మీసిఎం అయినప్పటికీ ఆమె ఎంపిక దేశ భద్రతకు ఆందోళన కలిగించే అంశం. ఇక ఢిల్లీని దేవుడే కాపాడాలి అని స్వాతి తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. అటు భారతీయ జనతా పార్టీ కూడా దీనిపై స్పందించింది. నాయకత్వం మారినంత మాత్రాన ఆమ్ ఆద్మీ పార్టీ ప్రవర్తనలో మార్పు ఉండదు. అవినీతికి ఆ పార్టీ కేంద్ర బిందువు. సిఎం పదవిలో కేజ్రీవాల్ ఉన్నా, అతిశీ ఉన్నా వారి అవినీతి కార్యకలాపాలకు బాధ్యత వహించాల్సిందే. ఈ అంశమే ప్రధానంగా వచ్చే ఎన్నికల్లో ప్రజల తీర్పు ఉంటుంది అని బిజెపి ఢిల్లీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ విమర్శించారు. కాగా స్వాతి మలివాల్ వ్యాఖ్యలపై ఆప్ నేత దిలీప్ పాండే తీవ్రంగా మండిపడ్డారు. ఆమె పార్టీని వీడాలని డిమాండ్ చేశారు. ఆప్ సభ్యురాలిగా ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. కానీ ఇప్పుడు బిజెపికి వంతపాడుతున్నారు. అతిశి ఎంపిక నిర్ణయం ఆమెకు నచ్చకపోతే రాజ్యసభ ఎంపిగా రాజీనామా చేయాలని అని పాండే విమర్శించారు.

## కుట్రలు ఎక్కువ రోజులు దాగవు..

### వరుస రైలు ప్రమాదాలపై హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** దేశంలో వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాల వెనుక ఏదైనా కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. కుట్రలు ఎక్కువ రోజులు దాగి ఉండవని వ్యాఖ్యానించారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్ పరిరక్షణకు ప్రభుత్వం అతి త్వరలోనే కీలక చర్యలు తీసుకొంటుందని వెల్లడించారు. ప్రభుత్వ పనితీరును ఆయన వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వే భద్రతపై ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఈ అంశంపై తాను చర్చించానని అమిత్ షా పేర్కొన్నారు. రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూలకారణాలపై దర్యాప్తు చేస్తాం. కారణం ఏదైనా ప్రభుత్వం వీటిపై దృష్టి పెడుతుంది. ఇది కుట్ర అయితే ఎక్కువ కాలం కొనసాగదు. ఏమైనా లోపాలుఉంటే వాటిని సరి చేస్తాం. ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టు కుని బలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొం టున్నాం. మోడీ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో 38




రైలు ప్రమాదాలు జరిగాయంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను అమిత్‌షా కొట్టి పారేశారు. అవి మొత్తం చిన్న ఘటనలని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో రైల్వే ప్రాజెక్టులను ఆమోద ముద్ర వేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులతో దాదాపు 4.42 కోట్ల మానవ పనిదినాల ఉపాధి లభిస్తుందని కేంద్ర హోం మంత్రి వెల్లడించారు. ఇటీవల కొందరు దుండగులు పట్టాలపై ఎల్‌పిజి సిలిండర్లు, సైకిళ్లు, ఇనుపరాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి రైలు ప్రమాదాలు జరిగేలా దుశ్చర్యలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. గత ఏడాది జూన్ నుంచి ఈ తరహాలో 24 ఘటనలు జరిగాయని భారత రైల్వే కొన్నాళ్ల క్రితం నివేదికలో వెల్లడించింది. అందులో ఆగస్టులో 15, సెప్టెం బరులో 3 ఘటనలను గుర్తించారు. అత్యధి కంగా ఉత్తరప్రదేశ్, తర్వాత పంజాబ్, ఝార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో ఈ కుట్రపూరిత యత్నాలు బయటపడ్డాయి. ఆగస్టులో కాన్పూర్ సమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ 20బోగీలు పట్టాలు తప్పాయి. ట్రాక్‌పై ఉంచిన ఓ వస్తువు కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. అయితే ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంపై అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత కాన్పూర్, రాజస్థాన్ లోని అజ్మీర్‌లోను ఈతరహా ఘటనలు వెలుగు చూశాయి.

## ఆయనకు నైతికత ఉంటే ఆరోపణలు వచ్చినప్పుడే రాజీనామా చేసుండేవారు: రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంపై రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. ఆయనకు నైతికత ఉంటే ఆరోపణలు వచ్చిన రోజునే రాజీనామా చేసి ఉండేవారని విమర్శించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ‘కేజ్రీవాల్‌కు నైతిక విలువలు ఉంటే.. తనపై ఆరోపణలు వచ్చిన రోజే సిఎం పదవికి రాజీనామా చేసి ఉండేవారు. నిజం తేలేవరకు జైల్లోనే ఉండేవారు.

కానీ, ఆయన అలా చేయలేదు. ఇప్పుడు ఆయన ప్రజా న్యాయస్థానాన్నిఎదుర్కోవాల్సి ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం’ అని రాజ్‌నాథ్‌సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. ‘విదేశాలకు వెళ్లిన రాహుల్‌గాంధీ భారత్ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు. బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. అయినప్పటికీ, ప్రజల్లో మాత్రం మోడీ సర్కార్‌పై విశ్వాసం పెరుగుతూనే ఉంది’ అని పేర్కొన్నారు.



## సూపర్‌బగ్స్ సమస్యతో వచ్చే పాతికేళ్లలో నాలుగు కోట్లమంది మరణం

### లాన్సెట్ అధ్యయన నివేదికలో వెల్లడి

**న్యూయార్క్, సెప్టెంబరు 17:** మానవాళిపైనా, జంతువుల్లోను యాంటిబయాటిక్స్ మితిమీరిన వినియోగం, దుర్వినియోగం వల్లనే సూపర్‌బగ్స్ ఉత్పన్నంతో లక్షలాదిమందికి ప్రాణాపాయం ఏర్పడుతున్నట్లు లాన్సెట్ నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. యాంటీ మూక్రోబియల్ ఔషధాలు ఆధునిక ఆరోగ్యసంరక్షణలో కీలక పాత్రపోషిస్తాయి. అయితే వాటినికూడా ఎదుర్కొనేందుకు బ్యాక్టీరియా శిలీంధ్రాలుచేసే ప్రయత్నం ఆందోళన కలిగిస్తోందని వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ టీమ్ లీడర్ మెహసేన్ నాగవి వెల్లడించారు. చిక్సకు అందని సూపర్‌బగ్స్ బారినపడి 2050 నాటికిప్రపంచ వ్యాప్తంగా నాలుగుకోట్లమంది మరణించే ముప్పు ఉందని అంతర్జాతీయ పరిశోధనల్లో తేలినట్లు లాన్సెట్ జర్నల్‌లో వెలుగుచూసింది. 1990 నుంచి 2021 మధ్య ఈ యాంటీమైక్రోబియల్ రెసిస్టెంట్ కారణంగా పదిలక్షలమంది చనిపోయినట్లు తెలిపింది. ఈ సమస్యకుతక్షణం పరిష్కరించకుంటే ఈ సంఖ్య మరింత పెరుగుతుందని అధ్యయనం అందోళన వ్యక్తంచేసింది. బ్యాక్టీరియా, శిలీంద్రాలను చంపేందుకు మనం వాడే యాంటీ బయాటిక్స్‌ను ఎదుర్కొనే క్రమంలో ఇవి యాంటీమైక్రోబియల్ రెసిస్టెంట్ (ఎఎంఆర్)గా రూపాంతరం చెందుతున్నట్లు గుర్తించారు. ఫలితంగా ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం కష్టంగా మారుతోందని, అంతకాకుండా సర్జరీ కేన్సర్ ట్రీట్‌మెంట్స్‌ను క్లిష్టతరంగా మారుస్తుందని తెలిపారు.

## నాకూ సిఎం కావాలని ఉంది

### అజిత్ పవార్ కీలక వ్యాఖ్యలు



**ముంబయి, సెప్టెంబరు 17:** అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర సిద్ధం అవుతోన్న తరుణంలో ఎన్‌సిపి చీఫ్ అజిత్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎం పదవిపై మౌనం వీడారు. తనకు సిఎం కావాలని ఉందంటూ తన ఆసక్తిని బయటపెట్టారు. ప్రతిఒక్కరు తమ నాయకుడిని సిఎంగా చూడాలని అనుకుంటారు. ఎవరైనా సిఎం కావాలని అనుకుంటే వారు మెజారిటీ నంబర్‌కు చేరుకోవాలి. ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేరవు. ప్రతి ఒక్కరు వారు కోరుకున్నది పొందలేరు. అదంతా ఓటర్ల చేతిలో ఉంటుంది. 288 స్థానాలకుగాను 145 సీట్లు దక్కించుకోవాలి అని ఈ డిప్యూటీ సిఎం వ్యాఖ్యలు చేశారు. దగ్డూషేఠ్ హల్వాయ్ గణపతి ఆలయంలో పూజల అనంతరం ఆయన ఈ విధంగా స్పందించారు.

రానున్న ఎన్నికలకు మా కూటమి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో ఎదుర్కొనుందని పవార్ వెల్లడించారు. మా కూటమిని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన తర్వాత అంతా కలిసి చర్చించుకుని తదుపరి సిఎంను ఎంచుకుంటాం అని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏక్‌నాథ్ శిండేను ముఖ్యమంత్రిని చేయాలంటూ శివసేన నేతలు డిమాండ్ చేస్తోన్న తరుణంలో పవార్ స్పందించడం గమనార్హం. దేవేంద్ర ఫడ్నవీస్‌ను మరోసారి సిఎం పీఠంపై కూర్చోబెట్టాలని బిజెపి నేతలు ఆకాంక్షిస్తున్నారు. మరోపక్క ప్రత్యర్థి వర్గం మహావికాస్ అఘాడీలో కూడా సిఎం ఆశావహులు చాలామందే ఉన్నారు. సిఎం అభ్యర్థి ఎవరనేది ప్రకటించకుండానే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లేందుకు ఆ కూటమి సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ నేపథ్యంలోనే మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే మాట్లాడుతూ తనకు ముఖ్యమంత్రి కావాలనే కోరిక లేదన్నారు. కూటమిలో ఎవరిని సిఎం అభ్యర్థిగా నిలబెట్టినా మద్దతు ఇస్తానన్నారు. ఎంవిఎ తన సిఎం అభ్యర్థిని ప్రకటించాల్సిన అవసరం లేదని, ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయనే దాని ఆధారంగా ఎవరనేది నిర్ణయిస్తామని ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్‌పవార్ గతంలో వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.



## యుఎస్ జలాల్లోకి రష్యా సబ్‌మెరైన్

### నిశితంగా గమనిస్తున్నాం: అమెరికా

**వాషింగ్టన్, సెప్టెంబరు 17:** ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో అమెరికా, రష్యాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అగ్రరాజ్య జలాల్లోకి మాస్కో సబ్‌మెరైన్లు ప్రవేశించాయి. అలస్కా తీరంలో బఫర్‌జోన్‌ను దాటి ఇవి ప్రవేశించినట్లు అమెరికా కోస్ట్‌గార్డ్ వెల్లడించింది. వీటి కదలికలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపింది.

రష్యా మిలటరీ వెజిల్ బృందంలో రెండు సబ్‌మెరైన్లు, ఒక ఫ్రిగేట్, ఒక టగ్‌బోట్ ఉన్నట్లు అమెరికా తీరభద్రత దళం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇవి సముద్ర సరిహద్దును దాటి 30 మైళ్ల లోపలికి వచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం అమెరికా ప్రాదేశిక జలాలను పరిధికి వెలుపల ఉన్న యుఎస్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో ఇవి ప్రయాణిస్తున్నట్లు పేర్కొంది. సముద్రంలో మంచు ఫలకాలను తప్పించుకోవడం కోసం రష్యా నేవీబృందం ఈ మార్గంలో ప్రయాణించి ఉంటుందని యుఎస్ కోస్ట్‌గార్డ్ తెలిపింది. అంతర్జాతీయ నిబంధనలకు లోబడే వీటి ప్రయాణం ఉన్నప్పటికీ.. వీటి కదలికలను తాము నిశితంగా గమనిస్తున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది. బేరింగ్ జలసంధి వద్ద అమెరికా సముద్ర సరిహద్దుల్లో కోస్ట్‌గార్డ్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో వీటిని గుర్తించినట్లు తెలిపింది.

## పోలీసు విభాగాల్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం పోలీసు విభాగాల్లో ఘనంగా జరిగింది. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఐజి ఎం.రమేష్ ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎఐజిలు రమణకుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 17వ తేదీ ఎంతో ముఖ్యమైన రోజు అని అన్నారు. ఆపరేషన్ పోలో భాగంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసి, ప్రజా స్వామ్య పాలనకు నాంది పలకడం జరిగిందని ఆయన తెలిపారు. నిఘా విభాగం ప్రధాన కార్యాలయంలో నిఘా విభాగం డిజి శివధర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నిఘా విభాగం అధికారులు పలువురు పాల్గొన్నారు. దీంతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు, అన్ని జిల్లా పోలీసు విభాగాలు, బెటాలియన్ల కార్యాలయాలలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఆయా విభాగాల్లో అక్కడి అధికారులు జాతీయ పతాకాలను ఎగురవేసి వందనం సమర్పించారు.

## 24 వరకు పిజి లాసెట్‌కు దరఖాస్తు గడువు

### 26, 27 తేదీల్లో వెబ్‌ఆప్షన్లకు అవకాశం

### 30న సీట్ల కేటాయింపు.. కన్వీనర్ రమేష్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీ లాసెట్–2024 కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేశారు. కౌన్సెలింగ్‌లో సీటు పొందడం కోసం ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 25న కౌన్సెలింగ్‌కు అర్హులైన అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నట్లు పీజీ లాసెట్–2024 అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. 28న వెబ్ ఆప్షన్ల ఎడిట్ అవకాశం కల్పించారు.. ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీటు పొం దిన అభ్యర్థులు అక్టోబర్ 1 నుంచి 5 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు.

## ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు అమలు చేసాం

### హామీలతోపాటు అనేక కార్యక్రమాలు చేపట్టాం

### తొమ్మిది నెలల్లో కాంగ్రెస్ చేసిందేమిటి?

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న నరేంద్రమోడి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని అమలు చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం 100 రోజుల పాటు రైతులు, యువత, మహిళలతో సహా అన్ని వర్గాల అభ్యున్నతికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు ప్రజాసంక్షేమం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల కోసం రూ.3లక్షల కోట్ల రూపాయలను కేటాయించామని, కనీస మద్దతు ధర కోసం రూ.2లక్షల కోట్లు కేటాయించామన్నారు. ముద్ర రుణపరిమితి పెంచామన్నారు. 75వేల మెడికల్ సీట్లు మంజను చేసామని, మూల ధన వ్యయం కింద మౌలిక సదుపాయా కోసం రూ.11లక్షల 11వేల కోట్లు రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. బంగారం, వెండి, ప్లాటినంపై కస్టమ్స్ చార్జీలను తగ్గింమన్నారు. ఇలా కేంద్రంలోని మోడి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అయింది. మరి తొమ్మిది నెలలో ఆరు గ్యారెంటీలను కూడా ఎందుకు అమలు చేయలేకపోయిందన్ని ప్రశ్నించారు. తొమ్మిది నెలల పాలనలో నెరవేర్చిన హామీలపై సమాధానం చెప్పాలన్నారు. లేనిపక్షంలో ప్రజలు కాంగ్రెస్‌ను క్షమించబోరని అన్నారు.

యువత అభ్యున్నతిలో భాగంగా 4కోట్ల 10 లక్షల మంది యువతకు లాభం చేకూర్చేందుకు 2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీని ప్రకటించామన్నారు. వెయ్యి ఐటిఐలను అప్‌గ్రేడ్ చేసేందుకు 20లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి కల్పించాలని ప్రణాళిక రూపొందించామన్నారు. మౌలిక వసతులు, కనెక్టివిటీ కోసం రూ.3లోల కోట్ల విలువైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాజెక్టులను రూపొదించినట్లు తెలిపారు. 50,600 కోట్ల రూపాయలతో ఎనిమిది నేషనల్ హైస్పీడ్ రోడ్ కారిడార్లను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. న్యాయంపై దృష్టిసారించి మూడు కొత్త క్రిమినల్ చట్టాలను ప్రవేశపెట్టడంతో పాటు పేపర్ లీక్‌లను నివారించేందుకు పబ్లిక్ ఎగ్జామినేషన్ చట్టాలన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## బస్‌భవన్‌లో ప్రజాపాలన దినోత్సవాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** టీజీఎస్ఆర్టీసీ కేంద్ర కార్యాలయం బస్ భవన్‌లో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.రవీందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఫైనాన్స్ అడ్వయిజర్ హెచ్‌వోడిలు తదితరులు పాల్గొన్నారు.

**ఆబ్కారీ భవన్‌లో..**

రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ ప్రధాన కార్యాలయమైన ఆబ్కారీ భవన్‌లో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఎక్సైజ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్, అసిస్టెంట్ కమిషనర్ కిషన్, హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి, ఏఎస్ శ్రీనివాసరావు, ఎక్సైజ్, ఎస్టీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో మంగళవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలిలోనూ ఘనంగా నిర్వహించారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ ప్రజా పాలనకు సంబంధించినటువంటి పునాదులను దాని యొక్క ఒరవడిని ప్రజలందరికీ సమాన అవకాశాలు ఉండాలని, పాలనలో అందరూ భాగస్వామ్యం కావాలని, ప్రజాస్వామ్యం ఫలితాలు, ప్రభుత్వ ఫలితాలు అందరికీ అందాలనే లక్ష్యంతో ప్రజా ప్రాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అధికారులందరూ స్ఫూరిగా తీసుకుంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తోపాటు ఉన్నత విద్యా మండలి ఉద్యోగులు సిబ్బంది, తెలంగాణ పీ రెగ్యులేటరీ కమిటీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సికిందరాబాద్ స్టేషన్‌కు చేరుకున్న వందేభారత్

### జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



వందేభారత్ ట్రైన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు నడుపనున్న వందే భారత్ రైలును సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నాగ్‌పూర్‌లో వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించగా సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోవడంతో లాంఛనంగా ప్రారంభించారు. నాగ్‌పూర్ నుంచి బయలు దేరిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ చంద్రాపూర్, బల్లార్ష మీదుగా రామగుండం చేరుకుంటుంది. ఇక్కడి నుంచి కాజీపేట మీదుగా సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. ఈ రైలు సేవలను ప్రయాణికులు వినియో గించుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. వారి వెంట జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఇతర రైల్వే అధికారులు పాల్గొన్నారు.

సికిందరాబాద్–నాగ్‌పూర్ వందేభారత్ రైలు ఈ నెల 19వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. మంగళవారం మినహా మిగితా ఆరు రోజులు ఈ రైలు అందుబాటులోకి రానుంది. మంగళవారం మినహా మిగితా ఆరు రోజులు ఈ రైలు నడుస్తుంది.

ఈ రైలు ప్రతి ఉదయం ఐదుగంటలకు నాగ్‌పూర్ నుంచి బయలుదేరి సేవాగ్రామ్, చంద్రాపూర్, బలార్షా, రామగుండం, కాజీపేట మీదుగా సికిందరాబాద్‌కు మధ్నాహ్నం 12.15 గంటలకు చేరుకుంటుంది. మధ్నాహ్నం ఒంటిగంటకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి రాత్రి 8.20 గంటలకు నాగ్‌పూర్ చేరుకుంటుంది. మహారాష్ట్ర ...తెలంగాణ మధ్య ఇదే తొలి వందేభారత్ రైలు అంతేకాదు, దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఇదే అతిపెద్ద వందేభారత్ రైలు దీంట్లో 20 కోచ్‌లు ఉంటాయి.

# వాహనం ఆర్సీ గడువు 15 యేళ్లే

### ఇకపై ఐదేళ్లకోసారి రెన్యువల్ చేయాలి

### నిబంధనలు సవరించిన రవాణా శాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** సాధారణంగా ప్రైవేట్ వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ గడువు 15 సంవత్సరాల పాటు ఉంటుంది. ఇది ముగిసిన అనంతరం ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలి. లేదంటే ఆర్టీవో అధికారుల తనిఖీల్లో పట్టుబడినప్పుడు భారీగా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఈమేరకు రవాణా శాఖ నిబంధనలను సవరించింది.


గడువు ముగిసిన తరువాత ఆర్సీ రెన్యువల్ చేసుకోని పక్షంలో సంవత్సరానికి వాహనం ఖరీదులో 10 శాతం వరకు కూడా అదనంగా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండాలంటే గడువు ముగిసే తేదీకి ముందే రెన్యువల్ చేసుకోవడం ఉత్తమం. ఇందుకు ఆన్‌లైన్ ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆర్సీ రెన్యువల్‌కు ఫారం 25, దరఖాస్తు ఫారం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికెట్, ఆర్సీ బుక్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రోడ్‌టాక్స్ చెల్లించిన డాక్యుమెంట్లు, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, పాన్‌కార్డు, చాసిస్, ఇంజిన్ పెన్సిల్ పాయింట్ తదితరాలు అవసరం అవుతాయి. ఆన్‌లైన్‌లో రెన్యువల్ చేసుకోవాలంటే ముందుగా పరివాహన్.జివోవి.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలి. మెను నుంచి ఆన్‌లైన్ సేవలు క్లిక్ చేసి వాహన సంబంధిత సేవలను ఎంచుకోవాలి.

రాష్ట్రాన్ని, సమీప ఆర్టీవోను ఎంచుకుని ప్రొసీడ్‌పై క్లిక్ చేసి సేవలు విభాగంలోకి వెళ్లి డ్రాప్ డౌన్ జాబితా నుంచి ఆర్సి సంబంధిత సేవలను ఎంచుకోవాలి. ఆ తరువాత రిజిస్ట్రేషన్ రెన్యువల్‌ని ఎంచుకుని వాహనం, నంబరు, రిజిస్ట్రేషన్ నంబరు, చాసిస్ నంబర్‌ను ఎంటర్ చేయాలి. దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయడానికి వివరాలను ధృవీకరించు క్లిక్ చేయాలి.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల చర్యలను తిప్పికొట్టాలి

### బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల చర్యలను తిప్పికొట్టాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాలను బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా భారత ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా, ఘనంగా నిర్వహిస్తోందన్నారు. అదేవిధంగా నియంతృత్వ నిజాం నుంచి తెలంగాణ రాష్ట్రానికి విమోచనం లభించిన రోజు అన్నారు. వేలాది మంది ప్రజలు వీరోచిత పోరాటం చేసిన అనేక త్యాగాలు, ఆత్మబలి దానాలతో తెలంగాణాకు స్వాతంత్ర్యం వచ్చింద న్నారు. నిజాం నవాబు పాలన నుంచి విముక్తి కోసం తెలంగాణ ప్రజలు వీరోచిత పోరాటం చేశారన్నారు. నిజాం సైన్యం, రజాకార్లు గ్రామా ల్లోకి వెళ్లి స్త్రీల మీద అత్యాచారాలు, లూటీలు చేసి అరాచకాలకు పాల్పడ్డారన్నారు. ఈ సారి సెప్టెంబరు 17న విశ్వకర్మ జయంతి, వినాయక నిమజ్జన మహోత్సవం, ప్రధాని మోడి జన్మదినం అన్నారు. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు రాజకార్ల వారసత్వంగా ఉన్న మతోన్మాద మజ్లీస్ పార్టీకి కొమ్ము కాస్తున్నా యన్నారు. మజ్లీస్ పార్టీ అడుగులకు మడగులు ఒత్తుతూ దివాళా కోరు రాజకీయాలతో తెలం గాణాకు స్వాతంత్ర్యం



లభించిన సెప్టెంబరు 17న విమోచన దినోత్స వాలను నిర్వహించకుండా తెలంగాణ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు.

# నిరంకుశత్వం నుంచి తెలంగాణకు స్వేచ్ఛ లభించిన రోజే ప్రజాపాలన

### అటవీ శాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు స్వేచ్ఛ లభించలేదనీ నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం చేసిన పోరాటానికి నిదర్శనమే ప్రజాపాలన దినోత్సవమని అటవీ శాఖ పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. మంగళవారం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని అటవీ శాఖ ప్రధాన కార్యాల యంలో ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోబ్రియాల్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణకు స్వేచ్ఛ లభించలేదని గుర్తు చేశారు.

నిరంకుశ పాలన నుంచి యావత్తు తెలంగాణ జాతి చేసిన పోరాటంగా ఈరోజు గుర్తుంటుందన్నారు. ఆనాడు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారనీ, వారి పోరాట ఫలితంగానే రాజరిక పాలన నుంచి విముక్తి పొందామని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుండి మన దేశానికి దిక్సూచిగా నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసీసీఎఫ్ కాంపా సువర్ణ, సిసిఎఫ్‌లు ప్రియాంక వర్ఘీస్, రామలింగం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే తెలంగాణ

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోందడరెడ్డి




జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోందడరెడ్డితదితరులు

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్‌లతో కలిసి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమీషన్ ఛైర్మన్ కోందడరెడ్డి పాల్గొని ముందుగా అమరవీరుల స్థూపం వద్ద అంజలి ఘటించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమీషన్ ఛైర్మన్ కోందడరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన కోదండరెడ్డి పుర ప్రముఖులకు, అధికారులు, అనధికారులకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

త్యాగాల ఫలితమే తెలంగాణ అని, తెలగాణ అంటేనే మిశ్రమ సంస్కృతి ఉన్నదని, ప్రజా పరిపాలన వైపు అడుగులు వేస్తూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజా పాలన ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, స్వాతంత్ర్య సమరయోధులకు జోహార్లు తెలిపారు.

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం మన సొంతం కావడానికి తెలంగాణ గడ్డ మీద ఎంతో మంది త్యాగులు చేశారని, ఆ త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమైం పైనే దృష్టి పెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే మన రాష్ట్ర ఆదర్శంగా నిలుస్తుందని వివరించారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తూ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అంకితభావంతో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాలన యంత్రాంగానికి అభినందనలు తెలిపారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పాటల రూపంలో సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను అలరించాయి. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




ఎం.జె.మార్కెట్ చౌరస్తా వద్ద స్వాగతం పలుకుతున్న ఉత్సవ సమితి ప్రతినిధులు

## సంప్రదాయాలను కాపాడుకోవాలి

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

### దేశసమగ్రత, ఐక్యతకు ప్రతి భారతీయుడు సంకల్పం తీసుకోవాలి:దీపాంకర్ గురూజీస్వామి

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి), సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** భారత దేశ సాంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎంజెమార్కెట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వినాయక శోభ యాత్ర స్వాగత వేధిక నుంచి ఉత్సవసమితి అధ్యక్షులు జి.రాఘువరెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజవర్దన్‌రెడ్డి,కార్యదర్శి రవినూతల శశిధర్,ఉపాధ్యక్షులు మెట్టువైకుంఠంతో కలిసి వారు వినాయక శోభయాత్రకు స్వాగతం పలికారు.అనంతరం గవర్నర్ బండారు దత్తాత్రేయ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.అనంత చతుర్దశితో పాటు విమోచన దినోత్సవం కూడా ఉందని గుర్తు చేశారు.తెలంగాణ విముక్తి కోసం వందలాది మంది కృషి చేశారన్నారు. సమాజంలో మహిళలను గౌరవించాలన్నారు.

దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడికి విమోచన రోజు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.శోభయాత్రకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉజ్జయినికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురు దీపాంకర్ గురూజీ స్వామి మాట్లాడుతూ హిందు శక్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు సంఘటితంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.దేశంలో హిందువులంతా జాతుల మధ్య వైశ్యామ్యాలు ఏర్పాటు చేసుకోకూడదని,ప్రతి హిందువు దీక్ష చేపట్టాలన్నారు. తనక డబ్బు సంపాదన వస్తువులు ఏమి అవసరం లేదని,ప్రతి హిందు తాను హిందువు అనే విషయాన్ని విస్మరించకుండా దీక్ష చేపట్టాలని స్వామిజీ పిలుపు నిచ్చారు.దేశ సమగ్రతకు,ఐక్యతకు ప్రతి భారతీయుడు కృషి చేస్తానంటూ భక్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

మనం భారతీయులం అనే విషయాన్ని మర్చి పోకూడదని సూచించారు.మన దేశం బంగ్లాదేశ్ లాగా మారకడదు అంటే ప్రతి హిందు సంకల్పం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎనికెపాడు బుడమేరు యుటిని ఎత్తుపెంచి నిర్మించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుండి.. కాలువ ద్వారా ఏలూరు వెళ్లే నీల్లు ఒకవైపు.. దాని దిగువ బాగాన బుడమేరు పారుతోందని.. ఈ రెండు విడివిడిగానే వెళ్లాల్సి ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. 1902లోనే బ్రిటిష్ వాళ్ల కట్టిన దానిని ఇప్పటి అవసరాలకి అనుగుణంగా ఎత్తు పెంచాల్సి ఉందాన్నారు. తద్వారా ఏలూరు వెళ్లే నీళ్ల విడిగా, బుడమేరు నీళ్ల అండర్‌గ్రౌండ్‌గా పారాల్సి ఉందన్నారు. ఎనికెపాడు ఎత్తుపెంచకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రిపూట బోట్లెక్కి తిరగడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు నారాయణ. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన బుడమేరు పాత యూటీని తీసేసి, ఎత్తు పెంచి నిర్మించకపోతే రాబోయే రోజుల్లో ముప్పు తప్పదని నారాయణ హెచ్చరించారు. కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల బుడమేరుకి గండ్లు పడి వరద నీరు చేరడంతోనే విజయవాడ జలమయం అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎనికెపాడు బుడమేరు యూటీని ఎత్తుపెంచి నిర్మించాలన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

## అప్పుల పేరిట రాష్ట్రాన్ని అప్రతిష్ట పాలుచేస్తున్న సిఎం

### తెలంగాణ ద్రోహులు నివాళులు అర్పిస్తే

### అమరుల ఆత్మ ఘోషిస్తుంది : మాజీ మంత్రి హరీశ్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్పుల పేరుతో రాష్ట్రాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరును హరీష్‌రావు దుయ్యబట్టారు. మెదక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనాన్ని గత ప్రభుత్వంపై రుద్దుతున్నారన్నారు. అప్పుల లెక్కలపై ముఖ్యమంత్రి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఈ పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అబద్ధాల ప్రభుత్వమని, అబద్ధాల పునాదుల మీద ఏర్పడిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న అప్పు కేవలం 4,26,499 కోట్లు మాత్రమే అని అసెంబ్లీ సాక్షిగా వివరించానని, దానిని 6.85 లక్షల కోట్ల అప్పు అంటూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రికి తగునా అని ప్రశ్నించారు. కేవలం అప్పుల గురించి మాట్లాడుతున్నారని, తొమ్మిదేళ్ల కాలంలో తెలగాణ రాష్ట్రం తలసరి ఆధాయంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పరన్నారు. ముఖ్యమంత్రి తీరు రాష్ట్ర ప్రతిష్టను, గౌరవాన్ని పెంచేవిధంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులపై అవగాహన కల్పించేందుకు లెక్కలు పంపిసు న్నానని, అధికారులతో కలిసి సమీక్షించుకోవాలని, దయచేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చిత్రీకరించవద్దని కోరుతున్నానని అన్నారు.

**మత కలహాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం**

రాష్ట్రంలో పదేళ్ల కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు లోపించాయన్నారు. ముఖ్యమంత్రే హోం మినిస్టర్‌గా ఉన్న రాష్ట్రంలో కనీస భద్రత కరువైందన్నారు. పది నెలల కాలంలో 1900 అత్యాచారాలు, 206 హత్యలు జరిగాయన్నారు. లా అండ్ ఆర్డర్‌ను గాలికి వదిలేసి ప్రతిపక్షాలపై కేసులు, ఎమ్మెల్యేలపై దాడులు చేయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మైనార్టీలకు, మహిళలకు, ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కరువైందని, ఎస్సీ, ఎస్టీ మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యమైన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్లనే మత విద్వేశాలు జరిగాయన్నారు. మెదక్, జైనూర్, వనపర్తి, దౌల్తాబాద్, చందిచర్ల, నిమాబాద్, రేవ్‌పూర్ ప్రాంతాల్లో జరిగిన మత కల్లోలాలపై ఇప్పటికీ సమీక్షించలేదన్నారు.

## తెలంగాణ విలీన సమయంలో బిజెపి లేదు

### గాంధీభవన్‌లో ప్రజాపాలన దినోత్సవాలు

### జాతీయజెండాను ఆవిష్కరించిన పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ విలీన సమయంలో బిజెపి లేదని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ విలీనం గురించి మాట్లాడే హక్కు బిజెపికి లేదన్నారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్‌కు బిజెపికి ఏం సంబంధం అన్నారు. సర్దార్ వల్లబాయ్‌పటేల్ బిజెపి వారి నాయకుడిగా చెప్పుకుంటుందన్నారు. కాంగ్రెస్ వల్లనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, దేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం అయిందన్నారు. 1948 సెప్టెంబరు 17వ తేది నాటి వరకు మన సంస్థానానికి స్వాతంత్ర్యం రాలేదన్నారు. దూరదృష్టితో అప్పటి ప్రధాని నెహ్రూ సర్దార్ వల్లబాయ్‌పటేల్‌ని పంపించి దేశంలో విలీనం చేయించారన్నారు. చరిత్ర తెలుసుకోకుండా అందరూ మాట్లాడుతున్నారన్నారు. స్వతంత్ర్య ఉద్యమంలో బిజెపి పాత్రనే లేదన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం పెడితే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఐటి రంగాన్ని దేశానికి పరిచయం చేసింది రాజీవ్‌గాంధీ అన్నారు. మాజీ మంత్రి కెటిఆర్ సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. కెటిఆర్‌కు పది సంవత్సరాలుగా తెలంగాణ తల్లి గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని గౌరవించాలని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రభుత్వం సచివాలయంలో గుండెల్లో పెడుతుందన్నారు. నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడారు, కానీ ఆ రోజు ఈ జనసంఘ్ కానీ, బిజెపి కానీ ఎక్కడ ఆచూకీ లేవన్నారు.

## నేడే రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఇ పాలసీ ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 17:** తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి అంశంలో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేయబోతున్నది. సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్‌ఎంఈ) కోసం బుధ వారం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీని విడుదల చేయబోతున్నది. ఉదయం 11 గంటలకు ఎంఎస్‌ఎంఈ పాలసీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రిలీజ్ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారాలు,పెట్టుబడుల విస్తరణను మరింత సులభతరం చేసేలా పరిశ్రమల అవసరాలు అభిరుచులకు అనుగుణంగా నూతన పరిశ్రామిక విధానాన్ని రూపొంది స్తామని సిఎం ఇదివరకే పలు సందర్భాలలో ప్రకటించారు.ఆమెరికాలోఉన్న వ్యాపారావకాశాలన్నీ మన రాష్ట్రంలో ఉన్నాయని చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగాలనే సంకల్పంతో నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకురాబోతున్నామని ప్రకటించారు.ఈ క్రమంలో రాష్ట్రంలో ఆరు కొత్త పాలసీలను తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. పారిశ్రామికాభివృద్ధికి ప్రధానంగా ఎంఎస్‌ఎంఈ పాలసీ,ఎగుమతి విధానం,కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీ,రివైజ్డ్ ఈవీ పాలసీ,మెడికల్ టూరిజం పాలసీ,గ్రీన్ ఎనర్జీ పాలసీ అనే ఆరు కొత్త విధానాలను ఖరారు చేయాలని గతంలో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో నేడు ఎంఎస్‌ఎంఈ పాలసీని ప్రభుత్వం ప్రకటించబోతున్నది.

## జాతీయ జెండాలను ఆవిష్కరించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్, చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 17:** అసెంబ్లీ, శాసనమండలి ఆవరణలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ముందుగా గాంధీ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, ఇతర అధికారులు సుధాకర్,ఏనుగు నర్సింహారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యేటా 6 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టిస్తాం

>> రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని, ప్రతి ఏటా సుమారు 6 లక్షల ఎకరాల మేర కొత్త ఆయకట్టును సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.29వేల కోట్లను ఈ రంగానికి కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషికి తోడుగా కేంద్రం నుంచి తగిన సహాయ సహకారాలు అందించాల్సిందిగా మంత్రి కోరారు. దేశంలో మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు పార్లమెంట్‌లో ప్రకటించిందని,అదే తరహాలో నీటిపారుదల ప్రాజెక్టు నిర్మాణానికి కూడా కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధుల రూపంలో సాయం అందడంతో పాటు వివిధ రకాల క్లియరెన్స్‌లను కూడా త్వరిగతిన ఇచ్చేలా చొరవ తీసుకోవాలని కేంద్ర జలశక్తి మంత్రికి విజ్ఞప్తి చేశారు. పలు సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంక్,ఆసియా అభివృద్ధి బ్యాంకు తరఫున సాఫ్ట్ లోన్‌ను మంజూరు చేయాల్సిందిగా ఆ రెండు సంస్థల ప్రతినిధులతో ఈ సదస్సులో చర్చించారు. సాఫ్ట్‌లోన్‌ను మంజూరు చేయాల్సిందిగా ఆ రెండు సంస్థల ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ సదస్సులో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమ్మక్క-సారలమ్మ నీటిపారుదల ప్రాజెక్టులోని కొంత ముంపు భాగం చత్తీస్‌గఢ్ రాష్ట్ర పరిధిలో ఉన్నదని, ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి ఆ రాష్ట్రం నుంచి ఎన్‌ఓసీ అందాల్సి ఉంటుందన్నారు. కేంద్రం నుంచి క్లియరెన్స్‌లు రావడానికి ఈ ఎన్‌ఓసీ తప్పనిసరి అని,అందువల్ల ఈ ప్రక్రియను వేగవంతం చేయాల్సిందిగా ఆ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కేదార్ కశ్యప్‌తో మంత్రి ఉత్తమ్ చర్చించారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సమ్మక్క-సారలమ్మ ప్రాజెక్టును అన్ని రకాల క్లియరెన్స్‌లు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వమూ చొరవ తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్‌తో ఈ విషయంతో పాటు నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి గత అప్పులపై వడ్డీని పూర్తిగా మాఫీ చేయడం లేదా తగ్గించాలని కోరారు. చత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌ఓసి లభించేందుకు కేంద్రం చొరవ తీసుకోవాల్సిందిగా మంత్రి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఇండియా వాటర్ వీక్ ప్రోగ్రామ్‌లో 40 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులతో పాటు మన దేశంలోని 20 రాష్ట్రాలకు చెందిన నీటిపారుదల మంత్రులు,ఎన్జీవో సంస్థల ప్రతినిదులు,నిపుణులు,పాలసీ మేకర్స్ పాల్గొన్నారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి

### విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం, పోచమ్మకుంట మోడల్ గ్రేవీ యార్డు, గ్రేటర్ వరంగల్ పరిధిలోని పార్కు స్థలాల ఆక్రమణ, రీజినల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణ, నాలాల ఆక్రమణలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, వాటి పురోగతి, నిధుల కేటాయింపు, డంపింగ్ యార్డు, కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు, ఓఆర్ఆర్ పనులు కాజిపేట ఆర్‌వోబి, తదితర అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో వెంకటేష్, కూడా పీవో అజిత్‌రెడ్డి, మున్సిపల్, సాగునీటి పారుదల ఆర్‌అండ్‌బి, తదితర శాఖల అధికారులతో ఆయా అభివృద్ధి పనులకు సంబం ధించిన అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రెండో పెద్ద నగరమైన వరంగల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, అందుకే తనను ఈ జిల్లాకు ఇంచార్జిగా బాధ్యతలను అప్పగించారని అన్నారు. అందుకే వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఎడ్యుకేషన్, హెల్త్ అనేవి రెండు కళ్లలాంటివని పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంతో పాటు వరంగల్ నగరాభివృద్ధి తీసుకోవాల్సి న చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించినట్లు పేర్కొన్నారు. నగర అభివృద్ధికి అంత్యంత ప్రాధాన్యత ఇచ్చిన నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులను కూడా విడుదలయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు చుట్టు పక్కల ఉన్న జిల్లాలు ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి వైద్య సేవల కోసం నిరుపేదలు వస్తుంటారని, అలాంటి ఆసుపత్రిలో మందుల కొరత అనేది సహించలేదని అన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో మందుల కొరత రాకుండా చూసుకోవడం, అధికారులు ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విద్య, వైద్యంపై ఎమ్మెల్యేలు తరచుగా పర్యటించాలన్నారు. ఎంజిఎం ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందే విధంగా పర్యవేక్షించాలన్నారు. అధికారుల సమన్వయంతో కృషి చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చునని అన్నారు. ఎంజిఎం ఆసుపత్రిలో ఫిర్యాదలను స్వీకరించి వాటికి సంబంధించిన నివేదికలు అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. పాత్రికేయులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంలో తమ ప్రభుత్వం హామి ఇచ్చినంది, తప్పకుండా ఇంటి స్థలాలను అందిస్తామన్నారు. ఇంటి స్థలాల విషయంలో ఆయా యూనియన్లు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో ఒకసారి సమావేశమై చర్చించాలన్నారు. ఇటీవలనే హైదరాబాదులో పాత్రికేయులకు ఇళ్ల స్థలలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించినట్లు పేర్కొన్నారు. నాలాలపై ఎలాంటి నిర్మాణాలు ఉన్న ఉపేక్షించవద్దని ఎంతటి వారు ఉన్న వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాలాలపై నిరుపేదలు ఉన్నట్లయితే వారికి సరైన చోట నివాసం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రబుత్వ భూమిని ప్రభుత్వమే తీసుకుంటుందని, ఎంత పెద్ద వాళ్ల తీసుకున్న ప్రభుత్వం ఊరుకోదన్నారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు ఏవైనా ఉన్నట్లయితే వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ.. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్‌పై ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ద చూపిస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నగరాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు డంపింగ్ యార్డు సమస్య ప్రస్తావనకు వచ్చిందని ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం జరగాలని అన్నారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం మరిన్ని నిధులను కేటాయించాలని అన్నారు. స్మార్ట్ సిటీ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు.



జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ..నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. వరంగల్‌లో అనేక పురాతన ఆలయాలు నెలవై ఉన్నాయని, వాటి పునరుద్దరణ పనులను పూర్తి చేసినట్లయితే ఆధ్యాత్మిక పర్యాటన కేంద్రంగా వరంగల్ నిలుస్తుందన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ..పార్కు స్థలాలు చాలా చోట్ల కబ్జాలకు గురయ్యాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. విలువైన పార్కు స్థలాల ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు.

**జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

వరంగల్ బస్టాండ్ సమీపంలో గల ఎన్ఎస్ఎం జంక్షన్ వద్ద బల్దియా స్మార్ట్ సిటీ నిధులు రూ. 60లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన జంక్షన్ అభివృద్ధి పనులను రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి రాష్ట్ర రెవిన్యూ సమాచార పౌరసంబంధాల గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు.

## ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రాజీవ్ విగ్రహం పెట్టిన రేవంత్

### తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 17:** ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే తెలంగాణలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని,రాహుల్‌గాంధీని ముద్దపప్పు అని నాడు తిట్టాడు, ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికే రాజీవ్ విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. రాష్ట్రంలో పాలనే లేదు,సెప్టెంబర్ 17ను ప్రజా పాలన అంటున్నారని, ఇకనైనా పరిపాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.సెప్టెంబర్ 17 సందర్భంగా తెలంగాణ భవన్‌లో కెటిఆర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ ఎంతోమంది పోరాటం వల్ల స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నామని, కులాలు, మతాలకు అతీతంగా తెలంగాణ ప్రజలు ఉన్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు మానుకోవాలని,మీకు తెలియదు ఎవరైనా చెప్తే వినవంటూ ఎద్దేవా చేశారు. ఉద్యోగాల కోసం యువత ఎదురు చూస్తున్నారని, రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రైతు భరోసా,పింఛన్ ఎప్పుడిస్తారు, రూ,2500 ఎప్పుడిస్తారని ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని విమర్శించారు. ఒక్క నెలలో 30 హత్యలు జరిగాయని పత్రికలు రాస్తున్నాయని చెప్పారు. హోమ్ మంత్రిని పెట్టి శాంతిభద్రతలు కాపాడాలన్నారు. రాజీవ్‌గాంధీ కంప్యూటర్ కని పెట్టారని రేవంత్‌రెడ్డి చెప్పన్నాడని, కంప్యూటర్ కని పెట్టిన చార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధ పడుతుందన్నారు. ఇచ్చిన 420 హామీలను నెరవేర్చే వరకు మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు పంపిస్తా మన్నారు. అనంతరం తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లికి పూలదండ వేశారు.

**తెలంగాణ తల్లికి కెటిఆర్ పాలాభిషేకం**

సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేయడానికి నిరసనగా తెలంగాణ భవన్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి కెటిఆర్ పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లికి పూలమాల వేసి దండం పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్‌రెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలాకర్,శాసనమండలిలో విపక్షనేత మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్,పల్లా రాజేశ్వర్‌రెడ్డి,మాజీ ఎంపీ కవిత,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లానే కీలకపాత్ర

### 20న మంత్రులతో ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ పనులు పరిశీలన

### ప్రజాపాలన దినోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**నల్లగొండ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లా కీల పాత్ర పోషించిందని రోడ్లు, భవనాల, సినిమా టోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా నుండి భీంరెడ్డి నర్సింహారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, అరుట్ల రామచంద్రారెడ్డి, బద్ధం ఎల్లారెడ్డి, జిట్టా రామచంద్రారెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి, సుశీలాదేవి, సుద్దాల హనుమంత్, బొందుగుల నారాయణరెడ్డి వంటి ఎందరో త్యాగధనులు తెలంగాణలో స్వాతంత్రోద్యమాన్ని ప్రభావితం చేశారని పేర్కొన్నారు. ఉద్యమ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ తీవ్రతరమైందని ఉద్యమ పోరాటంలో చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం అరుట్ల కమలాదేవి కీలక పాత్ర పోషించారని అన్నారు. భూస్వామ్య జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అప్పటి నల్లగొండ జిల్లాలోని గుండ్రంపల్లి, కడవెండి, రావులపెంట, ఏనిమీదిగూడెం ప్రాంతాలు ఉద్యమానికి కేంద్ర బిందువులుగా నిలిచాయని తెలిపారు. గుండ్రంపల్లిలో 26మంది సాయుధ పోరాట వీరులను రజాకార్ల గుండాలు చెప్పి బావిలో పాతిపెట్టిన దురదృష్టకర సంఘటనను చరిత్ర తన గర్భంలో దాచుకుందని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొపెసర్ జయశంకర్, జలగం వెంగళరావు, టీఎస్ సదాలక్ష్మి, మదన్మోహన్, మర్రి చెన్నారెడ్డి ఉద్యమకారులు తొలి దశ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని చెప్పుకొచ్చారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ పేరుతో లక్షలాది ఉద్యమకారులు హైదరాబాదులో కదం తొక్కారని అన్నారు. వంటవార్పు, సాగరహారం, నిరసనలు, ధర్నాలతో తెలంగాణ అట్టడికి పోయిందన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే అన్నారు.

అమరుల త్యాగం వెలకట్టలేనిదని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం జరిపిన మహా ఉద్యమంలో అమరులైన బిడ్డలందరికి నివాళులర్పిస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత కష్టపడి నల్లగొండ జిల్లా రైతులకు అండగా ఉంటానని తెలియజేశారు. ఈనెల 20న నేను, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులను పరిశీలించడానికి వెళ్తున్నామని అన్నారు. పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు ఆకట్టుకున్నాయి.

# హైదరాబాద్‌కు నిమజ్జన శోభ.. ట్యాంక్‌బండ్ చుట్టూరా జాతరలా జనం

### విదేశీయులు కూడా సంబరాల్లో పాల్గొన్న వైనం

**హైదరాబాద్, సెప్టెంబరు 17: ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరం మంగళవారం నాడు గణేష్ నిమజ్జన శోభతో అధ్యాత్మికంగా కళకళలాడింది. 11 రోజుల పాటు సాగిన వినాయక చవితి ఉత్సవాల ముగింపు వేడుకలు ముగిసిన నేపథ్యంలో జరిగిన నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా సాగింది. పిఓపి విగ్రహాల నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్ పక్కన నెక్లెస్ రోడ్ సహా పలుచోట్ల 150 కృత్రిమ నీటి కొలనులను బల్దియా ఏర్పాటు చేయడంతో ఈ సమస్య చాలా వరకు తీరడంతో ఆయా ప్రాంతాల ప్రజలు సంబరాలతో ఈ వేడుకలు జరుపుకున్నారు. ఇదే సమయంలో అప్పర్ ట్యాంక్‌బండ్‌పైనా వినాయక విగ్రహాల నిమజ్జనానికి చివరి నిమిషంలో అనుమతి ఇవ్వడం తో శోభాయాత్ర సాఫీగా సాగింది.

గణేష్ నిమజ్జనం అంటేనే ట్యాంక్‌బండ్‌లో వేలాది విగ్రహాలను నీటిలో ముంచడం. ఇందుకోసం ట్యాంక్‌బండ్ చుట్టూ పదుల సంఖ్యలో భారీ క్రేన్లను ఏర్పాటు చే యడం, వీటి నిర్వహణ కోసం తగినంత మంది మార్బలం వుండడం విదితమే. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాల నుంచి తరలివచ్చే విగ్రహాలు సవ్యంగా త రలి వచ్చేందుకు వీలుగా నిమజ్జనం జరిగే రోజున ప్రధాన మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం పరిపాటి. ఈ మార్గంతో పాటు దీనికి అనుబంధంగా ఇంకొన్ని మా ర్గాలలోనూ విగ్రహాలు నిమజ్జనానికి తరలిరావడం విశేషం.

ఇలా గణేష్ నిమజ్జనం చివరి రోజున హైదరాబాద్ నగరమంతా కోలాహలంగా వుండడం చెప్పుకోదగ్గ అంశం. ఇందులో ముఖ్యంగా చెప్పాల్సింది ట్యాంక్‌బండ్ గురించి. అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గం, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డుతో పాటు పివి మార్గ్‌లోనూ నిమజ్జనం కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. ఇదివరకటితో పోలిస్తే అప్పర్ ట్యాంక్‌బండ్‌పై వరుసగా రెండవ ఏడాది కూడా భారీ సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనానికి అనుమతించలేదు. ప ది అడుగులకన్నా ఎత్తు వుండే విగ్రహాలనే అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గంలో నిమజ్జనానికి అనుమతించారు. అంతకు తక్కువ ఎత్తు వున్న విగ్రహాలను ఎన్టీఆర్ మార్గ్, నె క్లెస్ రోడ్డు, పి.వి మార్గ్‌ల వైపు మళ్లించారు. ఈ విషయంలో పోలీసులు ఒకింత కటువుగానే వ్యవహరించారని చెప్పాలి. విగ్రహాల ఎత్తులను దృష్టిలో వుంచుకుని వాటి ని ఎక్కడికి పంపాలనేది పోలీసులు ముందుగానే నిర్ణయం తీసుకున్నారు. దీంతో వరుసగా రెండవ ఏడాది కూడా ట్యాంక్‌బండ్ చుట్టూ వున్న నాలుగు మార్గాలలో వినా యక విగ్రహాలను నిమజ్జనం చేశారు. మరోవైపు గణేష్ నిమజ్జనాన్ని నేరుగా తిలకించేందుకు జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలు, ఇతర ప్రాంతాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ట్యాంక్‌బండ్ చుట్టూర వున్న అన్ని మార్గాలలో ప్రజలు వేల సంఖ్యలో రావడంతో అంతా జాతరలను , తిరునాళ్లను తలపించా యి. ముఖ్యంగా ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం నిమజ్జనం సమయంలో వేల సంఖ్యలో ఎన్టీఆర్ మార్గంలో కన్ను ఆర్పకుండా చూశారు. ఇదే సమయంలో సిఎం రే వంత్ రెడ్డి సహా పలువురు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు అక్కడికి రావడం జరిగింది. ఇక ఎన్టీఆర్ మార్గ్, అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గాలలో సాయంత్రం నాలు గు గంటల తరువాత ప్రజలు కుటుంబాలతో సహా భారీ సంఖ్యలో తరలివచ్చారు. గణేష్ నిమజ్జనోత్సవాలను తిలకించేందుకు వచ్చిన వారిలో అనేక మంది విదేశీయులు కూడా వున్నారు. వీరంతా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే తీరును వీక్షించడంతో పాటు వీటిని సెల్‌ఫోన్లలో బంధించారు. ఇంకొందరు భారీ వినాయక విగ్రహాలు, బందోబస్తు కోసం వచ్చిన పోలీసులతో సెల్ఫీలు దిగారు.

నిమజ్జనం సందర్భంగా భక్తులతో పాటు పోలీసులు సైతం డ్యాన్స్‌లు చేయడం విశేషం. నిమజ్జన వేళ జంట నగరాలలో ఆకాశంలో మ బ్బులు పట్టడం, కొన్నిచోట్ల చినుకులు కూడా పడడంతో కొంత టెన్షన్ నెలకొన్నా వెంటనే ఆగిపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నా రు. రాత్రి ఎనిమిది గంటల తరువాత ట్యాంక్‌బండ్ సరిసరాలలో ప్రజల రాక భారీగా పెరిగింది. మొత్తం మీద జంట నగరాలలో మంగళవారం నాటి గణేష్ శోభా యాత్రం అంగరంగ వైభవంగా సా గింది.

## కొత్తగా సన్న వరి వంగడం

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** బయోటెక్నాలజీ విధానంలో మరో వరి వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రాష్ట్రంలోని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో దీన్ని రూపొందించారు. వరంగల్-1487గా పిలిచే ఈ సన్న గింజ వంగడం వల్ల రైతులకు పలు ప్రయోజనాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ వరి రకాలను మర పట్టిస్తే క్వింటాలు ధన్యానికి 57 నుండి 62 కిలోల బియ్యం మాత్రమే వస్తున్నాయి. ప్రధానంగా యాసంగి పంటలో సన్న గింజలో నూక శాతం మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపధ్యంలో ఇప్పుడు అభివృద్ధి చేసిన వరి వంగడానికి సంబంధించిన ధాన్యాన్ని మరపట్టిస్తే క్వింటాలుకు 70 కిలోల బియ్యం వస్తాయని స్పష్టం చేస్తున్నారు. అంతేకాకుండా నూక శాతం కూడా బాగా తక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో కొత్త సిలబస్

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు చదువు పట్ల ఆసక్తి కలిగేలా నూతన సిలబస్ తీసుకురావాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా వినూత్న అంశాలు, నూతన పాఠ్యాంశాలతో కూడిన కొత్త పుస్తకాలను రూపొందించింది. ఈ విద్యా సంవత్సరం నుండి వీటిని పిల్లలకు ఇచ్చే నిమిత్తం అంగన్వాడీ కేంద్రాలకు సంబంధిత సంక్షేమ శాఖ అధికారు సరఫరా చేస్తున్నారు. అంగన్వాడీలో తంగేడు పువ్వు, పాలపిట్ట అనే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పిల్లల వయసుల వారీగా ఒకటి, రెండు నమూనాలతో ఉన్న పుస్తకాలను ఇచ్చేవారు. అయితే వీటి పట్ల పెద్దగా ఆసక్తి చూపించడం లేదని గుర్తించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు కొత్త పుస్తకాలు, పాఠ్యాంశాలను అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా పాలపిట్ట, తంగేడు పుస్తకాల స్థానంలో ప్రియదర్శిని పేరుతో ఒకే పస్తుకాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ ప్రియదర్శినిలో పిల్లల వయసుల వారీగా ఒకటి, రెండు నమూనాలతో అందుబాటులోకి వస్తున్నాయి. అంగన్వాడీ విద్యను ఆటలు, పాటలు, కథల రూపంలో చిట్టి బుర్రలకు సులువుగా అర్థమయ్యేలా రూపొందించినట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారవర్గాలు తెలిపాయి.

## పైలట్ ప్రాజెక్టుగా గ్రామాలకు ఉచిత సోలార్ కరెంటు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఉచితంగా సౌర విద్యుత్ ఏర్పాటు చేయాలని సర్కార్ నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామ కొండారెడ్డిపల్లితో పాటు, ఖమ్మ జిల్లా సిరిపురం తదితర 30 గ్రామల్లో పైలెట్ ప్రాజెక్టు కింద సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని ఉపయోగించి తద్వారా రాష్ట్ర ప్రభుత్వం మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమాన్ని చేడుతోంది. ఇందులో భాగంగా ఒక్కో జిల్లాకు ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేస్తే కేంద్రం కోటి రూపాయలను గ్రాంటుగా ఇస్తుంది. అయితే ఒక జిల్లాలో ఒకటికి మించి సోలార్ విలేజ్ చేపడితే అన్నింటికి ఈ గ్రాంటు రాదు. ఒక్కో జిల్లాలోని ఒక్క గ్రామానికి మాత్రమే కోటి రూపాయల వరకూ గ్రాంటు ఇస్తుంది. ఈవిధంగా ఎంపిక చేసిన గ్రామంలో ప్రతీ ఇల్లు, కార్యాలయాలు, వ్యవసాయ బోర్లుతో సహా అన్నింటికీ సౌర విద్యుత్‌ను పూర్తిగా రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల వ్యయంతో ఏర్పాటు చేసిన తదుపరి కేంద్రం కోటి రూపాయల మేర గ్రాంటును విడుదల చేయనుంది. ఒక ఇంటిపై రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఏర్పాటు చేయడానికి సగటున ఒక కిలో వాట్‌కు 55 వేల రూపాయలు ఖర్చవుతాయని అంచనా.

## పంటలపై పురుగుల దాడి

### దెబ్బతింటున్న వరి, పత్తి .. దిగుబడిపై తీవ్ర ప్రభావం

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార:** తెలంగాణలోని ప్రస్తుత వానాకాలం సాగు సీజనులో వివిధ పంటలకు తెగుళ్లు సోకి రైతులను నిండా ముంచుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో పాటు, మళ్లీ గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగి ఎండలు కాయడంతో దాని ప్రభావం పంటలపై తీవ్రంగా చూపుతోంది. వాతావరణంలో చోటు చేసుకున్న ఈ మార్పుల కారణంగా వివిధ పంటలపై పురుగులు దాడి చేస్తున్నాయి. పంట పొలాలు తెగుళ్ల బారిని పడడంతో ఎన్ని మందులు వాటినా ఫలితం కనిపించక భారీగా పంట దెబ్బతింది. దీంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసినా ప్రయోజనం లేకపోగా రైతులు మరింత అప్పుల పాలు కావాల్సి వచ్చింది. ప్రధానంగా వరి, పత్తి, మిర్చి, వేరుశెనగ, కంది, శెనగ, మొక్కజొన్న, మినుము, పెసర తదితర పంటలతోపాటు, కూరగాయల తోటలపై పురుగుల దాడి ఉధృతంగా ఉందని రైతాంగం ఆందోళన చెందుతోంది. పర్యవసానంగా పూత, కాత దెబ్బతిని దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, సిరిసిల్లా, నల్లగొండ, జగిత్యాల, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో వరి చేలపై తెల్లని మచ్చలు ఏర్పడుతున్నాయి. చివరికి ఇవి పసుపు రంగులోకి మారి ఎండిపోతున్నాయి. తెగులు అధికంగా ఉన్న మరికొన్ని చోట్ల ఆకు మొత్తం బూడిద రంగులోకి మారి ఎండిపోతున్నట్లు రైతులు వాపోతున్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని దాదాపు అధిక జిల్లాలోలన పత్తి పంటపై ఎర్ర బొమ్మడి తెగులు దాడి చేస్తున్నాయి. ఇందువల్ల పూత, కాయలు రాలిపోతున్నాయని రైతాంగం కన్నీటి పర్యాంతవుతోంది. వనపర్తి, గద్వాల తదితర జిల్లాల్లో వేరుశెనగ పంటకు ఆకుమచ్చ తెగులు, ఇతర ప్రాంతాల్లో పొగాకు లద్దె పురుగు ఎక్కువగా ఉన్నాయి. వరంగల్, నిర్మల్, ఖమ్మం, కరీంనగర్, హన్మకొండ వంటి జిల్లాల్లో మొక్కజొన్న పైరు కత్తెర పురుగుకు గురైంది. ఇది కంకులు, ఆకులను పూర్తిగా తినివేస్తుండడంతో రైతులకు మింగుడు పడడంలేదు.

# 'కన్నప్ప' నుంచి టిక్కి పరిచయం

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న అప్డేట్లు సినిమా మీద అంచనాలు పెంచుతూనే ఉన్నాయి. కన్నప్ప మూవీ నుంచి పాత్రలకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు శరత్‌కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్‌రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా పాత్రకు సంబంధించిన పోస్టర్లను రిలీజ్ చేశారు. అక్షయ్ కుమార్ పాత్రకు సంబంధించి ప్రీ లుక్‌ను విడుదల చేశారు. ఇక కన్నప్ప నుంచి విష్ణుమంచు అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో తిన్నడికి విధేయుడైన స్నేహితుడు.. టిక్కిని పరిచయం చేశారు. ఈ గుర్రంకు సంబంధించిన పోస్టర్లు ఇప్పుడు ఆకట్టుకుంటున్నాయి. ఈ పోస్టర్‌లో విష్ణు మంచులుక్ అదిరిపోయేలా ఉంది. ఇక ముున్ముందు కన్నప్ప నుంచి ఎలాంటి అప్డేట్లు వస్తాయో.. ఎంతలా బజ్ క్రియేట్ చేస్తారో చూడాలి. ఇప్పటికే కన్నప్ప టీజర్‌తో సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయన్న సంగతి తెలిసిందే. విష్ణు మంచు టైటిల్‌రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.



# 'సండే గర్ల్ ఫ్రెండ్' షురూ

కామ్నా శర్మ, సుమన్, అలీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా సండే గర్ల్ ఫ్రెండ్. ఈ చిత్రాన్ని లార్విన్ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. లవ్ అండ్ మ్యూజికల్ ఎంటర్‌టైనర్ కథతో దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాకు ఆయన స్టోరీ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్‌తో పాటు లిరిక్స్ కూడా అందిస్తుండడం విశేషం. సండే గర్ల్ ఫ్రెండ్ సినిమా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. సుమన్, ఇంద్రజ, అలీ ఈ ప్రారంభోత్సవంలో అతిథులుగా పాల్గొన్నారు. సండే గర్ల్ ఫ్రెండ్ ప్రారంభోత్సవ ముహూర్తపు సన్నివేశానికి నటుడు అలీ క్లాప్‌నివ్వగా, సుమన్ స్క్రిప్ట్ అందచేశారు. ఇంద్రజ కెమెరా స్విచ్చాన్ చేశారు. అతిథులు సండే గర్ల్ ఫ్రెండ్ చిత్ర బృందానికి తమ బెస్ట్ విశెష్ అందించారు. ఈ సందర్భంగా.. దర్శకుడు గడ్డం వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ, నేను ప్రస్తుతం సిఎం పెళ్లాం అనే సినిమాను రూపొందిస్తున్నాను. ఆ సినిమా రాజకీయ నేపథ్యంతో మెసేజ్ ఓరియెంటెడ్‌గా ఉంటుంది. అయితే నా నెక్స్ట్ మూవీ అదే జానర్‌లోకాకుండా పూర్తిగా నేటి ట్రెండ్ లవ్ స్టోరీతో చేస్తున్నాను. సండే గర్ల్ ఫ్రెండ్ సినిమా లవ్ అండ్ మ్యూజికల్ ఎంటర్‌టైనర్‌గా ఆకట్టుకుంటుంది. పాటలు చాలా ట్రెండీ లిరిక్స్‌తో కంపోజిషన్‌తో ఉంటాయి. పాటల రికార్డింగ్ కంప్లీట్ అయ్యింది. ప్రతిభావంతులైన నటీనటులను మా మూవీలో తీసుకుంటాం. వారికి ఇదే మా ఆహ్వానం. త్వరలోనే సండే గర్ల్ ఫ్రెండ్ సినిమా రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తాం అన్నారు. హీరోయిన్ కామ్నా శర్మ మాట్లాడుతూ, నేను ముంబై నుంచి వచ్చాను. సండే గర్ల్ ఫ్రెండ్ చిత్రంతో నేను తెలుగు ప్రేక్షకులకు పరిచయం కావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో నటించే అవకాశం అందించిన దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డికి థాంక్స్ చెబుతున్నా.






# 'బహిర్భూమి' ఫస్ట్ లుక్

నోయల్, రిషిత నెల్లూరు హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'బహిర్భూమి'. ఈ చిత్రాన్ని మహంకాళి ప్రొడక్షన్ బ్యానర్‌పై వేణుమాధవ్ నిర్మిస్తున్నారు. రాంప్రసాద్ కొండూరు దర్శకత్వం వహిస్తున్నారు. బహిర్భూమి సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ పట్నాయక్ మాట్లాడుతూ, బహిర్భూమి సినిమాకు మ్యూజిక్ చేసే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ వేణు, డైరెక్టర్ రాంప్రసాద్‌కు థాంక్స్. ఈ సినిమాకు మంచి సాంగ్స్ చేసే అవకాశం దొరికింది.



మంచి ఎనర్జిటిక్ సాంగ్స్ చేశాం. ఈ సినిమాను మీరంతా సపోర్ట్ చేయాలి అని అన్నారు. జబర్దస్త్ ఫణి మాట్లాడుతూ, బహిర్భూమి సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. నోయెల్ కాంబినేషన్‌లో నా కామెడీ సీన్స్ బాగా నవ్విస్తాయి. దర్శకుడు రాంప్రసాద్ అందరికీ నచ్చేలా ఈ మూవీ చేశారు. ప్రొడ్యూసర్ వేణుమాధవ్ ప్యాషన్‌తో సినిమా చేశారు అన్నారు. నిర్మాత మచ్చ వేణు మాధవ్ మాట్లాడుతూ, సినిమా మీద ఫ్యాషన్‌తో చిత్ర పరిశ్రమకు వచ్చాను. ప్రొడ్యూసర్‌గా మూవీస్ చేస్తున్నాను. బహిర్భూమి సినిమాకు మా టీమ్ ఎంతో సపోర్ట్ చేశారు. దర్శకుడు రాంప్రసాద్ కొండూరు మాట్లాడుతూ, బహిర్భూమి సినిమాకు హీరో నోయెల్ ఎంతో సపోర్ట్ చేశారు. నోయెల్, ఫణి వీళ్ల మధ్య కామెడీ సీన్స్ హైలైట్ అవుతాయి. నాకు ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన నిర్మాత వేణుకి థాంక్స్ అన్నారు. డిఒపి ప్రవీణ్ మాట్లాడుతూ ఈ సినిమా కెమెరామెన్‌గా నాకు అవకాశం ఇచ్చిన మా నిర్మాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మా నిర్మాత మంచి మనస్సున మనిషి అన్నారు. హీరోయిన్ రిషిత నెల్లూరు మాట్లాడుతూ, చిత్ర పరిశ్రమలోకి కొత్తగా వచ్చే ప్రతి ఒక్కరికీ ఇబ్బందులు ఉంటాయి. నేను హీరోయిన్‌గా పనికి రానని అన్న వాళ్లు ఉన్నారు. ఈ రోజు బహిర్భూమి సినిమాతో హీరోయిన్‌గా ప్రేక్షకులకు పరిచయం అయ్యే అవకాశం దక్కింది. ఈ అవకాశం నాకు ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్ అన్నారు. హీరో నోయల్ మాట్లాడుతూ, నేను చిన్న మూవీస్ చేయొద్దు అనుకుంటున్న టైమ్‌లో వచ్చిన చిత్రం బహిర్భుమి. ఈ సినిమాకు ముగ్గురు మెయిన్ పిల్లర్స్. వాళ్లు నిర్మాత వేణు మాధవ్, దర్శకుడు రాంప్రసాద్, సినిమాటోగ్రాఫర్ ప్రవీణ్, వీళ్ల ముగ్గురు లేకుంటే ఈ సినిమా లేదు. బహిర్భూమి టైటిల్ ఎందుకు పెట్టామనేది సినిమాలో చూడండి అని అన్నారు. నటీనటులు: నోయల్, రిషిత నెల్లూరు, గరిమా సింగ్, చిత్రం శీను, విజయ రంగరాజు, జబర్దస్త్ ఫణి, జయ వాహిని ఆనంద్ భారతి, కిరణ్ సాపల, పెళ్లకూరు మురళీకృష్ణ రెడ్డి తదితరులు.

# 'సరిపోదా శనివారం' వరల్డ్ వైడ్‌గా 100 కోట్ల గ్రాస్

నేచురల్ స్టార్ నాని యూనిక్ యాక్షన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సరిపోదా శనివారం, వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో, డివివి ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసి గ్రేట్ బాక్సాఫీస్ మైల్ స్టోన్‌ని సాధించింది. ఈ రెండు పవర్‌హౌస్ ట్యాలెంట్స్ డైనమిక్ ఫేస్ ఆఫ్ విజువల్ ఫీస్ట్‌ని అందించింది. సరిపోదా శనివారం డొమస్టిక్, ఓవర్సీస్‌లో కన్సిస్టెంట్‌గా కలెక్షన్లను రాబోతోంది. నార్త్ అమెరికాలో 2.48 మిలియన్ల గ్రాస్‌తో ఈ చిత్రం 2.5 మిలియన్ల మార్క్‌కు చేరువలో ఉంది. ఇది ఇప్పటికే నార్త్ అమెరికాలో నానికి బెగ్గెస్ట్ గ్రాసర్. నాని మునుపటి బ్లాక్‌బస్టర్ 'దసరా' తర్వాత 100 కోట్ల మైలురాయిని చేరుకున్న నాని రెండవ చిత్రం సరిపోదా శనివారం. ప్రస్తుతం మూవీ అన్నిచోట్లా సక్సెస్‌ఫుల్ రన్ అవుతోంది.



చిత్రం అన్నిచోట్లా అద్భుతమైన రన్‌తో దూసుకెళుతూ మూడోవారం కూడా అదరగొడుతోంది. నాని మరో అద్భుతమైన పెర్ఫార్మెన్స్‌తో అలరించారు. వరుస హిట్‌లు అతని గ్రోయింగ్ పాపిలారిటీని సూచిస్తున్నాయి. ఎస్‌జె సూర్య ఈక్వెల్‌గా

# 27న 'డీమాంటీ కాలనీ2' స్ట్రీమింగ్

థియేటర్స్‌లో ప్రేక్షకులను మెప్పించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన 'డీమాంటీ కాలనీ2'తో మెప్పించడానికి సిద్ధమైంది. వెన్నులో వణుకు పుట్టించేలా తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 27 నుంచి జీ5 స్ట్రీమింగ్ కానుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అజయ్ జ్ఞానముత్తు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. అరుల్‌నిధి, ప్రియా భవానీశంకర్ అద్భుతమైన నటనతో సీట్ ఎడ్జ్‌లో ప్రేక్షకులను కూర్చోపెట్టారు. తమిళ్ సినీ హిస్టరీ ఫ్రాంచైజీగా రూపొందించిన 'డీమాంటే కాలనీ2' రూ.55 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది.

ప్రేక్షకులను భయానికి గురి చేసిన లార్డ్ డీమాంట్, సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు మరోసారి వస్తున్నారు.'డీమాంటే కాలనీ2' చిత్రం ప్రేక్షకులను వెన్నులో వణుకు పుట్టించే అనుభవానికి గురి చేసింది. శాపమైన ఓ బంగారు గొలుసును దొంగిలించటానికి కొంతమంది స్నేహితులు ప్రయత్నిస్తారు. దాంతో నిద్రావస్థలోని భయంకరమైన ఆత్మ మేల్కొంటుంది. ఆ దుష్ట ఆత్మ ప్రతీకార చర్యనుంచి తమ స్నేహితులను కాపాడుకోవడానికి కొంతమంది ధైర్యవంతులైన స్నేహితులు ఏకం అవుతారు. ఘన విజయం సాధించిన 'డీమాంటే కాలనీ2' కొనసాగింపుగా రూపొందించిన 'డీమాంటే కాలనీ2'.. ముందు చిత్రాన్ని మించేలా ఆసక్తికరమైన హారర్, థ్రిల్లింగ్ అంశాలతో తెరకెక్కింది. అంతే కాకుండా తొలిభాగం కంటే కూడా భయానకమైన సన్నివేశాలతో ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేలా 'డీమాంటే కాలనీ2' తెరకెక్కింది. జీ5 చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మనీష్ కల్రా మాట్లాడుతూ, సౌత్ ఇండియా కంటెంట్‌కు జీ5లో మంచి ఆదరణ దక్కుతుంది. ఈ క్రమంలో 'డీమాంటే కాలనీ2' వంటి హారర్ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు అందిస్తున్నాం. తొలి భాగాన్ని మించిన వైవిధ్యమైన అంశాలతో, హారర్ ఎలిమెంట్స్‌తో సినిమా ప్రేక్షకులను మెప్పిస్తుంది. సౌత్ కంటెంట్‌కు ఆదరణ పెరుగుతోన్న క్రమంలో జీ5 ప్రేక్షకులకుహారర్ చిత్రం డీమాంటే కాలనీ2 చిత్రాన్ని అందించటం ఆనందంగా వుంది. తప్పకుండా ప్రేక్షకులను ఈ చిత్రం మెప్పిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. చిత్ర దర్శకుడు ఆర్. ఆజయ్ జ్ఞానముత్తు మాట్లాడుతూ 'థియేటర్స్‌లో ఘనవిజయం సాధించిన 'డీమాంటేకాలనీ2' ఇప్పుడు జీ5 ద్వారా మరింత మంది ప్రేక్షలకు అందుబాటులోకి రావటం ఆనందాన్నిచ్చే విషయం. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఈ అద్భుతమైన స్పందన గొప్పగా అనిపించింది. ఇప్పుడు జీ5వంటి మాధ్యమం ద్వారా ఈచిత్రం అలరించనుంది. మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు ఈ సినిమా రీచ్ అవుతుందని గట్టి నమ్మకంతో ఉన్నాం.



# లైంగిక వేధింపుల ఫిర్యాదులను పరిష్కరిస్తున్న ప్యానెల్

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 2018లో ఏర్పాటైన పరిశ్రమలోని లైంగిక వేధింపుల ఫిర్యాదులను పరిష్కరిస్తున్న లైంగిక వేధింపుల పరిష్కార



బాహ్య సభ్యులు: రామలక్ష్మి మేడపాటి, సామాజిక కార్యకర్త, మీడియా నిపుణురాలు కావ్య మండవ, న్యాయవాది, పోష్ నిపుణురాలు.

ప్యానెల్‌ను కలిగి ఉంది. ప్యానెల్ వారు మహిళా కొరియోగ్రాఫర్ నుంచి వచ్చిన ఫిర్యాదును స్వీకరించ బడింది. తెలుగుఫిల్మ్ అండ్ టివి డ్యాన్సర్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో ప్రముఖ కొరియో గ్రాఫర్ మీద వచ్చిన ఈ ఫిర్యాదును పరిష్కరించడానికి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఫిర్యాదు విచారణ ప్రక్రియలో ఉంది. కావున ఆరోపించిన మగ కొరియోగ్రాఫర్‌ను యూనియన్‌లో ప్రెసిడెంట్ పోస్ట్‌లో ఉంచడానికి విచారణ పూర్తయ్యే వరకు తాత్కాలికంగా నిలిపి వేయబడుతుందని కమిటీ మధ్యంతర నివేదికను ఇవ్వడం జరిగింది. పైన తెలిపిన కేసు విషయమై కమిటీ వివరాలు కింద ఇవ్వబడ్డాయి. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ -లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్: కెఎల్ దామోదర్ ప్రసాద్, సెక్రటరీ అండ్ కన్వీనర్, ఝాన్సీ, చైర్‌పర్సన్ అంతర్గత సభ్యులు: తమ్మారెడ్డి భరద్వాజ, సుచిత్రా చంద్రబోస్, వివేక్ కూచి భొట్ల, ప్రగతి మహావాది

# 'కాశీనగర్-1947' టీజర్ లాంచ్

శ్రీ గణేష్ దేవి మూవీ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో శ్రీమతి కదిరి శిరీష్ సమర్పణలో, చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వంలో, కదిరి రమాదేవి రెడ్డి నిర్మిస్తున్న భక్తిరస చిత్రం కాశీ నగర్- 1947. ఫిలింఛాంబర్‌లో టీజర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, సుప్రీంకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ సీనియర్ న్యాయవాది ఎన్.రామచంద్ర రావు మాట్లాడుతూ, సినిమా పాటలు చూశాను. సినిమా కొత్తగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలి. భక్తిరసాచిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రం దర్శకనిర్మాతలు మీకు నచ్చేవిధంగా తీర్చిదిద్దారు. అందరూ ఈ చిత్రాన్ని ఆదరించాలి అని అన్నారు. రిటైర్డ్ డిజిపి డా. సిఎన్.గోపీనాథ్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో సినిమా తీయడం చాలా తేలిక. సినిమా నిలబెట్టుకోవడం చాలా కష్టం. సినిమాలో పాటలు బాగున్నాయి. ప్రపంచంలో తెలుగు వారందరికీనచ్చే సినిమా ఇది అన్నారు. తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కాశీనగర్ 1947 భక్తిరస చిత్రం అందరికీ నచ్చుతుంది. అందరూ ఫ్యామిలీతో కలిసిసినిమా చూడండి. సినిమా రిలీజ్ సమయంలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ తరపున హెల్ప్ చేయడానికి మేం రెడీగా ఉన్నామన్నారు. దర్శకనిర్మాత సాయి వెంకట్ మాట్లాడుతూ, కదిరి రమాదేవి రెడ్డి మంచి ఫ్యాషన్ ఉన్న నిర్మాత. ఇలాంటి నిర్మాతలు ఇండస్ట్రీకి కావాలి. చిత్ర దర్శకులు చిత్తజల్లు ప్రసాద్ కూడా మంచి అనుభవం ఉన్న దర్శకులు. సినిమాను అద్భుతంగా తెరకెక్కించాడు. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. చిత్ర దర్శకులు చిత్తజల్లు ప్రసాద్ బి.ఎ. మాట్లాడుతూ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. మా నిర్మాత కూడా ఎక్కడా ఖర్చుకు వెనకాడకుండా చిత్రాన్ని నిర్మించారు. సినిమాలోని నటీనటులందరూ చాలా అద్భుతంగా నటించారు. ప్రేక్షకు లకు కచ్చితంగా నచ్చుతుంది అన్నారు. చిత్ర నిర్మాత కదిరి రమాదేవి మాట్లాడుతూ, మా సినిమాకు సపోర్ట్ చేయడానికి ఇక్కడికి విచ్చేసిన ప్రముఖులందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా ఈశ్వరుడి సంకల్పం వల్లే తీయగలిగాను. ఆయన సంకల్పం లేనిదే ఈ సినిమా తీయలేను. ఆయన ఆశీర్వాదం వల్లే సినిమా తీసి మీ ముందుకు తీసుకువచ్చాను అని అన్నారు. తాడిపత్రి జనసేన ఇన్‌ఛార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, కదిరి రమాదేవి రెడ్డి బడ్జెట్‌కి ఎక్కడా వెనకడుగు వేయకుండా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించి హిట్ చేయాలి అన్నారు.



# 'శారీ'! టీజర్ విడుదల

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ల్యాండ్ స్కేప్‌లు మారుతున్నప్పటికీ సందర్భోచితంగా ఎప్పటికప్పుడు కొత్తతరంతో పయనిస్తూ చిత్రాలు నిర్మించడంలో ముందుంటారు. దర్శక నిర్మాత రామ్‌గోపాల వర్మ. 90వ దశకంలో కొత్త సినిమా యుగానికి శ్రీకారం చుట్టిన మార్గదర్శకుల్లో ఒకరైన దూర దృష్టి గల దిగ్గజ దర్శకుడు, ఇప్పటికి తనూ చూసే ప్రపంచాన్ని ప్రశ్నించే, ప్రతిబింబించే, ప్రతిస్పందించే చిత్రాలను నిర్మించగలిగారు. తెలుగు రాష్ట్రాల రాజకీయాలను అన్వేషించి అనేక చిత్రాలను రూపొందించారు.డిఫరెంట్ కంటెంట్‌లతో, నిజ జీవిత సంఘటనల ఆధారంగా కొత్తవారితో ప్రయోగాలు చేయడంలోనూ రామ్‌గోపాల్‌వర్మ ముందుంటారు. తాజాగా ఈ విలక్షణ దర్శక, నిర్మా 'శారీ' అనే చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. టైటిల్‌కి 'టూ మచ్ లవ్ కెన్‌బిస్కేరీ' అనే కూడా జోడయింది. పాన్‌ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని నవంబర్‌లో విడుదల చేయనున్నారు. గిరి కృష్ణకమల దర్శకత్వంలో 'శారీ'ని ప్రముఖ బిజినెస్ మాన్ రవివర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పలు నిజజీవిత సంఘటనల మేళవింపుతో ఓ సైకలాజికల్ థ్రిల్లర్‌గా 'శారీ' చిత్రం రూపొందుతోంది. అమ్మయిలపై ఎన్నో యాసిడ్ దారులు చూసివున్నాము. అలాగే, ఉత్తర్‌ప్రదేశ్‌లో 'శారీ కిల్లర్' అమాయకులైన ఎంతోమంది మహిళలను అతి క్రూరంగా మానభంగం చేసి చిత్ర హింసలకు గురి చేసిన హత్యలు చేయడం జరిగింది. ఆ మృగాడికి మగువలపై ఎంతటి తీవ్రమైన కాంక్ష ఉండేదో వాడి చర్యలు తెలియచేస్తాయి. ఈ అంశాల ఆధారంగానే శారీ చిత్రంరూపొందిందింది. చీరలో ఉన్న అమ్మాయినిచూసి పిచ్చివాడై ఆమెతో ప్రేమలోపడి ఎంతో హానికరంగా, డేంజరస్‌గా.. ఓ అబ్బాయి జీవితంఎలా భయానకంగా మారింది అన్నదే ఇందులోని ప్రధానాంశం. ఇందులో అబ్బాయిగా సత్యయాదు నటిస్తుండగా, అతనిలో సెగలు రేపే చీరలోని అమ్మాయి పాత్రలో ఆరాధ్యదేవి నటిస్తోంది. ఆరాధ్యదేవి కేరళకు చెందిన అమ్మాయి- ఇంతకు ముందు శ్రీలక్ష్మి అనే పేరుతో సాగింది. ఆర్జీవీ డెన్ అనగానే అంతాకార్పోరేట్ స్టైల్ ఉంటుంది. అక్కడ శారీ ధరించే అమ్మాయి పాత్రకోసం ఆరాధ్యదేవిని అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంవిశేషం! నిజానికి ఆరాధ్యను రామ్‌గోపాల్‌వర్మ ఎవరోతనకు ఫార్వర్డ్ చేసిన ఓ ఇన్‌స్టారీల్‌లో తొలుత చూశారు.



# నొప్పిని నిర్లక్ష్యం చేయొద్దు !



మహిళలు ప్రతి ఉదయం వ్యాయామంలో భాగంగా అరగంటసేపు పరుగుపెడతారు. అయితే తరచూ కీళ్లనొప్పి వస్తుండటంతో వైద్యులను సంప్రదిస్తే చికిత్స తప్పనిసరైంది. పరుగు పెట్టేటప్పుడు మనం చేసే కొన్ని పొరపాట్లవల్ల ఆరోగ్యానికి బదులుగా మరిన్ని అనారోగ్యాలు చుట్టుముట్టే ప్రమాదం ఉందని నిపుణులు. హెచ్చరిస్తున్నారు. కాబట్టి కొన్ని జాగ్రత్తలతో వీటి నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు. అవేంటో చూద్దాం. పరుగుపెట్టడం ఆరోగ్యానికి మంచిదే కదా, అటువంటప్పుడు అనారోగ్యాలేంటి అనుకోకూడదు. వేగంగా పరుగెట్టేటప్పుడు కొన్నిసార్లు చీలమండ బెణకడం, ఒత్తిడి పెరగడంవంటి సమస్యలకు గురవుతుంటాం. కాబట్టి జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి.

కొంచెం నొప్పే కదా.. పరుగు పెడుతుంటే అదే తగ్గుతుందనుకుంటే క్రమేపీ కండరాల అసమతుల్యత మొదలవుతుంది. ఇది దీర్ఘకాల సమస్యగా మారి, వెన్నునొప్పికి దారి తీస్తుంది. చాలామంది రన్నర్లు ఓవర్‌స్ట్రైట్ రన్నింగ్‌గా అడుగులు దూరంగా వేస్తూ పరుగుపెడుతుంటారు. దీనివల్ల మోకాలిపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది మోకాళ్లతోపటు చీలమండపైనా చెడు ప్రభావం పడేలా చేస్తుంది. కాలక్రమేణా ఉండాలంటే వేగంగా నడిచినా లేదా పరుగు పెట్టినప్పుడైనా అడుగుల మధ్య సహజమైన దూరాన్ని పాటించడం మంచిది. అధికబరువు తగ్గాలనీ, లేదా నిత్యం వ్యాయామం ఆరోగ్యకరమనే నియమాన్నీ పాటించడానికి పరుగుపెడుతుంటాం. అటువంటి సమయంలో కొన్నిసార్లు అసౌకర్యంగా అనిపిస్తుంటుంది. పాదాలవద్ద బెణికినట్లు లేదా కీళ్ల వద్ద చిన్నగా నిప్పి మొదలవుతుంది. ఇటువంటివాటిని నిర్లక్ష్యం చేయకూడదు. నొప్పిని విస్మరించడానికి ప్రయత్నిస్తూ పరుగును కొనసాగించకూడదు. ఈ తీవ్రత పెరిగి కీళ్లకు సంబంధించిన అనారోగ్యాలు మొదలవుతాయి.

మన శరీరం చెప్పేదాన్ని వినడం, వైద్యసలహా తీసుకోవడం మంచిది. వ్యాయామానికే కాదు, పరుగు పెట్టే ముందు కూడా వార్మ్-అప్ తప్పనిసరి. లేదంటే కీళ్లగాయాలు మొదలవుతాయి. పరుగుపెట్టేటప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తకూడా సౌకర్యంగా ఉండాలంటే ముందుగా ఓ పది నిమిషాలపాటు వార్మ్-అప్ చేయాలి. దీనివల్ల కీళ్లు, పాదాలపై ఒత్తిడి కలగనివ్వకుండా, అలాగే పరుగుపెట్టడానికి కండరాలు కీళ్లను సిద్ధం చేస్తాయి. వ పరుగెత్తేటప్పుడు సౌకర్యంగా ఉండటానికి మనం ధరించే బూట్లు కూడా సహకరించాలి. బిగుతైన పాదరక్షలు కీళ్లపై ఒత్తిడి పెంచుతాయి. ఫ్లాట్‌గా ఉండేవాటిని ఎంచుకోవాలి. నిపుణుల సూచనలు తీసుకుంటే పరుగు మన ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది. □

# ఏడేళ్లకే ప్రపంచ రికార్డులు



మాతృత్వం మహిళకు పునర్జన్మ లాంటిది. అయినా.. దాంతోనే తన జన్మ సార్థకం అనుకుంటుందామె. బిడ్డకు జన్మనిచ్చేందుకు ఎన్ని కష్టాలైనా స్వీకరిస్తానంటుంది. జన్మ చాలించడానికైనా, మరిన్ని జన్మలు ఎత్తడానికైనా సిద్ధమంటుంది. అలాంటి ఓ అమ్మ.. షీబా ! బిడ్డను కనడంలోనే కాదు, పెంచడంలోనూ లెక్కకు మించిన సవాళ్లను ఎదుర్కొందామె. ఆమె కష్టం వృథా కాలేదు, నేడు ఆ చిన్నారి తనకుంటూ ఓ ప్రత్యేక రికార్డుని దక్కించుకుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన మస్తాన్‌వలీ, కేరళకు చెందిన షీబాలకు 2007లో వివాహమైంది. షీబా తొలిసారి గర్భం దాల్చినపుడు అబార్షన్ అయ్యింది. రెండోసారి.. ఐదున్నర నెలల బిడ్డ నిర్జీవంగా పుట్టింది. షీబా శరీర తీరునుబట్టి తల్లి కావడం అసాధ్యమన్నారు వైద్యులు. ఆ మాటలతో తీవ్ర నిరాశకులోనైందామె. ఆ పరిస్థితుల్లో షీబాను ఒంటరిగా



ఉంచడం సరికాదని సౌదీ వెళుతూ ఆమెనూ వెంట తీసుకువెళ్లారు మస్తాన్. అక్కడకు వెళ్లిన కొన్నాళ్లకు తల్లి కాబోతున్నట్టు తెలిసి షీబా సంబరపడితే.. అబార్షన్ చేయడం మంచిది. లేనిపక్షంలో తల్లికి ప్రమాదం అన్నది వైద్యుల హెచ్చరిక. అందుకు షీబా అంగీకరించలేదు. కేరళకు తిరిగొచ్చింది. ఐదో నెలలోనే నొప్పులతో మలప్పురం ఆసుపత్రిలో చేరింది. 2017లో నెలలు నిండని ఆడబిడ్డకు జన్మనిచ్చింది. కేవలం 500 గ్రాముల బరువు, అవయవాలు సరిగా రూపుదాల్చలేదు, శరీరమంతా వెంట్రుకలతో ఉన్న పాపను చూసి తీవ్ర భయాందోళనలకు గురయ్యిందామె.

**ఇంటినే ఆసుపత్రిగా మార్చి.....** పాపను గుండెను హత్తుకోవాలన్న షీబా ఆశ నిరాశే అయ్యింది. అయినా ప్రేమగా ఆ చిన్నారికి అయత్ ఇశ్రాయెల్ జిబ్రిల్ అని పేరు పెట్టుకున్నారు. నాలుగు నెలలు బిడ్డను ఆసుపత్రిలో వెంటిలేటర్‌పైనే ఉంచారు. మస్తాన్, షీబాల తల్లిదండ్రులు అప్పటికి కొన్నేళ్ల కిందటే మరణించారు. దగ్గరి బంధువులు దూరప్రాంతాల్లో ఉపాధి నిమిత్తం ఉడటంతో.. సాయం చేసే సొంత మనుషులే లేరు. ఆపై జీవనోపాధి కోసం మస్తాన్ సౌదీ వెళ్లగా.. బిడ్డను రక్షించుకోవడానికి షీబా ఒంటరిగానే శ్రమించింది. తల్లి పొత్తిళ్లలో ఆడుతూ పాలు తాగుతూ కేరింతలు కొట్టాల్సిన బిడ్డ ఆరోగ్యస్థితిని తలచుకుని ఆమె కుమిలిపోని రోజులేదు. ఏడాదిపాటు ఇంట్లోని ప్రత్యేక గదిలో గుండె సంబంధ పరికరం అమర్చి ఇంక్యుబేటర్‌లో బిడ్డను ఉంచారు. పగలూరాత్రీ తేడా లేకుండా మూలుగుతూ, ఏడుస్తూ ఉండేది బిడ్డ. పాపను గమనిస్తూ నిద్రలేని రాత్రులు గడిపింది షీబా. వైద్యుల సూచనలతో మూడున్నరేళ్లు అదే గదిలో బిడ్డను ఉంచి సపర్యలు చేసింది. ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని ఇతరులెవరూ బిడ్డ దగ్గరకు రాకుండా జాగ్రత్తలు తీసుకునేది. రోజుకు పది నుంచి పదిహేనుసార్లు తన ఫేస్ మాస్క్ మార్చుకుంటూ బిడ్డకు సేవలందించింది షీబా. గదిని పరిశుభ్రంగా ఉంచే పనిని ఓ యజ్ఞంలా చేసేది. ముక్కుకు అమర్చిన పైపు ద్వారా డబ్బా పాలు అందించేది. పొదుపు చేసుకున్న మొత్తానికి తోడు మస్తాన్ పనిచేస్తున్న సంస్థ యజమానులు, బంధువులు ఆర్థిక సాయం చేయడంతో సుమారు రూ.25 లక్షల ఖర్చుచేసి బిడ్డను బతికించుకున్నారు. అమ్మ అనే పిలుపు కోసం ఐదేళ్లపాటు షీబా వేచిచూడాల్సి వచ్చింది. ఆ పిలుపుతో తానుపడ్డ కష్టాలన్నీ మర్చిపోయానంటుంది షీబా.

**హాజరులో రికార్డులు...** ఆరేళ్లు రాగానే అయత్‌ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. మాస్క్ ధరించి, శానిటైజర్‌తో చేతులు శుభ్రం చేసుకుంటూ, ఇతర విద్యార్థులకు కొద్ది దూరంగా కూర్చునేది అయత్. 2023-24 విద్యా సంవత్సరంలో 197 రోజులు తరగతులు నిర్వహించగా అన్నిరోజులూ హాజరైందీ బుజ్జాయి. ఈ విషయాన్ని డాక్టర్లతో పంచుకోగా.. వారి సూచనతో అలాంటి పిల్లల హాజరు రికార్డు కోసం ఇంటర్నెట్‌లో



వెతికింది షీబా. అయత్‌ది రికార్డేనని గమనించి, రికార్డులు నమోదుచేసే సంస్థలకు వైద్య ధ్రువపత్రం, హాజరు వివరాల్ని పంపింది. నెలలు నిండకుండా పుట్టిన బిడ్డ తొలి విద్యా సంవత్సరంలో వంద శాతం హాజరు సాధించినందుకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక.. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సహాపలు సంస్థల రికార్డులు అయత్‌ను వరించాయి. గిన్నిస్ వరల్డ్ రికార్డుకూ దరఖాస్తు చేసుకోగా అది పరిశీలనలో ఉంది. ఏడేళ్లకే ప్రపంచ రికార్డులు దక్కించుకున్న అయత్‌ను చూసి పరవశించి పోతోంది ఆ తల్లి మనసు. □

# జుట్టు ఆరోగ్యానికి అవిసె గింజలు..



అధిక బరువును తగ్గించుకోవడానికి అవిసె గింజల్ని ఆహారంలో భాగం చేసుకుంటారు చాలామంది. ఇందులోని ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు, అత్యధిక ఫైబర్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాదు.. ఈ ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు చర్మం, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే కొలాజెన్ ఉత్పత్తికి తోడ్పడతాయి. ఈ క్రమంలో జుట్టు, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే ఈ అవిసె గింజల హెయిర్‌ప్యాక్ ట్రై చేయండి..

**కావాల్సినవి :** అవిసె గింజలు : ఒక కప్పు, నీళ్లు: ఆరు కప్పులు, కొబ్బరి నూనె: ఐదు టీస్పూన్ లు.

**తయారీ :** ఒక కప్పు అవిసె గింజలకి ఆరు కప్పుల నీరు చేర్చి బాగా మరిగించాలి. నీళ్ల సగానికి రాగానే స్టౌ మీద నుంచి దించి చల్లారనివ్వాలి. చల్లారినప్పుడు ఆ నీరు జెల్‌లా మారడం గమనించవచ్చు. ఇప్పుడు ఒక పల్చటి శుభ్రమైన క్లాత్ తీసుకొని, జెల్ నుంచి అవిసె గింజలను వడగట్టాలి. ఇలా వడగట్టిన జెల్‌కి ఐదు టీస్పూన్‌ల కొబ్బరినూనెను చేర్చాలి.

**ఎలావాడాలి:** హెయిర్ ప్యాక్ వేసుకునే ముందు జుట్టు శుభ్రంగా, పొడిగా ఉండాలి. జట్టుని సన్నని పాయలుగా విడదీస్తూ హెయిర్ ప్యాక్ కోసం తయారు చేసుకున్న జెల్‌ని కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. నెమ్మదిగా ముని వేళ్లతో ఒక పది నిమిషాల పాటు కుదుళ్లను మసాజ్ చేసి, గంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోవాలి. ఈ హెయిర్ ప్యాక్ జుట్టు పెరగ డానికి తోడనపడటమే కాకుండా హెయిర్ కండిషన్‌గానూ ఉపయోగపడు □

## చెలి చిట్కా

తులసి ఆకులు మెత్తగా నూరి శరీరానికి రాసుకొని 15 నిముషాలు తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చర్మవ్యాధులు నయమవుతాయి. □


# వాటర్ బాటిల్ శుభ్రత



ఒకప్పుడు కాలేజీకో, ఆఫీసుకో లేదంటే ఏవైనా ప్రయాణాలు చేసేటప్పుడో నీళ్ల సీసాలు వెంటతీసుకెళ్లేవారు. కానీ, ఇప్పుడు ఇంట్లోనే ఉన్నా.. బాటిల్‌తో తాగేవారే ఎక్కువ. అయితే, వీటిని సరిగా శుభ్రం చేయకపోతే మాత్రం వాసనరావడమే కాదు.. అనారోగ్యాలూ చుట్టుముడతాయి మరెలా అంటారా? ✦ గిన్నెలు తోమే లిక్విడ్ సోప్‌తో శుభ్రం చేయొచ్చు. అయితే, అందులోని రసాయనాలు ప్రభావం చూపించకుండా చివర్లో కాస్త ఉప్పు వేసి కడగడం మరిచిపోవద్దు. ✦. రాగి సీసాలను మానరతం సాల్ట్‌తో కగడకూడదు. ఇలా చేసేత అది రసాయన చర్య జరిపి కాపర్ క్లోరైడ్‌ని ఏర్పరు స్తుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. బదులుగా వేడినీళ్లతో శుభ్రం చేయడం మేలు. ✦ వాటర్ బాటిళ్ల వాసన పోయి శుభ్రపడాలంటే.. నిమ్మ, వేప మిశ్రమం బాగా ఉపయోగపడుతుంది. కాస్త వేప పొడి, నిమ్మరసం వేసి నిండా నీళ్లు పోసి అలానే ఓ రెండు మూడు గంటలు ఉంచేయండి. తరవాత తాజా నీళ్లతో శుభ్రం చేస్తే సరి.

✦. నిమ్మ చెడు వాసనకు చెక్ పెడుతుంది. బ్యాక్టీరియానూ దూరం చేయగలదు. అందుకే, గోరువెచ్చని నీల్లల్లో కాస్త నిమ్మరసం వేసి బాగా కదపాలి. ఆపై మంచినీళ్లతో రెండు మూడుసార్లు చేస్తే సరి. జిడ్డుతో పాటు దుర్వాసనా దూరమవుతుంది. వినెగర్ వేసినా ఫలితం ఉంటుంది. ✦ చెడు వాసన, జిడ్డు, క్రిములు.. వీటిని దూరం చేయడానికి వంట సోడాను మించిన పరిష్కారం లేదంటే నమ్మండి. ఓ చెంచా వంటసోడా వేసి నీళ్లు పోసి ఓ గంట ఉంచాక శుభ్రం చేయండి. ఇలా రోజు విడిచి రోజు చేస్తే మేలు. ఇది సీసాను సులవుగా శుభ్రపరుస్తుంది కూడా.

# పుల్లఐస్ ఆవిష్కరణ



పుల్ల ఐస్‌ని ఎంతో ఇష్టంగా తింటాం కదూ! ఇంతకీ దాన్నెవరు కనిపెట్టారో తెలుసా.. 1905లో పదకొండేళ్ల ఫ్రాంక్ ఎపర్సన్ ఓ సోడాలో పంచదార వేసి కలిపేందుకు పల్చటి ఉడెన్ స్పూన్ పెట్టాడు. ఆటల్లో పడి దాని సంగతి మర్చిపోయాడు. అక్కడి మంచు వాతావరణానికి అది కాస్తా గడ్డకట్టేసింది. దాన్నితీయబోతే.. కప్పులోంచి చెంచాతో సహా వచ్చేసరికి ఫ్రాంక్ ఆశ్చర్యపోయాడు, ఆనందించాడు. అలా అనుకోకుండా పుల్ల ఐస్ ఆవిష్కరణ జరిగింది. ఫ్రాంక్ దానికి 'ఎప్సికిల్' అని పేరు పెట్టాడు. తనకెంతో నచ్చడంతో.. రోజూ ఐస్ పాప్‌లు చేసి బీచ్‌లో అమ్మేవాడు. ఎందరికో నచ్చడంతో దానికి డిమాండ్ పెరిగింది. ఎప్సికిల్‌కు పేటెంట్ తీసుకుని వ్యాపారం చేసి, విజయం సాధించాడు □

# మచ్చలకు కలబంద ఔషధం




చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు. మోముపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పడంలో సందేహం లేదు అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం రండి.

మూడు టేబుల్ స్పూన్ల కలబంద గుజ్జుకు రెండు టేబుల్‌స్పూన్ల పసుపు, రెండు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఇందులో టేబుల్‌స్పూన్ శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో మరికొంత రోజ్‌వాటర్ లేదంటే శనగపిండి వేసుకొని పేస్ట్‌లాగా చేసుకోవలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల పాటు ఉంచి ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. □

# అందానికి పంచదార!

ఆరోగ్యంగా ఉండాలంటే తీపికి.. అందులోనూ ప్రత్యేకించి పంచదారకు దూరంగా ఉండాలన్నది తెలిసిందే. కానీ ఆరోగ్యానికి చెరుపు చేసే పంచదార సౌందర్య పరిరక్షణలో మాత్రం కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు.



మరి అది ఎలాగో చూద్దాం రండి..

**లేలేత అధరాలకు....** సాధారణంగానే పెదవుల మీద కొద్దిగా చక్కెర రాస్తే మృతకణాలు తొలగిపోయి మృదువుగా మారతాయి. కొద్దిగా చక్కెర తీసుకుని అందులో పాలు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో రోజూ రాత్రి పూట పడుకొనే ముందు పెదవులకు మెల్లగా మర్దన చేసుకుంటే గులాబీల్లాంటి లేలేత అధరాలు సొంతమవుతాయి. అయితే ఈ చిట్కా ఎప్పుడో ఓసారి కాకుండా రెండు లేదా మూడు రోజులకోసారి పాటిస్తేనే సత్ఫలితాలు పొందవచ్చు.

**ఎసెన్షియల్ ఆయిల్‌తో..** చర్మం పొడిబారి నిర్జీవంగా మారినప్పుడు చక్కెరని ఉపయోగించి తిరిగి దాన్ని సాధారణ స్థితికి తీసుకురావచ్చు. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో మీకు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మళ్లీ కొత్త కళను సంతరించుకుంటుంది. ట్యానింగ్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలకు కూడా చక్కని పరిష్కారంగా ఉపయోగపడుతుంది.

**మేని ఛాయ కోసం...** చర్మం రంగుని పెంచుకోవాలనుకునేవారు కొద్దిగా గంధం తీసుకుని అందులో రోజ్‌వాటర్, చక్కెర చెంచా చొప్పున వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.

# కుక్కర్‌లో ఇవి వద్దు !

ప్రెషర్ కుక్కర్.. దీని సహాయంతో వివిధ వంటకాలను సులభంగా వండేయచ్చు. అయితే కొన్ని రకాల వంటకాలను ప్రెషర్ కుక్కర్‌లో వండడం వల్ల రుచి కోల్పోవడమే కాకుండా.. పలు ఆరోగ్య సమస్యలూ వస్తాయంటూన్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకుందాం..

**ఇవి వద్దు...** ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్లు వచ్చినా.. ఇప్పటికీ కొంతమంది ప్రెషర్ కుక్కర్‌తో అన్నం వండుతుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. ఎందుకంటే బియ్యంలో స్టార్చ్ ఎక్కువగా ఉంటుంది. ప్రెషర్ కుక్కర్‌లో అన్న వండినప్పుడు ఈ స్టార్చ్ హానికరమైన రసాయనాలను విడుదల చేస్తుంది. దానివల్ల పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. అందుకే ప్రెషర్ కుక్కర్‌కు బదులు సాధారణ గిన్నెల్లోనే అన్నం వండుకోవడం మేలంటున్నారు. అన్నంతోపాటు స్టార్చ్ ఎక్కువగా ఉన్న బంగాళాదుంపలు, పాస్తా, నూడుల్స్ వంటివీ ప్రెషర్ కుక్కర్‌లో వండకూడదంటున్నారు.



**పాలు- పెరుగు :** కొన్ని కూరల్లో గ్రేవీ కోసం పాలు, పెరుగు పోసి వండడం మనకు అలవాటే. అయితే ఇలాంటి వంటకాల్ని కూడా ప్రెషర్ కుక్కర్‌లో వండడం మంచిది కాదంటు న్నారు నిపుణులు. ఎందుకంటే కుక్కర్‌లోని అధిక వేడి, ఒత్తిడికి పాలు విరిగిపోయే అవకాశం ఉంటుంది. అంతేకాదు. కూర రుచి కూడా దెబ్బతింటుంది. ఇలాంటివి తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం.



**త్వరగా ఉడికేవి ...** త్వరగా ఉడకని పప్పులు, మటన్. వంటి పదార్థాలు కోసమే ఎక్కువ ప్రెషర్ కుక్కర్‌ని వాడుతుంటారు. కానీ కొంతమంది ఆకుకూరలు, వంకాయ, బ్రకలీ, క్యాలీఫ్లవర్.. వంటి త్వరగా ఉడికే వాటికీ ప్రెషర్ కుక్కర్ వాడుతుంటారు. అయితే దీనివల్ల అందులో ఉత్పత్తయ్యే అధిక వేడికి ఆయా కాయగూరలు, ఆకుకూరల్లోని పోషకాలు నశిస్తాయి. అలాగే అవి వాటి సాధారణ రంగు రుచిని కోల్పోతాయి. కాబట్టి ఇదీ ఆరోగ్యానికీ శ్రేయస్కరం కాదు.

**బేకింగ్ కోసం...** అవెన్ లేని వారు కేక్స్, కుకీస్.. వంటి బేకింగ్ ఉత్పత్తులు తయారుచేయడానికి ప్రెషర్ కుక్కర్‌ని వాడుతుంటారు. దీనివల్ల అవి అంత మృదువుగా రాకపోగా.. వాటి టెక్స్చర్, రుచి దెబ్బతింటాయి. కుక్కర్‌ని బేకింగ్‌కి అనువుగా తయారు చేయకపోవడమే ఇందుకు కారణమట.



# జల దానం



ఒకసారి యమధర్మరాజు దానధర్మాలు చేసి పేరు తెచ్చుకున్న భగీరధుడుని కలిసాడు. మీరు దాన ధర్మములు చేయడంలో అపరభగీరధుడుగా ఇంత మంచిపేరు తెచ్చుకున్నందుకు సంతోషం. ఈ దానఫలం గురించి ఏమైనా నాకు కూడా కాస్త తెలియజేస్తారా! అడిగాడు సంతోషం. ఈ దానఫలం గరించి ఏమైనా నాకు కూడా కాస్త తెలియజేస్తారా! అడిగాడు సందేహంగా, అందుకు భగీరదుడు వినయపూర్వకంగా నమస్కరించి. 'యమధర్మరాజా! మీకు తెలియని ధర్మం వుండా! దానం అంటే ధనం, ధాన్యరాశులు దానం చేయడం మాత్రమే కాదు. జలదానం కూడా గొప్పది. జలం పవిత్రమైనది జలం దానం చేయడం కూడా పుణ్యప్రదం అని చెప్పాలి. సకల జనులకు జీవనాధారం. ఈ జలమే. పూర్వకాలంలో చెరువులు, తటాకాలు తవ్వించడం ద్వారా వేసవి దాహం తీర్చిన వారు కావడం వలన సమస్త పాపాలు నశించి అనంతపుణ్య ఫలం పొందగలరు. అని యమలోకాధిపతికి భగీరదుడుకి ఈ విషయం తెలియ జేసాడు. జలదానంలో అంతటి ఫలం ఉన్నదా! అని ఆశ్చర్యం వ్యక్తం చేసాడు యమధర్మరాజు. అవును ధర్మరాజూ! మండువేసవిలో చల్లటి నీరు ఇచ్చి దాహం తీర్చిన వారికి కూడా ఈ పుణ్య ఫలం విశేషంగా దక్కుతుంది. అంటూ వివరించాడు భగీరధుడు. అయితే మేముకూడా ఈ విషయంపై పరిశీలించి జలదాన మహిమతో కూడిన పాపపుణ్యములు పరిగణనలోకి తీసుకోగలము. అని యముడు తన లోకానికి తిరిగి వెళ్లి పోయాడు. అందుకే మనం జలమును వృథా చేయరాదు. జలమును సద్వినియోగం చేసుకోవాలి. జలమును గౌరవించాలి. సకల ప్రాణ కోటికి జలమే జీవనాధారం. అని అందరూ గ్రహించాలి. □

ఆధ్యాత్మికం

# రుచిగా చేపల ఫ్రై



ముందుగా చేప ముక్కలను 20 నిమి షాలు పాలలో నానబెట్టా, తర్వాత పాలు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీచు వాసన తగ్గడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. ఎ చేపముక్కలకు మసాలా పట్టించేటప్పుడు కొద్దిగా శనగపిండి లేదా బియ్యప్పిండిని జోడిస్తే.. ఫ్రై కరకలడుతుంది. ఉల్లిపాయల్లో తగినంత తేమ ఉంటుంది కనుక మసాలా పేస్ట్‌ను గ్రైండ్ చేసేందుకు నీళ్లు అవసరం లేదు. దానికి బదులు చెంచా నిమ్మరసం ఉపయోగించవచ్చు. ఉల్లి, అల్లం, వెల్లుల్లి పేస్టు, పసుపు, కారం ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, ఉప్పు కలిపి ముద్దలా చేయాలి. చేపముక్కలకి ఈ మిశ్రమాన్ని పట్టించి అరగంట ఫ్రిజ్‌లో పెట్టాలి.

4.ఫిష్ ఫ్రై యథాతథంగా చేపలతో చేయొద్దు, చేపలను ముక్కలుగా కోసి చేస్తేనే భాగుంటుంది. దీనికి ఎక్కువ నూనె అవసరం లేదు. నూనె మరీ వేడిగా ఉంటే నానబెట్టిన చేప ముక్కలు పాత్రకు అంటుకుంటాయి. తగినంత సెగలో వేయించాలి. ఎక్కువ మోతాదులో చేయాల్సివస్తే అనీ ఒకసారే వద్దు. కొన్ని కొన్ని ముక్కల చొప్పున వేయించండి. ఎక్కువ మొత్తంలో ముక్కలు వేసేనత నూనె ఎక్కువ పీల్చుకుంటుంది. పైగా ముక్కలు సరిగా వేగవు. రెండు వైపులా బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వహ్వా అనిపించే రుచి రావాలంటే పావుగంట పడుతుంది. □




# ఓటమి ఎరుగని కెప్టెన్స్

## రోహిత్, ధోనీకి సాధ్యం కాని ఫీట్లు

### ఐపిఎల్‌లో ప్రత్యేక రికార్డు వీరి సొంతం

**ఢిల్లీ:** ప్రపంచంలో అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్‌లలో ఒకటైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. కొన్ని సార్లు ఈ లీగ్‌లో ఒక్క బంతి, ఒక్క పరుగు, ఒక్క క్యాచ్ కూడా మ్యాచ్ ఫలితాలను మార్చేస్తుంటాయి. మరి అలాంటి టోర్నీలో ఓటమి ఎరుగని కెప్టెన్‌లు కూడా ఉన్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలో అత్యుత్తమ కెప్టెన్‌లుగా గుర్తింపు పొందిన రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనికి కూడా సాధ్యం కాని ఫిట్‌ని సాధించిన కెప్టెలు ఉండటం విశేషం. వీరిలో నికోలస్ పూరన్, సూర్యకుమార్ యాదవ్, రాస్ టేలర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కెప్టెన్‌లుగా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. దీంతో ఐపీఎల్‌లో తమ కంటూ ప్రత్యేక రికార్డును సొంతం చేసుకున్నారు. అటువంటి ఓటమి ఎరుగని కెప్టెన్లలో భారత్ స్టార్ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ ఒక్కడు. ప్రస్తుతం సూర్యకుమార్ టీమిండియా టీ20 కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. టీ20ల్లో మొదటి ర్యాంకుల్లో కొనసాగుతున్న ఈ యంగ్ ప్లేయర్ అంతకు ముదు 2023 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ జట్టుకు కెప్టెన్సీ చేసే అవకాశం వచ్చింది. గతంలో రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో లేని సమయంలో సూర్య కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఇక సూర్య నాయకత్వం వహించిన మ్యాచ్‌లలో ముంబాయి జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ తన స్ట్రాటజీలతో కాకుండా బ్యాట్‌తో జట్టుకు విజయం అందించాడు.

అలా ఈ గెలుపుతో సూర్యలో మంచి కెప్టెన్ ఉన్నాడనేది రుజువైంది. దీంతో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా ఓడిపోని జాబితాలో సూర్య చేరాడు. అలాగే న్యూజిలాండ్ లెజెండరీ క్రికెటర్ రాస్ టేలర్ కూడా కెప్టెన్‌గా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఓటమి ఎరుగడు. 2013 ఐపీఎల్ సీజనులో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఒకే ఒక్క మ్యాచ్లఓ టేలర్ పూణె వారియర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ మ్యాచ్‌లో పూణె వారియర్స్ గెలిచింది. టేలర్ ప్రశాంతంగా, అపార అనుభవంతో జట్టును నడిపించాడు. ఐపీఎల్‌లో బలమైన చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం సాధించాడు. ఒక గేమ్‌కు మాత్రమే కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, అతని తెలివైన, సమయానుకూల నిర్ణయాలు జట్టు విజయానికి తోడ్పడింది. ఇక వెస్టిండీస్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ నికోలస్ పూరన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో హార్డ్ హిట్టర్‌గా గుర్తింపు పొందాడు. ఈ విధ్వంసకర బ్యాటర్‌కి 2024 ఐపీఎల్ సీజన్‌లో కెప్టెన్సీ చేసే అవకాశం కూడా లభించింది. లక్నోపూర్ జెయింట్స్‌కు కేవలం ఒక మ్యాచ్‌కు కెప్టెన్‌గా వ్యవహించారు. ఈ మ్యాచ్‌లో లక్నో జెయింట్స్ అద్భుతమైన విజయాన్ని సాధించింది. పూరన్ కెప్టెన్సీ కూడా అతడి బ్యాటింగ్ మాదిరిగానే దూకుడుగా, వ్యూహాత్మకంగా ఉంది. ఒక్క మ్యాచ్‌లోనే ఒత్తిడిని తట్టుకుని జట్టును సమర్థవంతంగా నడించగలనని పూరన్ నిరూపించాడు.



## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్

### ఫైనల్స్‌లో 1-0తో చైనా ఓటమి

**ఢిల్లీ:** భారత్ హాకీ జట్టు చరిత్ర సృష్టించింది. ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీ-2024 విజేతగా భారత్ నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్లో చైనాను 1-0 తేడాతో ఓడించిన భారత్ హాకీ జట్టు వరుసగా రెండోసారి టైటిల్‌ను మద్దాడింది. ఆఖరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన తుది పోరులో చివరి క్వార్టర్‌లో గోల్ కొట్టిన జుగ్రాజ్ సింగ్ టీమిండియాను ఛాంపియన్‌గా నిలిపాడు. తొలి మూడు క్వార్టర్స్‌లోనూ ఇరు జట్ల డిఫెండర్లు అద్భుతమైన ప్రదర్శన కనపరిచారు. మూడు క్వార్టర్లు ముగిసే సరికి భారత్-చైనా జట్లు కనీసం ఒక్క గోల్ కూడా సాధించలేకపోయారు. చివరికి నాలుగో క్వార్టర్ 51వ నిముషంలో డిఫెండర్ జుగ్‌రాజ్ సింగ్ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో భారత్‌కు విజయాన్ని అందించాడు. కాగా, టీమిండియా ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీని సొంతం చేసుకోవడం ఇది 5వ సారి కావడం విశేషం. ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీ-2011, 2016, 2018, 2021 టోర్నమెంట్లలో భారతనవిజేతగా నిలిచింది. కాగా చైనా ఫైనల్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి. టోర్నీ చరిత్రలోనే తొలిసారిగా అత్యుత్తమంగా ఫైనల్‌కు చేరింది. ఇక భారతన గ్రూప్ దశలో జపాన్‌ను 51 తేడాతో ఓడించింది. చైనాను 30, మలేషియాపై 81, దక్షిణ కొరియాను 31, చిరకాల ప్రత్యర్థి, దాయాది పాకిస్థాన్‌పై ఉత్కంఠ పోరులో 21 తేడాతో విజయం సాధించింది. అలాగే సెమీ ఫైనల్స్‌లో దక్షిణ కొరియాపై 41 తేడాతో భారత్ జట్టు గెలుపొందింది. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని జట్టు చరిత్రలో తొలిసారిగా వరుసగా బ్యాక్ టు బ్యాక్ ఎడిషన్స్‌లో టైటిల్‌ను నిలబెట్టుకుంది.

### చెస్ ఒలింపియాడ్‌లో తొలి సారి.. టాప్-5లో భారత్

## గ్రాండ్ మాస్టర్లు

**ఢిల్లీ:** చరిత్రలో తొలిసారి ఇద్దరు భారత్ గ్రాండ్ మాస్టర్లు లైవ్ చెస్ ర్యాంకింగ్స్‌లో టాప్-5లో చోటు దక్కించుకున్నారు. చెస్ ఒలింపియాడ్‌లో తజా ప్రదర్శనల అనంతరం ఎ అర్జున్, డి గెకేశ్ లైవ్ ర్యాంకింగ్స్‌లో నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. అర్జున్ ఖాతాలో 2788.1 పాయింట్లు ఉండగా, గుకేశ్ ఖాతాలో 2775.2 పాయింట్లు ఉన్నాయి. ఇక 2832.3 పాయింట్లతో మాగ్నస్ కార్లసన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. లైవ్ ర్యాంకింగ్స్ అనేవి రియల్ టైమ్‌లో అప్‌డేట్ అయ్యే రేటింగ్స్. ఫిడే నెలాఖరుల్లో ప్రచురించే రేటింగ్‌కు వీటికి వ్యత్యాసం ఉంటుంది. కాగా బుడాపెస్ట్ వేదికగా జరుగుతున్న చెస్ ఒలింపియాడ్-2024ల పాల్గొంటున్న భారత్ చెస్ ప్లేయర్లు వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఈ టోర్నీలో భారత్ పురుషులు, మమిఇళల జట్టు 3-1తో ఆతిథ్య హంగేరిని ఓడించింది. ఈ టోర్నీలో అర్జున్ వరుసగా ఆరో విజయాన్ని నమోదు చేయగా, రిచర్డ్‌తో జరిగిన గేమ్‌ను గుకేవ్ డ్రాగా ముగించాడు. మహిళల జట్టు 2.5-1.5 తేడాతే ఆర్మేనియాపై విజయం సాధించింది.



## మహిళల టి20లో.. పాక్ ఘోర ఓటమి

### 10 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికా చేతిలో పాకిస్థాన్ మహిళా జట్టు ఘోర ఓటమి పాలైంది. స్వదేశంలో జరిగిన మహిళల టీ20 మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టుకు చుక్కెదురైంది. ముల్తాన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 10 పరుగుల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. తజ్మిన్ బ్రిటన్ 56 పరుగులతో నాటౌట్‌గా అర్థ సెంచరీ చేసి రాణించింది. సూన్ లస్ 27 పరుగులు, క్లోట్రైయాన్ 15 పరుగులతో నాటౌట్‌గాను, మారిజన్ కాప్ 14 పరుగులు, లారా వోల్వార్ట్ 11 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో సదియా ఇక్బాల్ 3 వికెట్లు, నిదా దార్ ఒక వికెట్‌ను పడగొట్టారు అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ 47 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి ఓటమికి బీజాన్ని వేసుకుంది. అలియా రియాజ్ 52 పరుగులతో నాటౌట్‌గాను, కెప్టెన్ ఫతిమా సనా 37 పరుగులుతో నాటౌట్‌గా ఆచితూచి వ్యవహరించారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడినప్పటికీ పాక్‌కు ఓటమి తప్పలేదు. ఆ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికి 5 వికెట్ల నష్టానికి 122 పరుగులు మాత్రమే చేయగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో మారిజన్ కాప్ 2 వికెట్లు, తుమి సెఖూఖునే 2 వికెట్లు పడగొట్టగా, శేషని నాయుడు ఒక వికెట్‌ను తీసుకుని పాకిస్థాన్‌ను దెబ్బకొట్టారు. పాకిస్థాన్ బ్యాటర్లలో గుల్ ఫెరోజా ఒక్క పరుగుకూడా చేయలేక పోయింది. అలాగే మిగిలిన మునీబా అలీ 6 పరుగులు, సదాఫ్ షమాస్ 2 పరుగుల, సిద్రా అమీన్ 4 పరుగులతో సింగిల్ డిజిట్‌కే పరిమితం కాగా, నిదా దార్ 16 పరుగులతో విఫలమయ్యారు. కాగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం దక్షిణాఫ్రికా మహిళా క్రికెట్ జట్టు పాక్‌లో పర్యటిస్తోంది. తొలి టీ20లో గెలుపుతో దక్షిణాఫ్రికా 1-0 ఆధిక్యానికి చేరింది. పాకిస్తాన్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో టీ20 ఈ నెల 18న ముల్తాన్ వేదికగా జరగనుంది.

### మహిళా విజేతలకు పురుషులతో

## సమానంగా ప్రైజ్‌మనీ

### ఐసిసి చరిత్రాత్మక నిర్ణయం



**ఢిల్లీ:** మహిళల టోర్నమెంట్లకు సంబంధించిన విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీ విషయంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పురుషులతో సమానంగా మహిళా టోర్నీల్లోనూ ప్రైజ్‌మైనీని అందచేయనుంది. అక్టోబరు నుండి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా జరిగే ఐసిసి మహిళల టీ20 ప్రంచ కప్-2024 నుండి ఈ నిర్ణయాన్ని అమలు చేయనుంది. దీంతో ప్రధాన టీమ్ క్రీడల్లో లింగ వివక్ష లేకుండా సమాన ప్రైజ్ మనీ అందిస్తున్న క్రీడగా క్రికెట్ నిలిచిందని ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. యుఏఈలో జరిగే మహిళల టీ20 వరల్డ్ కప్-2024 విజేతకు ప్రైజ్ మనీ కింద 2.34 మిలియన్ల డాలర్లు (19.60 కోట్ల రూపాయలు) గతంతో పోల్చితే ఇది 134 శాతం ఎక్కువ. గతంలో టీ20 ప్రపంచ కప్ విజేతకు 1 మిలియన్ డాలర్లు (8.37 కోట్ల రూపాయలు) చొప్పున ప్రైజ్ మనీగా ఇచ్చేవారు. అలాగే వీరితో పాటు, తాజా నిర్ణయంతో రన్నరప్ టీమ్‌కు కూడా 1.17 మిలియన్ డాలర్లు (9.80 కోట్ల రూపాయలు) ప్రైజ్ మనీ దక్కనుంది. ఇక సెమీ ఫైనల్లో ఓడిన జట్లకు 225 శాతం మేర పెంచగా, గతంలో 210,000 డాలర్లు ఉండగా, ఇప్పుడది 675,000 డార్లకు చేరుకుంది. కాగా మెగా టోర్నీలో సెమీ ఫైనల్స్‌కు చేరని 6 జట్లకు 31,154 డాలర్ల చొప్పున ప్రైజ్ మనీ అందనుంది. మహిళల క్రికెట్ ఆదరణ పెచాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐసిసి వెల్లడించింది.


# వాణిజ్యం

## పిఎన్ గాడ్గిల్ సాలిడ్ లిస్టింగ్ భేష్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** జ్యుయెల్లరీ రిటైల్ చైన్ పిఎన్ గాడ్గిల్ జ్యుయెల్లర్స్ లిమిటెడ్ మార్కెట్లోకి సాలిడ్ ఎంట్రీ ఇచ్చింది. ఇష్యూ ధర రూ.480 కాగా, 74 శాతం ప్రీమియంతో మార్కెట్లో లిస్టయ్యింది. బిఎస్ఇలో 73.75 శాతం లాభంతో రూ.834 వద్ద ట్రేడింగ్‌ను ఆరంభించింది. తర్వాత 75.79 శాతం లాభంతో రూ.843.80కి చేరింది. అటు ఎన్ఎస్ఇలోనూ 72.91 శాతం లాభంతో రూ.830 వద్ద లిస్టయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.10,950.98 కోట్లకు చేరింది. మొత్తం రూ.1100 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు వచ్చిన పిఎన్ గాడ్గిల్ జ్యుయెల్లర్స్ ఐపిఒలో భాగంగా ధరల శ్రేణిని రూ.456-480గా నిర్ణయించింది. కనీసం 31 షేర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అంటే గరిష్ఠ ధర వద్ద ఒక్కో లాట్ కొనుగోలు ధర రూ.14,880 అవుతుంది. అంటే దాదాపు రూ.15వేలు వెచ్చించి షేర్లు కొన్నవారికి మంచి ప్రతిఫలం ఇచ్చింది. లిస్టింగ్ ధర రూ.830తో ఒక్కో లాట్‌ను గుణిస్తే రూ.25,730 అవుతుంది. అంటే దాదాపు ఒక్కో లాట్‌పై రూ.11వేలు ప్రతిఫలం వచ్చినట్లే లెక్క. ఐపిఒలో భాగంగా రూ.850 కోట్ల తాజా షేర్లను రూ.250 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా కంపెనీ విక్రయించింది. 59.41 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఐపిఒలో భాగంగాసమీకరించిన నిధుల్లోకొంతభాగం మహారాష్ట్రలో 12 కొత్త స్టోర్ల ఏర్పాటుకు వినియోగించనుంది. ఇంకొంత మొత్తాన్ని రుణాలు తీర్చేందుకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకూ వాడుకోనుంది. పిఎన్‌జి బ్రాండ్‌తో బంగారం, వజ్రాభరణాలు విక్రయించే ఈ సంస్థకు దేశవ్యాప్తంగా సుమారు 39 రిటైల్ స్టోర్లు ఉన్నాయి. ఆన్‌లైన్‌లోనూ అమ్మకాలు నిర్వహిస్తోంది.




## ట్రాఫిక్సోల్ ఐటిఎస్ ఐపిఒ వాయిదా




**ముంబై, సెప్టెంబర్ 17:** ఇటీవలి కాలంలో వరదలా వస్తున్న అనేక కంపెనీల ఐపిఒలతో చాలా జాగ్రత్తగా ఉండాలని సెబి కూడా ఇటీవలి కాలంలో హెచ్చరించిన విషయం విదితమే. ప్రస్తుతంబిఎస్ఇ ఒక కంపెనీ ఐపిఒను వాయిదా వేయడతో దలాల్ స్ట్రీట్ వ్యాప్తంగా పెద్ద చర్చ జరుగుతోంది. అనాలోచితంగా ఐపిఒలపై గుడ్డిగా బెట్టింగ్ వేస్తున్న ఇన్వెస్టర్లకు ఇది నిజంగా పెద్ద కనువిప్పని చెప్పుకోవచ్చు. ట్రాఫిక్సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ మంగళవారం బిఎస్ఇ లిస్టింగ్‌ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలను పరిష్కరించే వరకు వాయిదా వేసినట్లు బాంబే స్టాక్ ఎక్ఛేంజ్ స్పష్టం చేసింది. అలాగే తాజా ఇష్యూ ద్వారా వచ్చిన డబ్బును కంపెనీ వినియోగించుకోవడానికి ప్రస్తుతం అనుమతిలేదని తేల్చి చెప్పింది. ఎన్ఎమ్ఇ కేటగిరీలో వస్తున్న ఈ ఐపిఒపైజాగ్రత్తగా మారిన బిఎస్ఇ చివరి నిమిషంలో నిధుల వినియోగాన్ని నిషేధించింది. వాస్తవానికి ఈఐపిఒ మార్కెట్లోకి గ్రాండ్‌ఎంట్రీ ఇవ్వాల్సి ఉంది. కంపెనీపై వచ్చిన ఫిర్యాదులు పరిష్కరింపబడే వరకు ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలో జమచేయాలని బిఎస్ఇ ఆదేశించింది. వాస్తవానికి గ్రేమార్కెట్లో 135 శాతం ప్రీమియం పలకడంతో ఇన్వెస్టర్లు తొలి రోజునే మల్టీ బ్యాగర్ రాబడులను ఆశించారు. కానీ లిస్టింగ్ పోస్ట్‌పోన్ చేసినట్లు వార్త వెలువడిన తర్వాత ప్రీమియం సున్నాకు పడిపోయింది. ఐపిఒలో బెట్టింగ్‌వేసి షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లు ప్రస్తుత పరిణామాలతో ఆందోళనచెందుతున్నారు. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.44.87 కోట్లను సమీకరించాలని లక్ష్యంతో ఇష్యూని ప్రారంభించింది. దీనిలో భాగంగాపెట్టుబడిదారులకు సెప్టెంబర్ 10-12వరకు సబ్‌స్క్రిప్షన్ అవకాశాన్ని కల్పించింది. ఇందుకోసం పూర్తిగా 64.10 లక్షల తాజా ఈక్విటీషేర్లను కంపెనీ జారీచేసింది. లాట్ పరిమాణాన్ని 2000షేర్లుగా ఉంచిన కంపెనీ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.65-70గా ప్రకటించింది. మూడు రోజులబిడ్డింగ్ సమయంలో ఇష్యూ మొత్తం 345.65 సార్లు సాలిడ్ సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఈక్రమంలో రిటైల్ పోర్షన్ 317.66 రెట్లు, నాన్ ఇన్స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగందాదాపు 700 సార్లు, క్యూఐబి భాగం 129.22 సార్లు బిడ్‌లను అందుకుంది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.12.75 కోట్లను అందుకుంది.

## తగ్గిన ఎగుమతులు, పెరిగిన వాణిజ్య లోటు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** దేశం నుంచి వస్తువుల ఎగుమతులు ఆగస్టు నెలలో క్షీణించాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 9.3 శాతం మేర పడిపోయాయి. గతేడాది ఇదే సమయంలో 38.28 బిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు ఈ యేడాది 34.71 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం సంబంధిత డేటాను విడుదల చేసింది. అదే సమయంలో దిగుమతులు 3.3శాతం మేర పెరిగాయి. గతేడాది ఆగస్టులో 62.3 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు ఈ సారి 64.36 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఎగుమతులు, దిగుమతుల మధ్య అంతరం కారణంగా వాణిజ్య లోటు 29.65 బిలియన్ డాలర్లకు పెరిగింది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకొనేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశమైన నేపథ్యంలో ఓ వైపు ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించినప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు భారతీ ఎయిర్‌టెల్, ఎల్అండ్‌టి వంటి షేర్ల అండతో సూచీలు స్వల్పంగా లాభపడ్డాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 83వేల ఎగువన, నిఫ్టీ 25,400 స్థాయి ఎగువన రికార్డు గరిష్టాల వద్ద ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 83,084.63 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత కాసేపు నష్టాల్లోకి జారుకున్నా, తిరిగి కోలుకుంది. ఇంట్రాడేలో 82,866.68-83,152.41 మధ్య చలించిన సూచి, చివరికి 90 పాయింట్లు లాభపడి 83,079.66 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 34.80 పాయింట్ల లాభంతో 25,418.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.75గా ఉంది. భారతీఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, మహీంద్రాఅండ్ మహీంద్రా, టైటాన్, ఎల్అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా లాభ పడ్డాయి. టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, ఐటిసి, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.26 డాలర్లు, బంగారం ఔన్సు ధర 2601.70 డాలర్ల వద్ద ట్రేడయింది.




## పాత విమానాలకు ఎయిరిండియా కొత్త హంగులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** ప్రపంచ విమానయాన సంస్థల్లో అగ్రగామిగా ఎదగాలని చూస్తున్న దేశీయ ఎయిర్‌లైన్ సంస్థ ఎయిరిండియా తన పాత విమానాలను విలాసవంతమైన సీట్లు, ఆధునిక లైట్లు, ఇతర సదుపాయాలతో అప్‌గ్రేడ్ చేయడానికి సిద్ధమైంది. 67 పాత విమానాలను అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమాన్ని తాజాగా ప్రారంభించింది. దీని కోసం దాదాపు రూ.3,350 కోట్లను కేటాయించింది. మొదట 27 నారో బాడీ ఎయిర్‌బస్ ఎ320నియో విమానాలతో ప్రారంభించి, తర్వాత 40 వైడ్ బాడీ బోయింగ్ విమానాలను అప్‌గ్రేడ్ చేస్తారు. తన ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా విడతల వారీగా విమానాలను అప్‌గ్రేడ్ చేసే పనిని మొదలు పెట్టింది. సీట్లు, కార్పెట్‌లు, కర్టెన్‌లు, అప్‌హోల్‌స్టరీలు, ఇతర క్యాబిన్ ఇంటీరియర్స్‌ను ప్రయాణికులకు మరింత మెరుగైన ప్రయాణ అనుభవాన్ని ఇచ్చే విధంగా మారుస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగు నారోబాడీ విమానాలను అప్‌గ్రేడ్ చేసే అవకాశం ఉంది. 2025 మధ్య నాటికి పూర్తి నారోబాడీ ఫ్లీట్ అప్‌గ్రేడ్ పూర్తవుతుంది. మొదటగా ఎ320 నియో ఎయిర్‌క్రాఫ్ట్‌ను అప్‌గ్రేడ్ చేసే పనిని ప్రారంభించారు. దీనిలో బిజినెస్ క్లాస్‌లో ఎనిమిది లగ్జరీ సీట్లు, ప్రీమియం ఎకానమీలో 24 అదనపు లెగ్‌రూమ్ సీట్లు, ఎకానమీలో 132 సౌకర్యవంతమైన సీట్లు, విశాలమైన లెగ్‌రూమ్, ఆధునిక లైటింగ్ ఛార్జింగ్ కోసం యుఎస్‌బి పోర్ట్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఎయిరిండియా తన 40 పాత వైడ్‌బాడీ బోయింగ్ 787, 777 విమానాల ఇంటీరియర్‌లను పూర్తిగా అప్‌గ్రేడ్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. అంతా అనుకున్నట్లు జరిగితే, మొదటి వైడ్‌బాడీ ఎయిర్‌క్రాఫ్ట్ 2025 ప్రారంభంలో అప్‌గ్రేడ్ పనులు ప్రారంభించవచ్చు.




## 2% దిగువకు టోకు ద్రవ్యోల్బణం

**ముంబై, సెప్టెంబరు 17:** నాలుగు నెలల్లో మొదటిసారిగా ఆగస్టులో టోకు ద్రవ్యోల్బణం 2శాతం దిగువకు పడిపోయిందని మంగళవారం విడుదలైన డేటాలో వెల్లడైంది. కమోడిటీ, ఆహార ధరల్లో తగ్గుదల కారణంగా ఇది సాధ్యమైనట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 17న విడుదల చేసిన గణాంకాల ప్రకారం భారత దేశ టోకు ద్రవ్యోల్బణం జులైలో 2.04శాతంతో పోలిస్తే ఆగస్టులో 1.31 శాతానికి తగ్గింది. ముఖ్యంగా క్రూడాయిల్ ధరలు ప్రస్తుత స్థాయిల వద్ద స్థిరంగా ఉంటే ఈ తగ్గుదల ధోరణి మరికొంత కాలం కొనసాగుతుందని సంబంధిత వర్గాల వారు భావిస్తున్నారు. బ్రెంట్ క్రూడాయిల్ ధరలు మూడేళ్ల కనిష్ఠ స్థాయి 70 డాలర్లకు చేరువలో ఉన్నాయి. ముడి చమురు ధరలు ఎక్కువ కాలం పాటు తక్కువగా ఉన్నట్లయితే ప్రభుత్వ ఆర్థిక గణనలకు అంతరాయం కలిగించవచ్చు. మరోవైపు వినియోగదారుల ద్రవ్యోల్బణం 3.6శాతం నుంచి 3.65 శాతానికి కొద్దిగా పెరిగింది. కూరగాయలు, పప్పులు, తృణధాన్యాల ధరలు స్వల్పంగా పెరగడం వల్ల ఇది కొంత పెరిగింది. అలాగే సేవా ద్రవ్యోల్బణం పెరుగుదల కూడా దీనికి దోహదపడింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.